# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

05.12.2025 శుక్రవారం Friday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 157 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana





9119949944
7897222788 - 7897222789


## గుర్తింపు కోసం నేను పనిచేయ..

రాబోయే రోజుల్లో ప్రపంచాన్ని శాసించనున్న ఏఐ

2047 నాటికి మూడు ట్రిలియన్ల ఎకానమీకి ప్లాన్

వేయికోట్ల రూపాయలతో స్టార్టప్‌లను ప్రోత్సహిస్తాం

క్వాంటం టెక్నాలజీ'లో తెలంగాణను గ్లోబల్ లీడర్

నీతి ఆయోగ్ క్వాంటం సదస్సులో భట్టి, శ్రీధర్ బాబు



**హైదరాబాద్, డిసెంబరు 4:** రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ ప్రపంచాన్ని శాసిస్తుందని డిప్యూటీ సీఎం విక్రమార్క పేర్కొన్నారు. అయితే, తెలంగాణ 2047 నాటికి మూడు ట్రిలియన్ల ఎకానమీకి చేరుకోవాలని ప్లాన్ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించిన క్వాంటం పవర్డ్ ఎకానమీ స్ట్రాటజీ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. క్వాంటం టెక్నాలజీ గురించి దేశం చర్చిస్తుంది.. దాని ఆవిష్కరణకి తెలంగాణను ఎంచుకున్నందుకు నీతి ఆయోగ్ కి ధన్యవాదాలు చెప్పుకొచ్చారు. డిజిటల్, టాలెంట్‌కి

మిగతా 2 లో



# ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు నిర్మిస్తా
# పరిశ్రమలు రప్పిస్తా

- యూనివర్సిటీ ఏర్పాటుకు తక్షణ హామీ
- సిమెంట్ పరిశ్రమను తెరిపించి యువతకు ఉద్యోగాలు
- ఆదిలాబాద్ పర్యటనలో సీఎం రేవంత్ వెల్లడి
- రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ఆదిలాబాద్, డిసెంబరు 4:** ఆదిలాబాద్ జిల్లాకు సీఎం రేవంత్‌రెడ్డి వరాల జల్లు ప్రకటించారు. ఎయిర్‌పోర్టు, యూనివర్సిటీ, తుమ్మడిహట్టి ద్వారా నీళ్లు తీసుకొచ్చే బాధ్యత తనలదని ప్రకటించారు. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టుపై రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఏడాదిలోపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభిస్తామని వ్యాఖ్యానించారు. వరంగల్‌తో పాటు ఆదిలాబాద్‌కు అన్ని రకాల వసతులతో కూడిన ఎయిర్‌పోర్టు ఉండాల్సిందేనని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఎయిర్‌పోర్టు వస్తే ఆదిలాబాద్‌కు పరిశ్రమలు వస్తాయని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎర్రబస్సే కాదని.. ఆదిలాబాద్‌కు ఎయిర్ బస్సు కూడా తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఆదిలాబాద్‌లో సీఎం పర్యటించారు.

మిగతా 2 లో



## చలాన్లపై రాయితీ అవాస్తవం

- అలాంటిదేమీ లేదని ఖండించిన ట్రాఫిక్ విభాగం

02

## థాంక్యూ సీఎం గారు

రేవంత్‌రెడ్డికి బీజేపీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు

02






## పంచాయితీ రిజర్వేషన్లపై జోక్యం చేసుకోం

- పిటిషన్లపై హైకోర్టు స్పష్టీకరణ

02

## హిడ్మాది బూటకపు ఎన్‌కౌంటర్

- హిడ్మాతో పాటు శంకర్‌కు చిత్రహింసలు
- చికిత్స కోసం విజయవాడకు వెళితే పట్టుకుని కాల్చివేత
- దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ ప్రకటన

02

# హెల్త్ సెక్యూరిటీ బిల్లు

- లోక్‌సభలో ప్రవేశ పెట్టిన నిర్మలమ్మ

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** లోక్‌సభలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ హెల్త్ సెక్యూరిటీ సెస్, నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు 2025ను ప్రవేశపెట్టారు. రెండు ప్రయోజనాల రీత్యా కేంద్రం ఈ బిల్లును ప్రవేశపెట్టింది. ఒకటి ఆరోగ్య భద్రత, రెండు జాతీయ భద్రత ఈ రెండు అంశాలపై ఈ బిల్లును రూపొందించినట్లు సీతారామన్ తెలిపారు. ఆరోగ్యానికి హాని కలిగించే వస్తువులపైనే ఉదాహరణకు పాన్ మసాలా వంటి వస్తువులపై పన్ను విధించబడుతుందని ఈ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా నిర్మలాసీతారామన్ స్పష్టం చేశారు. కాగా, ఈ బిల్లును ప్రతిపక్ష ఎంపీలు వ్యతిరేకించారు. ప్రభుత్వం ధూమ-పానం చేసేవారిపై పన్ను విధిస్తుంటే.. ఢిల్లీ గాలి మాత్రం మరింత విషపూరితంగా ఉందని సిపిఐ(ఎం) ఎంపీ శివదాసన్ ఎద్దేవా చేశారు.



04



## రాహుల్ గాంధీకి సుప్రీంలో ఊరట

04

భారత ఆర్మీపై అనుచిత వ్యాఖ్యల కేసు

ట్రయల్ కోర్టు చర్యలను నిలిపివేసిన సుప్రీం



# వెల్కమ్ పుతిన్‌జీ

## భారత్ చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

ఘనంగా స్వాగతం పలికిన ప్రధాని మోడీ

ఇరువురు నేతలు కలిసి ప్రధాని నివాసానికి చేరిక

నేడు పలు కీలక ఒప్పందాలపై సంతకాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌కు చేరుకున్నారు. దిల్లీ సమీపంలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో దిగిన ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి ఇద్దరు నేతలు ఒకే కారులో ప్రధాని అధికారిక నివాసానికి ప్రయాణమయ్యారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారిగా రెండు రోజుల పాటు ఇండియా పర్యటనకు వచ్చారు.

మిగతా 4 లో




## రెండు పోలీస్ కమిషనరేట్ల వెబ్‌సైట్లు హ్యాక్

02

# హిల్ట్ పేరిట 5 లక్షల కోట్ల లూటీ

- పాలసీ పేరుతో కాంగ్రెస్ భారీ భూ కుంభకోసం
- పారిశ్రామికవేత్తలకు భూములుకట్టబెట్టే కుట్రలు
- బిఆర్ఎస్ రాగానే ఈ పాలసీని రద్దు చేస్తాం
- ఎవరైనా పెట్టుబడి పెడితే నష్టపోక తప్పదు
- జీడిమెట్ల పారిశ్రామిక కారిడార్‌ను సందర్శించిన కేటీఆర్


03




## బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో 18మంది మృతి

వివరాలు వెల్లడించిన డీఐజీ కమలోచన్ కశ్యప్

2






## పంచాయితీ రిజర్వేషన్లపై జోక్యం చేసుకోం : హైకోర్టు

**హైదరాబాద్,డిసెంబరు 4 :** పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో జోక్యం చేసుకోలేమని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. చట్టప్రకారం ఎన్నికల పక్రియలో జోక్యం చేసుకోలేమని ధర్మాసనం తెలిపింది. తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్ల వ్యవహారంలో దాఖలైన ఆరు పిటిషన్లపై విచారించిన హైకోర్టు గురువారం తీర్పు వెలువరించింది. ఎస్సీ, ఎస్టీ జనాభా లేని చోట కూడా ఆయా కులాలకు వార్డుమెంబర్లు, సర్పంచి రిజర్వేషన్లు కేటాయించారన్న పిటిషనర్లు కోర్టు దృష్టికి తెచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం సర్పంచి రిజర్వేషన్లు కేటాయించడం వల్ల తప్పులు దొర్లాయని తెలిపారు. రిజర్వేషన్లు కేటాయించిన చోట సంబంధిత కులానికి చెందిన వ్యక్తులు లేకపోతే ఎన్నికల నిర్వహించబోమని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. ఎస్ఈసీ వాదనను రికార్డు చేసుకున్న హైకోర్టు.. పిటిషన్లపై విచారణ ముగించింది.

## హిడ్మాది బూటకపు ఎన్‌కౌంటర్

**దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ ప్రకటన**

**విశాఖపట్టణం, డిసెంబరు 4:** మావోయిస్టు కీలక నేత హిడ్మా ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ మరో సంచలన లేఖను విడుదల చేసింది. హిడ్మాది పూర్తిగా బూటకపు ఎన్‌కౌంటర్ అంటూ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ పేరుతో లేఖ విడుదలైంది. హిడ్మాతో పాటు శంకర్లను పట్టుకుని చిత్రహింసలు పెట్టి చంపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి చెందిన కొందరు కలప వ్యాపారుల ద్రోహం వల్లనే వీళ్ళు దొరికిపోయారని మండిపడ్డారు. అనారోగ్యంతో ఉన్న హిడ్మా, శంకర్లు చికిత్స కోసం విజయవాడకు వెళ్లినట్లు చెప్పారు. కలప వ్యాపారులతో కలిసి విజయవాడకు వెళితే వాళ్ళని పట్టుకున్నారన్నారు. వారం రోజుల పాటు చిత్రహింసలకు గురిచేసి ఆంధ్రా పోలీసులు చంపేశారని ఆరోపించారు. హిడ్మా, శంకర్ల ఎన్‌కౌంటర్లపై సమగ్ర దర్యాప్తు చేయాలని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ లేఖలో స్పష్టం చేశారు. కాగా.. గత నెలలో (నవంబర్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో రెండు భారీ ఎన్‌కౌంటర్లు జరిగిన విషయం తెలిసిందే. నవంబర్ 18న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావో కీలక నేత హిడ్మాతో పాటు ఆయన భార్య, పలువురు అనుచరులు హతమవ్వగా, నవంబర్ 19న జరిగిన ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్ శంకర్ సహా ఆరుగురు మృతి చెందారు. ఈ రెండు ఎన్‌కౌంటర్లలో మొత్తం 13 మంది మావోయిస్టులు హతమయ్యారు. అలాగే ఘటనా స్థలంలో దొరికిన డైరీలోని సమాచారం ఆధారంగా ఏపీలోని పలు జిల్లాల్లో పోలీసులు తనిఖీలు చేసి దాదాపు 50 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.

## చలాన్లపై రాయితీ అవాస్తవం

**అలాంటిదేమీ లేదని ఖండించిన ట్రాఫిక్ విభాగం**




**హైదరాబాద్, డిసెంబరు 4:** ట్రాఫిక్ చలాన్లపై భారీ తగ్గింపుల పేరుతో తిరుగుతున్న ఈ ప్రచారం మొత్తం ఫేక్ అని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. పెండింగ్ చలాన్లు క్లియర్ చేసేందుకు ఇది మంచి అవకాశం అనుకుంటున్న వాహనదారులు అసత్య సమాచారానికి గురికావద్దని విజ్ఞప్తి చేశారు. ఇటీవలి రోజుల్లో ఇంటర్నెట్‌లో డిసెంబర్ 13న చలాన్లపై పూర్తి రాయితీలు ఇస్తున్నారంటూ వేగంగా ప్రచారం నడుస్తోంది. ఈ నేపథ్యంలో పోలీసులు తమ అధికారిక ట్విట్టర్ ద్వారా స్పష్టతనిచ్చారు. ఆ తేదీన ఎలాంటి లోక్ అదాలత్ నిర్వహించడంలేదని, చలాన్లపై రాయితీలకు సంబంధించిన ఎలాంటి అధికారిక నోటిఫికేషన్ ఇప్పటివరకు జారీ కాలేదని తెలిపారు. ప్రజలు ఇలాంటి తప్పుడు పోస్టులను నమ్మకుండా, మరెవరికి పంపకుండా జాగ్రత్తపడాలని సూచించారు. ఇక తరచూ చలాన్లపై డిస్కౌంట్లు ప్రకటించడం సరికాదని, అలాంటి రాయితీలు వాహనదారుల్లో భయం తగ్గించి నిబంధనల ఉల్లంఘనలు పెరిగే అవకాశముందని హైకోర్టు ఇప్పటికే వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ట్రాఫిక్ చలాన్లపై ఎలాంటి రాయితీ లేదు. పెండింగ్ చలాన్ల గురించి నమ్మకమైన, అధికారిక సమాచారం కోసం మాత్రమే పోలీసుల వెబ్‌సైట్‌లు, యాప్‌లను వినియోగించాలని అధికారులు సూచిస్తున్నారు.

## బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో 18 మంది మృతి

**వివరాలు వెల్లడించిన డీఐజీ కమలోచన్ కశ్యప్**

**రాయపూర్, డిసెంబరు 4:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్-దంతెవాడ సరిహద్దు అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో 9 మంది మహిళలతో సహా మొత్తం 18 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు. బీజాపూర్‌లో డీఐజీ కమలోచన్ కశ్యప్, ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్‌తో కలిసి ఎన్‌కౌంటర్ వివరాలను గురువారం వెల్లడించారు. ఎన్‌కౌంటర్ నుంచి ప్రాణాలతో బయటపడిన మావోయిస్టులు త్వరగా లొంగిపోతే మంచిదని, లేకుంటే ప్రాణాలు పోగొట్టుకోవాల్సిన పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. కాల్పుల్లో మృతి చెందిన వారిపై రూ.1.3 కోట్ల రివార్డు ఉందని చెప్పారు. మృతుల్లో మావోయిస్టు పీఎల్జీ రెండో బెటాలియన్ కమాండర్ వెల్ల మోడియంతో పాటు కంపెనీ నెంబర్ 2, 7లకు చెందిన కీలక మావోయిస్టులు.. రైను ఓఎం, సన్ను అవలం, నందా మిడియం, లాలు, రాజు పూణెం, రమేష్ కవాసి, లక్ష్మి తాటి, బండి, మద్వి, సుకీ లేఖం, సోమ్డి కుంజం, చందు కుర్యం, మాసే, రీనా మార్కం, సోనీ మద్వి, సంగీత పద్దంగా గుర్తించామన్నారు. మరో ఇద్దరిని గుర్తించాల్సి ఉందని తెలిపారు. బస్తర్ పరిధిలో గత 19 నెలల్లో వివిధ ఎన్‌కౌంటర్లలో 469 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు ఐజీ వివరించారు. మావోయిస్టులు లొంగిపోకుంటే భద్రతా దళాలను ఎదురుకోవాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించారు.

# ఎయిర్‌పోర్టు నిర్మిస్తా.. పరిశ్రమలు రప్పిస్తా

మొదటి పేజీ తరువాయి

పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. అనంతరం ప్రసంగించారు. ఆదిలాబాద్ అభివృద్ధి బాధ్యత నేనే తీసుకుంటానని చెప్పుకొచ్చారు. ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న ఆదిలాబాద్‌లో ఎయిర్ బస్‌ను దించి.. పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్‌లో ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. రెండేళ్ల క్రితం ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపారు. ప్రజలు తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంటోంది. సంక్షేమం-అభివృద్ధి రెండుకళ్లుగా భావిస్తూ ముందుకెళ్తున్నాం. రెండేళ్లుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నా. చిన్న వయసులోనే నాకు గొప్ప అవకాశం దక్కడం.. ప్రజల దీవెన, దేవుడి సంకల్పం. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాజకీయాల కతీతంగా కృషి చేస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు విపక్ష ఎమ్మెల్యేలను ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా అనుమతించలేదు. ఎమ్మెల్యేలను కూడా సచివాలయంలోకి రాకుండా అడ్డుకున్న ప్రభుత్వాన్ని గత పదేళ్లలో చూశాం. ఏ ఆశయంతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారో.. గత పదేళ్లలో అది నెరవేరలేదు. రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్-2047 డాక్యుమెంటరీ రూపొందించాం. పెట్టుబడులు సాధించే లక్ష్యంతో ఈనెల 8, 9న గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం అని అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంద్రవెల్లి స్ఫూర్తిగానే గత ప్రభుత్వంపై నేను పోరాటం ప్రారంభించానని అన్నారు.



అధికారంలోకి రాగానే ఇంద్రవెల్లి అమరుల స్థూపం పర్యాటకంగా అభివృద్ధి చేసే దస్త్రంపై సంతకం పెట్టాను. ఆదిలాబాద్‌కు సాగునీరు అందేలా ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును వైఎస్ఆర్ చేపట్టారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. మూడేళ్లకే కాళేశ్వరం కూలింది. ప్రజల సొమ్ము దోచుకుని అక్రమ సొమ్ము కోసం ఇవాళ ఆ కుటుంబంలో గొడవలు పడుతున్నారు. అంబేడ్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్దే నిర్మించి ఆదిలాబాద్‌కు నీరు ఇస్తాం. ఎన్నికల ఉత్సవం పూర్తి కాగానే మరో 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తి చేస్తాం అని సీఎం హామీ ఇచ్చారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కట్టితీరుతామని స్పష్టం చేశారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి తానే వస్తానని తెలిపారు. ఈ ప్రాంతంలో అపారమైన సున్నపు గనులు ఉన్నాయని వివరించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇంద్రవెల్లిని పర్యాటక కేంద్రంగా మారుస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే ఆదిలాబాద్‌కు మళ్లీ వస్తానని.... రోజంతా సమస్యలపై సమీక్షిస్తానని తెలిపారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్, కమ్యూనికేషన్‌లో ఆదిలాబాద్ అభివృద్ధి చెందుతోందని వివరించారు. ఆదిలాబాద్‌లో తప్పకుండా యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. వర్సిటీ ఎక్కడ కట్టాలో స్థానిక నేతలంతా కలిసి ఒక నిర్ణయానికి రావాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇంద్రవెల్లిలో యూనివర్సిటీ కడితే బాగుంటుందని తన భావన అని తెలిపారు. అనుమతి మాత్రమే తనదని.. ఎక్కడ కట్టాలో నిర్ణయం మీదేనని చెప్పుకొచ్చారు. ఏడాదిలో 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. రాబోయే రోజుల్లో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. మన యువత ఐఏఎస్, ఐపీఎస్‌లు అయినప్పుడే తనకు సంతోషమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బాగా చదువుకుని తెలంగాణ ఖ్యాతిని దశదిశలా చాటాలన్నారు. సర్పంచ్‌లను చూసి ఎన్నుకోవాలని, పనిచేసే వారికే అవకాశం ఇవ్వాలన్నారు. రాష్ట్ర మంత్రులు వివేక్

# గుర్తింపు కోసం నేను పనిచేయను..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ కి కేంద్రంగా మారింది అన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా టెక్నాలజీని ప్రమోట్ చేసే పనిలో ఉన్నారు.. నీతి ఆయోగ్ కూడా గ్లోబల్ సమ్మిట్‌లో భాగస్వామ్యం కావాలని కోరుతున్నాం.. ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ అన్ని రంగాల పెట్టుబడులు ఆహ్వానిస్తున్నాం.. యంగ్ ఇండియా స్టార్టప్ కోసం ఫండింగ్ చేయాలని నిర్ణయించాం.. 1000 కోట్ల రూపాయలతో స్టార్టప్‌లను ప్రోత్సహిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. 'క్వాంటం సిటీ'గా హైదరాబాద్ ను తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'క్వాంటం టెక్నాలజీ'లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో దేశంలోనే తొలిసారిగా 'లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీని రూపొందించా మన్నారు. గచ్చిబౌలిలోని 'ఐఐఐటీ హైదరాబాద్'లో 'నీతి ఆయోగ్ రోడ్ మ్యాప్ ఫర్ క్వాంటం అండ్ తెలంగాణ క్వాంటం స్ట్రాటజీని గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అప్పట్లో విద్యుత్, ఇంటర్నెట్ లాంటి ఆవిష్కరణలు ప్రపంచం రూపురేఖలు మార్చాయన్నారు. అదే తరహాలో రాబోయే రోజుల్లో క్వాంటం టెక్నాలజీ కూడా అనేక మార్పులకు శ్రీకారం



చుట్టబోతుందన్నారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. 'లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీలో భాగంగా రీసెర్చ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సైబర్ సెక్యూరిటీ, లైఫ్ సైన్సెస్ యాక్సిలరేషన్, టాలెంట్ పైప్‌లైన్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. కమ్యూనికేషన్, క్వాంటం కంప్యూటింగ్‌లో ఆర్అండ్ డీ, ఇన్నోవేషన్స్ ను ప్రోత్సహించేలా రూపొందించిన ఈ పాలసీ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. ఇది కేవలం తమ ప్రభుత్వం రూపొందించిన ఒక పాలసీ మాత్రమే కాదని, క్వాంటం టెక్నాలజీలో దేశానికి దిశా నిర్దేశర చేసే 'డైరెక్షన్' అని అన్నారు. ఈ టెక్నాలజీ లో దేశానికి ఒక బెంచ్ మార్క్ సెట్ చేసేలా ప్రత్యేకంగా 'సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్'కు కూడా శ్రీకారం చుట్టామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి స్టార్టప్స్, కొత్త ఆలోచనలకు భరోసానిచ్చేలా 'ఫండ్స్ ఆఫ్ ఫండ్స్'ను ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. 'ఇండస్ట్రీ డే' పేరిట ప్రతి వారంలో ఒకరోజు అధికారులు, ప్రతి నెలలో ఒక రోజు సంబంధిత మంత్రి పారిశ్రామికవేత్తలతో ప్రత్యేకంగా సమావేశమవుతారన్నారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరిష్కార మార్గాలు, రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై సలహాలు, సూచనలు స్వీకరిస్తారన్నారు.

## పాక్‌కు సైనిక సమాచారం

**ఇద్దరిని అరెస్ట్ చేసిన గుజరాత్ ఏటీఎస్**

**న్యూఢిల్లీ,డిసెంబరు 4:** సైనిక వ్యవహారాలకు సంబంధించిన సున్నిత సమాచారాన్ని పాకిస్థాన్‌కు చేరవేస్తున్న ఓ ఆర్మీ విశ్రాంత ఉద్యోగి, మరో మహిళను గుజరాత్ ఏటీఎస్ అరెస్టు చేసింది. ఈ ఇద్దరూ పాకిస్థానీ ఏజెంట్లతో సమాచారాన్ని పంచుకుంటున్నట్లు గుర్తించింది. సైన్యం కదలికలు, కీలక అధికారుల బదిలీల గురించి సమాచారం అందించమని అతన్ని పాక్ నిఘా సిబ్బంది ప్రలోభపెట్టినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు.. కొంతమంది సైనిక సిబ్బందిని హనీట్రాప్ చేయమని ఆ మహిళకు చెప్పారన్నారు. ఈ గూఢచర్య నెట్‌వర్క్‌కు సంబంధించిన ఆధారాలను నిందితుల ఫోన్ల నుంచి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గుజరాత్ ఏటీఎస్ ఎస్పీ సిద్ధార్థ్ కోరుకొండ తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన అజయ్‌కుమార్ సింగ్ (47) సైన్యంలో పనిచేసి 2022లో రిటైరయ్యాడు. ప్రస్తుతం గోవాలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. అతడు సైన్యంలో సుబేదార్‌గా ఉన్నప్పుడే.. 'అంకిత శర్మ' పేరుతో ఓ పాకిస్థానీ నిఘా అధికారి అతన్ని సంప్రదించాడు. పరిచయం పెంచుకుని.. భారత ఆర్మీ రెజిమెంట్ల కదలికలు, కీలక ఆర్మీ అధికారుల బదిలీల వంటి సున్నితమైన సమాచారాన్ని టెక్స్ట్, ఫొటోలు, వీడియోల రూపంలో పంపించాడు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన రష్మణి పాల్ (35).. 'ప్రియా ఠాకుర్' అనే నకిలీ గుర్తింపుతో పనిచేస్తోంది. డబ్బుకు ఆశపడి పాక్ ఏజెంట్లు చెప్పినట్లు.. సైనిక సిబ్బందితో స్నేహం చేయడం ద్వారా వారి నుంచి సమాచారాన్ని సేకరించినట్లు సమాచారం.




## థాంక్యూ సీఎం గారు


**రేవంత్‌రెడ్డికి బీజేపీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు**

**ఆదిలాబాద్, డిసెంబరు 4:** ఆదిలాబాద్‌కు విమానాశ్రయం కావాలని గతంలో సీఎం రేవంత్ రెడ్డిని తాను అడిగానని బీజేపీ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. కేంద్రం మంజూరు చేస్తే.. కావాల్సిన సహకారం అందిస్తానని సీఎం అన్నారని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకున్న సీఎంకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆదిలాబాద్‌లో సీఎం పర్యటించారు. ఇందిరా ప్రియదర్శిని మైదానంలో బహిరంగసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పాయల్ శంకర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్తే అంగీకరించారని, విమానాశ్రయా నికి వెంటనే 800 ఎకరాల భూసేకరణకు సీఎం ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. మాజీ సీఎం కెసిఆర్ ప్రభుత్వం ఆదిలాబాద్ విమానాశ్రయానికి భూమి ఇచ్చేందుకు ముందుకు రాలేదని విమర్శించారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా సీఎంను కలుస్తానని చెప్పారు. చనాఖా- కొరాట ప్రాజెక్టుకు పెండింగ్ నిధులు విడుదల చేయాలని, సోయాబీన్ పంటను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని అన్నారు. ఆదిలాబాద్‌కు యూనివర్శిటీ మంజూరు చేయాలని రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నానని పాయల్ శంకర్ తెలియజేశారు.



## రెండు పోలీస్ కమిషనరేట్ల వెబ్‌సైట్లు హ్యాక్

**హైదరాబాద్, డిసెంబర్ 3:** తెలంగాణ పోలీసులకు సైబర్ నేరగాళ్లు షాకిచ్చారు. ఇటీవలే హైకోర్టు వెబ్‌సైట్‌ను హ్యాక్ చేసిన సైబర్ క్రిమినల్స్.. తాజాగా రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వెబ్‌సైట్లను పనిచేయకుండా చేశారు. దీంతో గద పది రోజులుగా రెండు కమిషనరేట్ల వెబ్‌సైట్లు పూర్తిగా నిలిచిపోయాయి. వీటిలోకి మాల్‌వేర్ చొరబడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వెబ్‌సైట్లను క్లిక్ చేస్తే అధికారిక సమాచారానికి బదులుగా గేమింగ్ సైట్లకు రీడైరెక్ట్ అవుతున్నట్లు గుర్తించారు. దీంతో సర్వర్లను డౌన్ చేసి వాటిని నిర్వహిస్తున్న ఎన్ఐసీకి సమాచారం అందించారు. సమస్యను పరిష్కరించేందుకు రెండు కమిషనరేట్లలోని ఐటీ బృందాలు యత్నిస్తున్నాయి. వెబ్‌సైట్ల పునరుద్ధరణకు ఎన్ఐసీ పర్యవేక్షణలో ప్రతినిధులు పనిచేస్తున్నారు. రెండు కమిషనరేట్ల పోలీస్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేస్తున్నారు. మళ్లీ హ్యాకింగ్ కాకుండా అధునాతన ÷ర్‌వాల్స్ ఆడిట్ చేస్తున్నారు. ఆడిహ్యాకింగ్‌కు కారణమైన ముతాలను గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులతో సమన్వయం చేస్తూ సర్వర్‌ల భద్రతను బలోపేతం చేసే పనిలో నిమగ్నమయ్యారు. కాగా, ఇదే తరహాలో పలు ప్రభుత్వ శాఖల వెబ్‌సైట్లు కూడా హ్యాక్ అయినట్లు సమాచారం. ఇప్పటికే డార్క్ వెబ్‌లో 22 వెబ్‌సైట్లకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉందని సైబర్ నిపులు చెబుతున్నారు.



# హిల్ట్ పాలసీ కాదు.. 5 లక్షల కోట్ల లూటీ

- హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ భారీ భూ కుంభకోసం
- పారిశ్రామికవేత్తలకు భూములుకట్టబెట్టే కుట్రలు
- బిఆర్ఎస్ రాగానే ఈ పాలసీని రద్దు చేస్తాం
- ఎవరైనా పెట్టుబడి పెడితే నష్టపోక తప్పదు
- జీడిమెట్ల పారిశ్రామిక కారిడార్‌ను సందర్శించిన కేటీఆర్



హైదరాబాద్, డిసెంబర్ 3: హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల భారీ భూమి కుంభకోణానికి పాల్పడుతున్నది బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ ఆరోపించారు. ఒకప్పుడు ప్రభుత్వాలు ప్రజలు పరిశ్రమల కోసం, ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇచ్చిన భూములను ఇప్పుడు ప్రవేట్ వ్యక్తులకు రేవంత్ సర్కార్ ధారాదత్తం చేస్తున్నదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే ఈ పాలసీది రద్దు చేస్తామని, అవసరమైతే దీనికోసం ఒక చట్టాన్ని తీసుకువస్తామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగస్వాములు కావద్దని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అత్యాశకు వెళ్లి ప్రభుత్వానికి డబ్బులు కడితే అటు పారిశ్రామిక భూములతో పాటు డబ్బులు కూడా పోతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పరిశ్రమలు వద్దు అంటూ అపార్ట్‌మెంట్లు, విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్సులు కట్టుకోమని పారిశ్రామిక భూములను ఇస్తున్నదని ధ్వజమెత్తారు. పారిశ్రామిక భూముల బదలాయింపుపై కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ నిజనిర్ధారణ బృందం జీడిమెట్ల ఇండస్ట్రియల్ పార్క్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా హమాలీలతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం చెబుతున్నట్లు అవి ప్రైవేటు వ్యక్తుల భూములు కావని, ప్రైవేట్ వ్యక్తులకు ప్రజలు, ప్రభుత్వం ఇచ్చిన భూములన్నారు. అందులో కేవలం పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలన్న నిబంధనలతోనే ఆ భూములను ఇచ్చారని గుర్తుచేశారు. మార్కెట్‌లో గజం ధర లక్షన్నర రూపాయలు పలుకుతుంటే ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కు ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్తున్నదని విమర్శించారు. హైదరాబాద్ నగరంలో ఇండ్లకు, పాఠశాలలు, దవాఖానలు, చివరికి స్మశానాలకు స్థలం లేదు.. కానీ ప్రైవేట్ వ్యక్తులకు 9300 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పనంగా ఇస్తామంటున్నదని మండిపడ్డారు. ఈ 9300 ఎకరాల భూములను తిరిగి వెనక్కి తీసుకొని అక్కడ కాంగ్రెస్ చెప్తున్న ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్కూళ్లు, హాస్పిటళ్లు కట్టాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో స్థలం లేదని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటిదాకా ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా కట్టలేదన్నారు. ఇక్కడ ఉన్న కంపెనీలు తరలి వెళ్తే హైదరాబాద్ నగరంలో వాటిపైన ఆధారపడిన లక్షల మంది ఉపాధి పోతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ కుంభకోణాన్ని ప్రజలకు వివరించేందుకే పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తున్న భూముల ధర నిర్ధారణ, దాని వెనుక ఉన్న అసలు నిజాలు నిర్ధారణ జరగాలన్న ఉద్దేశంతోనే ఈ పర్యటనలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ అంశాన్ని బీఆర్ఎస్ ఇక్కడితో వదిలిపెట్టదని, కాంగ్రెస్ పార్టీ హిల్ట్ పాలసీ కుంభకోణంపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. నగరంలోని కాలనీల ప్రజలకు ఈ అంశాన్ని వివరిస్తామని తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ముందుకు పోతామని చెప్పారు. అనుముల రేవంత్ రెడ్డి కాదని, అవినీతి అనకొండ అని విమర్శించారు. 9300 ఎకరాల ప్రభుత్వ భూమిపై కన్నేసి లక్షల కోట్ల రూపాయలు దోచుకొని ఢిల్లీకి మూటలు పంపడానికి చేస్తున్న ఈ స్కామ్ ను బీఆర్ఎస్ అడ్డుకుంటుందని స్పష్టం చేశారు. హిల్ట్ పాలసీని వెనక్కి తీసుకొని లక్షల కోట్ల విలువచేసే ప్రజల భూమిని కాపాడే దాకా తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని చెప్పారు. అవసరమైతే న్యాయపోరాటం చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఇంతటి భారీ కుంభకోణాన్ని, దోపిడీని చూసి తట్టుకోలేక తెలంగాణ పట్ల ప్రేమ ఉన్న తెలంగాణ బిడ్డ మాకు సమాచారం ఇచ్చారని వెల్లడించారు. ప్రభుత్వం చేస్తున్న దోపిడీపై తాము అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, సమాచారం లీక్ అయిందంటూ ప్రభుత్వం బాధపడుతున్నదని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే తమ ప్రభుత్వం చేస్తున్న దోపిడీపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జీడిమెట్ల ప్రాంతంలో గజానికి మార్కెట్ ధర లక్ష రూపాయలుగా ఉంది. కానీ ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కే భూమిని పూర్తిగా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడతామని చెబుతున్నదని విమర్శించారు. ఇది కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుంభకోణానికి ఇది నిదర్శనమన్నారు. భూముల దోపిడీ ఆర్నెళ్లుగా జరుగుతున్నదని, పాలసీ ఇప్పుడు బయటకు వచ్చిందని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న భూదోపిడీని కార్మిక సంఘాలు అడ్డుకోవలన్నారు.

# కోతుల సమస్యతో రైతుల పరేషన్

## జాతీయ సమస్యగా గుర్తించి చర్యలు తీసుకోవాలి

### లోక్‌సభలో ప్రస్తావించిన బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 3:** కోతుల బెడదతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని బీజేపీ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పెద్దమొత్తంలో వానరాలు పంటలను పాడు చేస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఈ సమస్యను నివారించేందుకు జాతీయ స్థాయిలో కార్యక్రమం చేపట్టాలని సూచించారు. కోతుల సమస్యపై గురువారం లోక్‌సభ జీరో అవర్‌లో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. ఈ సమస్య తమ శాఖ కిందకు రాదని కొన్ని ప్రభుత్వ శాఖలు తప్పించుకుంటున్నాయని.. వానరాల సమస్య ఏ శాఖ కిందకు వస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. కోతుల సమస్య చిన్న విషయం లాగా అనిపిస్తోందని.. కానీ అందరూ ఈ సమస్య గురించి తెలుసుకుని నవ్వుతారని పేర్కొన్నారు. తెలంగాణతో పాటు దేశంలోని చాలా రాష్ట్రాల్లో కోతుల సమస్య ఉందని గుర్తుచేశారు. విషయంలో నోడల్ ఏజెన్సీ అవసరమని చెప్పారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కోతుల సమస్యను ప్రజలు ప్రస్తావిస్తున్నారని గుర్తు చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో కూడా ఈ సమస్య ఒక ఎజెండాగా మారిందని పేర్కొన్నారు. వానరాల సమస్యను పరిష్కరిస్తే సర్పంచ్‌గా గెలిపిస్తామని ప్రజలు అంటున్నారని.. దేశ రాజధాని ఢిల్లీలో కూడా ఈ సమస్య తీవ్రంగా ఉందని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు.

# అఖండ విడుదలపై ఆంక్షలు

## మద్రాస్ హైకోర్టు ఆదేశాలు




**చెన్నై,డిసెంబర్4 :** నందమూరి బాలకృష్ణ నటించిన 'అఖండ' సినిమా సీక్వెల్ అయిన 'అఖండ 2' విడుదలపై మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ సినిమా విడుదలపై తాత్కాలిక నిషేధం విధిస్తూ డివిజన్ బెంచ్ తీర్పు చెప్పింది. మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచ్ 'అఖండ 2' సినిమా థియేట్రికల్, డిజిటల్ విడుదలలన్నింటినీ నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ ÷ూ.ఓ. సుబ్రమన్యం మరియు జస్టిస్ అ. కుమారప్పన్ లతో కూడిన డివిజన్ బెంచ్ ఈ ఆంక్షలను విధించింది. ఈ కేసులో పిటిషనర్‌గా ఉన్న ఎరోస్ ఇంటర్నేషనల్ మీడియా లిమిటెడ్ పక్షాన కోర్టు ఈ తీర్పును ఇచ్చింది. ఎరోస్ సంస్థ ప్రధానంగా 14 రీల్స్ ప్లస్ ఎల్‌ఎల్‌పిపై తీవ్ర ఆరోపణలు చేసింది. సినిమా నిర్మాతలు తమకు చెల్లించాల్సిన ?28 కోట్లు చెల్లించకుండానే సినిమాను విడుదల చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఎరోస్ ఆరోపించింది. 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ కు అనుబంధ సంస్థ అయిన 14 రీల్స్ ప్లస్ ఎల్‌ఎల్‌పి సినిమా విడుదల ఎ÷-లాన్ చేసిందని ఎరోస్ వాదించింది. ఎరోస్ ఇంటర్నేషనల్ తరపున సీనియర్ కౌన్సిల్‌లు తమ వాదనలు వినిపించారు. డివిజన్ బెంచ్ ఆదేశాల ప్రకారం, కోర్టు తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు 'అఖండ 2' సినిమాను ఏ రూపంలోనూ విడుదల చేయడం అసాధ్యం అని అంటున్నారు.

# బాలు విగ్రహాన్ని అడ్డుకోవడం దారుణం

- రోశయ్య, బాలసుబ్రమణ్యం ఒకప్రాంతం వారు కాదు
- బీఆర్ఎస్ సెంటిమెంట్ రాజకీయాలు ఆపాలి
- రోశయ్య వర్ధంతి సభలో టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్



**హైదరాబాద్, డిసెంబర్ 3:** తెలంగాణ సెంటిమెంట్‌తో భారత రాష్ట్ర సమితి రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తోందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి రోశయ్య, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఒక ప్రాంతానికి చెందిన వారు కాదనిమహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నగరంలోని రవీంద్ర భారతిలో ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సభలో మహేష్‌గౌడ్ పాల్గొని ప్రసంగించారు. బాలసుబ్రహ్మణ్యం విగ్రహం రవీంద్ర భారతిలో పెడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. సెంటిమెంట్ రగల్చి బీఆర్ఎస్ లబ్ది పొందే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. దేవుళ్ల విషయంలో సీఎం ఒక సామెతగా చెప్పారని.. దాన్ని రాజకీయం చేయడం తగదన్నారు. బీఆర్ఎస్ కోసమే కిషన్ రెడ్డి పనిచేస్తున్నారని ఆరోపించారు. హిల్ట్ పాలసీ ద్వారా హైదరాబాద్‌లో సామాన్యులకు భూముల ధరలు అందుబాటులో వస్తాయని మహేష్ గౌడ్ వెల్లడించారు. కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్ మారుతుందని తెలిపారు. అవినీతికి అలవాటు పడ్డ కేసీఆర్ కుటుంబం.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా అవినీతి అని ఆరోపణలు చేయడం అలవాటుగా మారిందని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ విమర్శించారు. ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సభను రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ దయానంద్, కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్, జగ్గారెడ్డి, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల్ శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి నేతలు నివాళు లర్పించారు. రోశయ్య వర్ధంతి సందర్భంగా వి.హనుమంతరావును రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ సత్కరించింది. అలాగే రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన పేద విద్యార్థులకు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ స్కాలర్ షిప్‌లు అందజేశారు.



# ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

## హైదరాబాద్ విమానం అహ్మదాబాద్‌కు మళ్లింపు

**హైదరాబాద్,డిసెంబరు 4:** షార్జా నుండి హైదరాబాద్‌కు వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో విమానాన్ని అత్యవసరంగా అహ్మదాబాద్‌కు మళ్లించారు. ఈ సంఘటన ప్రయాణికులలో, విమానాశ్రయ అధికారులలో కలకలం సృష్టించింది. ఇండిగో విమానానికి సంబంధించిన అధికారులకు ఈ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు అందింది. విమానంలో మానవ ఐఈడీ ఉన్నట్లుగా ఈ మెయిల్ ద్వారా బెదిరించినట్లు తెలిసింది. బెదిరింపు రాగానే అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, విమానాన్ని దాని గమ్యస్థానం హైదరాబాద్‌కు కాకుండా అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు మళ్ళించారు. అహ్మదాబాద్‌లో విమానం ల్యాండ్ అయిన వెంటనే, ప్రయాణికులందరినీ సురక్షితంగా కిందకు దించారు. అనంతరం భద్రతా సిబ్బంది బాంబు స్క్వాడ్‌తో కలిసి విమానంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇటీవల కాలంలో ఇండిగో విమానాలకు బాంబు బెదిరింపులు రావడం ఇది రెండవసారి. గతంలో, కువైట్ నుండి హైదరాబాద్‌కు రావాల్సిన మరో విమానానికి బాంబు బెదిరింపు కాల్స్ రావడంతో, ఆ విమానం ఉదయం 7:45 గంటల ప్రాంతంలో ముంబై ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండ్ అయింది. అప్పుడు కూడా ప్రయాణికులను దించి, బాంబు డిస్పోజల్ బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించాయి.

# యువకుడి దారుణ హత్య

## రియల్ వ్యాపారి జునైద్‌గా గుర్తింపు

**హైదరాబాద్, డిసెంబరు 4:** హైదరాబాద్ నగరంలోని పాతబస్తీలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. రెయిన్ బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి కత్తి పోట్లతో పడి ఉన్నట్లు పోలీసులకు స్థానికులు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు బాధితుడిని హుటాహుటిన సంతోష్‌నగర్‌లోని యశోదా ఆస్పత్రికి తరలించారు. అయితే తీవ్రంగా గాయపడిన సదరు వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడు పాతబస్తీ రెయిన్ బజార్‌కు చెందిన మహమ్మద్ జునైద్ (30)గా గుర్తించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన జునైద్‌ను కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు విచక్షణారహితంగా కత్తులతో పొడిచారని.. తీవ్రంగా గాయపడిన జువైద్‌ను ఆస్పత్రికి తరలించగా.. పరిస్థితి విషమించి మృతిచెందాడని పోలీసులు తెలిపారు. అనంతరం జునైద్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ హత్యకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు విచారణ మొదలుపెట్టారు. హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. అయితే నిందితులు, బాధితుడు ఇద్దరూ కూడా బంధువులే అని అసిస్టెంట్ కమిషనర్ శ్యామ్ సుందర్ తెలిపారు. జువైద్‌ను ఎందుకు హత్య చేశారనే విషయాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ వెల్లడించారు.

# ఏసీబీ వలలో ల్యాండ్ రికార్డు ఏడీ శ్రీనివాస్


## దాదాపు వందకోట్ల ఆస్తుల గుర్తింపు



**హైదరాబాద్, డిసెంబరు 4:** అక్రమాస్తుల కేసులో రంగారెడ్డి జిల్లా ల్యాండ్ రికార్డు ఏడీ శ్రీనివాస్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. దాదాపు వందకోట్ల ఆస్తులు ఉన్నట్లుగా గుర్తించారు. ఏడీ శ్రీనివాస్ నివాసం, బంధువుల ఇళ్లలో సోదాలు నిర్వహించిన ఏసీబీ అధికారులు తెలంగాణ, ఏపీ, కర్ణాటకల్లో భారీగా ఆస్తులు ఉన్నట్టు గుర్తించారు. మొత్తం ఆరు ప్రాంతాల్లో సోదాలు చేసిన అధికారులు.. రాయదుర్గం మైహోంభుజలో ప్లాట్, కర్ణాటకలో 11 ఎకరాల వ్యవసాయ భూమి, అనంతపురంలో 11 ఎకరాలు, మహబూబ్‌నగర్‌లో నాలుగు ప్లాట్లు, నారాయణపేటలో రైస్ మిల్లు, 3 ప్లాట్లు ఉన్నట్టు అధికారులు తెలిపారు. సోదాల్లో రూ.5లక్షల నగదు, 1.6 కిలోల బంగారం, 770 గ్రాముల వెండి, 2 కార్లు, పలు పత్రాలను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# ఉద్యోగాల పేరిట ఎర

## సైబర్ క్రైమ్ ఉచ్చులో దింపడం ■ మోసగాళ్ల ముఠా గుట్టు రట్టు



**హైదరాబాద్, డిసెంబరు 4:** నిరుద్యోగులే వారి టార్గెట్.. విదేశాల్లో మంచి ఉద్యోగం అని చెబుతారు.. లక్షల్లో జీతం, అన్ని రకాల సౌకర్యాలుంటాయని నమ్మబలుకుతారు.. విదేశాలకు పంపిస్తారు.. విదేశాల్లో ఉద్యోగం అని ఎన్నో ఆశలతో వెళ్లిన నిరుద్యోగులకు చేయకూడని పనులన్నీ చేయిస్తారు. విదేశీ ఉద్యోగం పేరుతో సైబర్ క్రైమ్ కాల్ సెంటర్లకు నిరుద్యోగ యువతను పంపుతున్న మోసగాళ్ల ముఠా గుట్టు రట్టు అయింది. నిరుద్యోగ యువతను ఆకర్షించి మోసాలకు పాల్పడుగున్న సైబర్ క్రైం ఏజెంట్ల గ్యాంగ్ ను పోలీసులు పట్టుకున్నారు. విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి అక్కడ సైబర్ క్రైం చేయిస్తున్న ఏజెంట్ల గ్యాంగ్ ను సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఉద్యోగాల పేరుతో యువతను మియన్మార్, థాయ్‌లాండ్‌కు తరలిస్తున్న హైదరాబాద్, విశాఖపట్నం, మైసూర్ కు చెందిన ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. సైబర్ నేరాలకు సంబంధించి ఈ గ్యాంగ్ పై పలు కేసులు నమోదు చేశారు. విదేశీ ఉద్యోగాల పేరుతో పొంచివున్న ప్రమాదంపై యువత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.



సంపాదకీయం

# సవాల్ విసురుతున్న గంజాయి మాఫియా!

గంజాయి మాఫియా విజృంభిస్తోంది. తాజాగా నెల్లూరు జిల్లాలో గంజాయి మాఫియా గ్యాంగ్ ఘాతుకానికి కొట్టాచిట్టం పెంచలయ్య బలయ్యారు. ఇది ఆరంభం మాత్రమే. ఎందుకంటే ఇప్పటి వరకు గంజాయి మాఫియా పట్టుబడడం లేదా తప్పించుకోవడం మాత్రమే చూశాం. ఇక హత్యలకు సంకేతం అన్నట్లుగా పెంచలయ్య మర్డర్‌ను భావించాలి. పెంచలయ్యను చంపిన దుర్మార్గులను వారి వెనుకనున్న డాన్‌లపైన దృష్టి పెట్టాల్సి ఉంది. ఈ విషయంలో ఎపి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. ఎందుకంటే గంజాయి చాపకింద నీరులా ప్రవహిస్తోంది.కాసులు కురిపించడంతో పలువురు దీనికి ఆకర్శితులై కుటీరపరిశ్రమగా వాడుకుంటున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇది బాగా విస్తరించింది. అన్ని ప్రాంతాలలో విచ్చలవిడిగా గంజాయిని సరఫరా చేస్తున్నారు. దీనితో విద్యార్థులు యువత చెడుదారి పడుతున్నారు. డ్రగ్స్ మాఫియాల వెనక రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీల నాయకుల అండదండలు ఉన్నాయన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. వారిపై ఉక్కుపాదం మోపి, తక్షణం డ్రగ్స్, గంజాయి తదిర మాఫియాలను నిర్మూలించాల్సి ఉంది. ఎందుకంటే మద్యం, గంజాయి, డ్రగ్స్ మాఫియాలను అరికట్టకపోతే సమాజం దారి తప్పుతుంది. పాలకులు ఎంతసేపు పెన్షన్ల పంపిణీ, బియ్యం పంపిణీలపై దృష్టి పెట్టడం మానాలి. హెలికాప్టర్లు వేసుకుని ఊరేగడం మానాలి. హెలికాప్టర్, విమానాల్లో తిరగడానికి వందల కోట్లు తగలేస్తున్నారు. ఆ డబ్బులను మాఫియాలను అరికట్టేందుకు వినియోగించాలి. ప్రజా చైతన్య కార్యక్రమాలను చేపట్టాలి. విశాఖ,మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి విచ్చలవిడిగా సాగవుతోంది. అక్కడ నుంచి జిల్లాలోకి అక్రమంగా గంజాయి రవాణా అవుతోంది. ముఖ్యంగా ఒడిశా, అల్లూరి జిల్లాలోని ఏజెన్నీ ప్రాంతాల నుంచి ఎక్కువగా వస్తోంది. మారేడుమిల్లి, రంపచోడవరం మీదుగా జగ్గంపేటకు గంజాయి రావాణా సాగుతోంది. అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు గుట్టుచప్పుడు కాకుండా ఎగుమతి అవుతోంది. ఇటీవల తెలంగాణలో కూడా విచ్చల విడిగా గంజాయి ప ట్టుబడుతోంది. అయితే పట్టుబడుతున్న గంజాయి లేదా డ్రగ్స్ కొంత మాత్రమే. ఇప్పటికే అది గుట్టుచప్పుడు కాకుండా రవాణా అవుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వాలు తలచుకుని గట్టిగా చర్యలు తీసుకుంటే దీనిని అరికట్టవచ్చు. మొగ్గలోనే దీనిని తుంచివేయాలి. ఈగిల్ టీమ్‌లకు మరింత బలగాలను ఇచ్చి అదేపిగా తనిఖీలు చేపట్టాలి. ఎక్కడెక్కడ పండిస్తున్నారో గుర్తించి ధ్వంసం చేయాలి. అయితే పోలీసులు నిఘా పెట్టి అరెస్టులు చేస్తున్నా గంజాయి రవాణా మాత్రం ఆగట్లేదన్న ఆరోపణలే ఎక్కువగా ఉన్నాయి. ప్రధానంగా నగరాల్లో విద్యార్థులు, యువతను టార్గెట్ చేస్తున్నారు. అందుకే పట్టణ ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. యువత, విద్యార్థులనే గంజాయి మాఫియా టార్గెట్ చేసుకుంటోంది. ఒంటరిగా, జులాయిలా తిరిగే యువకులను రవాణాకు ఉపయోగించుకుంటోంది. గంజాయిని చిన్నచిన్న పొట్లాలు, లిక్విడ్, చాక్లెట్లుగా మార్చి యువతకు, విద్యార్థులకు అమ్ముతున్నారు. ఎక్కువగా ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల యువతనే వీరు లక్ష్యంగా చేసుకుని అమ్మకాలు సాగిస్తున్నారు. ఇటీవల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలు సందర్భాల్లో ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు గంజాయి సేవిస్తూ పోలీసులకు చిక్కారు. కొన్నిచోట్ల రాజకీయ పలుకుబడితో కేసు నుంచి వారు తప్పించుకున్నారు. ఇలాంటి ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. గత జగన్ ప్రభుత్వ హయాంలో గంజాయి విక్రయాలు యథేచ్ఛగా సాగాయి. ప్రస్తుత ప్రభుత్వ హయాం లోనూ పరిస్థితిలో పెద్దగా మార్పు కానరావడంలేదు. మేము అధికారంలోకొస్తే గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపుతాం అని టిడిపి అధినేత చంద్రబాబు చెప్పుకొచ్చారు. అధికారంలోకొచ్చి ఏడాదిన్నర అయినా గంజాయికి అడ్డుకట్ట పడడంలేదు. గత ప్రభుత్వం లో మాదక ద్రవ్యాలు, గంజాయి రాష్ట్రమంతటా పాకాయి. వాటి మూలాలను గుర్తించి నివారించాలి. యువతను గంజాయి మత్తు నుంచి బయటకు తీసుకురావాలి. మాదకద్రవ్యరహిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించాలి. ఇప్పటికీ గంజాయి మాఫియా రెచ్చిపోతోందనే విమర్శలు ఉన్నాయి. ఇందుకు పాలకపక్షం లోని కొందరి అండదండలే కారణమని ప్రచారం జరుగుతోంది. తాజాగా నెల్లూరు ఘటన దీనికి పరాకాష్టగా చూడాలి. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న పెంచలయ్యను దారుణంగా హత్య చేయడం దారుణంకాక మరోటి కాదు. ఈ ఘటనతో స్థానికుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ప్రధాన హంతకుడు జేమ్స్ ఇంటిని వారు దగ్ధం చేశారు. నెల్లూరు నగరంలోని అయ్యప్పగుడి ప్రాంతంలోని ఆర్‌డిటి కాలనీలో పెంచలయ్య ఉంటున్న వీధిలోనే జేమ్స్ కుటుంబం ఉంటోంది. జేమ్స్ అక్క అరవ కామాక్షి గంజాయి, మాదక ద్రవ్యాలు, దొంగతనాలకు యువకుల ను ప్రోత్సహిస్తోంది. ఈ నేపథ్యంలో పెంచలయ్య తన స్నేహితులతో కలిసి గంజాయి అమ్మకాలు, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. కామాక్షి తమ కాలనీకి రావద్దంటూ స్థానికులు నిర్ణయం చేశారు. దీంతో, కక్ష పెంచుకున్న జేమ్స్ మరికొందరితో కలిసి పెంచలయ్య ను హత్య చేశారని స్థానికులు చెబుతున్నారు. గంజాయిని అమ్మవద్దంటే చంపేస్తారా? అంటూ స్థానిక మహిళలు, యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్లో చైతన్యం తీసుకుని వస్తే వారే దీనిపై పోరాడుతారు. వారే సమాచారం ఇస్తారు. ఇక తెలంగాణలోనూ ఇటీవల ఈగిల్ టీమ్ దాడులు పెంచింది. పెద్ద ఎత్తున దాడులు చేస్తూనే ఉంది. ఇటీవల ఢిల్లీలో కూడా దాడులు చేసింది. అయినా మత్తు మాఫియాదే పైచేయి అవుతోంది. దీనిని కఠినంగా అణచివేయాలి. అందకు చిత్తశుద్ధితో కృషి చేయాలి. రవాణా జరుగుతున్న తీరును గుర్తించి మాటువేయాలి. విశాఖ నుంచి గంజాయి సరఫరా అవుతోంది. భద్రాచలం ఏజెన్సీ నుంచి కూడా వస్తోంది. ఈ రెండు ప్రాంతాల్లో గజాయి తోటలను ధ్వంసం చేస్తూ పోవాలి. అప్పుడే కొంతలో కొంతయినా విజయం సాధించవచ్చు.

# వెల్కమ్ పుతిన్‌జీ



- భారత్ చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్
- ఘనంగా స్వాగతం పలికిన ప్రధాని మోదీ
- ఇరువురు నేతలు కలిసి ప్రధాని నివాసానికి చేరిక
- నేడు పలు కీలక ఒప్పందాలపై సంతకాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌కు చేరుకున్నారు. దిల్లీ సమీపంలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో దిగిన ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి ఇద్దరు నేతలు ఒకే కారులో ప్రధాని అధికారిక నివాసానికి ప్రయాణమయ్యారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారిగా రెండు రోజుల పాటు ఇండియా పర్యటనకు వచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ ఆయనను స్వయంగా ఎయిర్‌పోర్ట్‌లో స్వాగతించారు. పుతిన్ 23వ ఇండియా-రష్యా శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. రెండు దేశాల మధ్య రక్షణ, వాణిజ్య రంగాలలో పలు కీలక ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభానికి కొన్ని నెలల ముందు 2021 డిసెంబరులో పుతిన్ చివరిసారి దిల్లీలో పర్యటించారు. ఆ తర్వాత ఆయన మన దేశానికి రావడం ఇదే తొలిసారి. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా అదనపు సుంకాలు అమలు చేస్తున్న వేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పుతిన్ కు ప్రధాని మోదీ ప్రైవేటు విందు ఇవ్వనున్నట్లు సమాచారం. శుక్రవారం ఇరునేతలు ఇండియా-రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పలు రక్షణ, వాణిజ్య ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. భారత్‌తో సంబంధాలు, సహకారాన్ని మరింత పెంపొందించుకోవడా నికి రష్యా ఎదురు చూస్తోందని పుతిన్ ఇప్పటికే తెలిపారు. ఇంధనం, పరిశ్రమలు, అంతరిక్షం తదితర రంగాల్లో అనేక ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారత్ నుంచి దిగుమతులు మరింత పెంచుకునే అంశంపైనా చర్చలు జరపనున్నట్లు వెల్లడించారు. గురువారం వ్లాదిమిర్ పుతిన్ పాలం వైమానిక దళ స్టేషన్‌లో దిగగా ప్రధాని మోదీ ఆయనకు స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం 11.00: పుతిన్ రాష్ట్రపతిని కలిసేందుకు రాష్ట్రపతి భవన్‌కు వెళతారు. ఉదయం 11.30కు రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పిస్తారు.ఉదయం 11.50: నరేంద్ర మోదీతో సమావేశం.మధ్యాహ్నం 1.50: హైదరాబాద్ హౌస్‌లో సంయుక్త విలేకరుల సమావేశం ఉంటుంది. సాయంత్రం 7.00 గంటలు: పుతిన్ రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం అవుతారు.రాత్రి 9.00 గంటలకుఆయన తన పర్యటనను ముగించుకుని భారతదేశం నుండి బయలుదేరుతారు. పుతిన పర్యటన సందర్భంగా ఢిల్లీలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# హెల్త్ సెక్యూరిటీ బిల్లు

లోక్‌సభలో ప్రవేశ పెట్టిన నిర్మలమ్మ

న్యూఢిల్లీ, డిసెంబరు 4: లోక్‌సభలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ హెల్త్ సెక్యూరిటీ సెస్, నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు 2025ను ప్రవేశపెట్టారు. రెండు ప్రయోజనాల రీత్యా కేంద్రం ఈ బిల్లును ప్రవేశపెట్టింది. ఒకటి ఆరోగ్య భద్రత, రెండు జాతీయ భద్రత ఈ రెండు అంశాలపై ఈ బిల్లును రూపొందించినట్లు సీతారామన్ తెలిపారు. ఆరోగ్యానికి హాని కలిగించే వస్తువులపైనే ఉదాహరణకు పాన్ మసాలా వంటి వస్తువులపై పన్ను విధించబడుతుందని ఈ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా నిర్మలాసీతారామన్ స్పష్టం చేశారు. కాగా, ఈ బిల్లును ప్రతిపక్ష ఎంపీలు వ్యతిరేకించారు. ప్రభుత్వం ధూమపానం చేసేవారిపై పన్ను విధిస్తుంటే.. ఢిల్లీ గాలి మాత్రం మరింత విషపూరితంగా ఉందని సిపిఐ(ఎం) ఎంపీ శివదాసన్ ఎద్దేవా చేశారు. దీనిపై ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే స్పందించారు. ఈ బిల్లుని తేవడం మంచిదే కానీ.. సెస్ రూపంలో పన్నులు ఎందుకు వసూలు చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు. దీని ద్వారా పన్నుల ద్వారా ఆదాయం పెరుగుతుంది. కానీ ఈ ఆదాయం రాష్ట్రాలకు అందదు అని కేంద్రంపై ఆమె ఆరోపించారు. బిల్లు చర్చ సందర్భంగా బీడి మాత్రం 40 శాతం స్లాబ్‌లోకి వెళ్లలేదు. 28 శాతం స్లాబ్ లేనందున బీడి 18 శాతం శ్లాబ్ కిందకి వచ్చింది అని నిర్మలా సీతారామన్ అన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం అదనపు సిబ్బంది

రాష్ట్రాలకు సుప్రీం కీలక సూచన



**న్యూఢిల్లీ, డిసెంబర్ 4:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించుకోవాలని సుప్రీం కోర్టు ఆయా రాష్ట్రాలకు సూచించింది. ఈ పక్రియ కొనసాగుతున్న రాష్ట్రాల్లో బూత్ స్థాయి అధికారులు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పలువురు బీఎల్‌వోలు అనారోగ్యానికి గురికావడం, రాజీనామాలు చేస్తుండటం, పలువురు ఆత్మహత్యకు పాల్పడుతున్న ఘటనలు కలవరపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు కీలక సూచనలు చేసింది. బీఎల్‌వోల పని గంటలను తగ్గించేందుకు అదనపు సిబ్బందిని నియమించే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని చెప్పింది. నిర్ణీత సమయంలో విధులు నిర్వర్తించనందుకుగానూ బీఎల్‌వోలపై బలవంతపు చర్యలు తీసుకోవద్దంటూ ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ నటుడు విజయ్‌కు చెందిన టీవీకే పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. తీవ్ర పని ఒత్తిడి కారణంగా అనేక మంది బీఎల్‌వోలు మరణించారని, విధులు నిర్వర్తించడంలో విఫలమైతే వారిపై కేసులు కూడా నమోదు చేస్తున్నారని టీవీకే తరపు న్యాయవాది వాదించారు. ఈ నేపథ్యంలో కొన్ని సూచనలు జారీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీఎల్‌వోలపై పని ఒత్తిడిని తగ్గించేందుకు అదనపు సిబ్బందిని నియమించడాన్ని రాష్ట్రాలు పరిగణించొచ్చని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఎస్ఐఆర్ కోసం అవసరమైన సిబ్బందిని కేటాయించాల్సిన బాధ్యత సంబంధిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై ఉంది. అవసరమైతే వారి సంఖ్య పెంచొచ్చని సుప్రీం కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది.



# రాహుల్ గాంధీకి సుప్రీంలో ఊరట

భారత ఆర్మీపై అనుచిత వ్యాఖ్యల కేసు

ట్రయల్ కోర్టు చర్యలను నిలిపివేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 3:** భారత ఆర్మీపై అనుచిత వ్యాఖ్యల కేసులో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి ఉపశమనం లభించింది. రాహుల్‌గాంధీపై ట్రయల్ కోర్టు చర్యలను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులను 2026, ఏప్రిల్ 22 వరకు పొడిగించింది. రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ సతీష్ చంద్రలతో కూడిన ధర్మాసనం విచారణకు స్వీకరించింది. ఈ అంశాన్ని వివరంగా విచారిస్తామని తెలిపింది. 2022లో చేపట్టిన భారత్ జోడోయాత్రలో రాహుల్‌గాంధీ భారత సైన్యంపై అవమానకరమైన వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై ఫిర్యాదుదారు ఉదరు శంకర్ శ్రీవాస్తవ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ట్రయల్ కోర్టు సమన్లు జారీ చేయడాన్ని సవాలు చేస్తూ రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు మే 29న కొట్టివేసింది. దీంతో ఈ ఉత్తర్వులపై రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ ఏడాది ఆగస్టు 4న రాహుల్ గాంధీ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. తదుపరి విచారణ తేదీ వరకు స్టే విధించింది.

# చురుకుగా జైషే ఉగ్రవాద కూటమి

- జోరుగా మహిళల రిక్రూట్‌మెంట్
- రూ.500 ఫీజుతో గంటపాటు శిక్షణ



**ఇస్లామాబాద్, డిసెంబర్ 4:** పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ జైషే తన కార్యకలాపాలను విస్తరించేందుకు మహిళలతో ఏర్పాటు చేసిన ఉగ్రవాద గ్రూప్ చురుకుగా పనిచేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే దీనికి మహిళల నుంచి మంచి స్పందన వస్తోందని ఆ సంస్థ ప్రకటించుకుంది. మసూద్ అజార్ సోదరి సాదియా అజార్ మహిళా గ్రూపుకు నేతృత్వం వహిస్తున్నారు. 'జమాతుల్-ముమినాత్' పేరుతో ఓ ప్రత్యేక యూనిట్‌ను తయారు చేస్తున్నది. అయితే, కొద్ది వారాల వ్యవధిలోనే వేల సంఖ్యలో మహిళల్ని ఆకర్షించి నట్లు తేలింది. ఈ విషయాన్ని స్వయంగా మసూద్ అజారే సోషల్ మీడియా వేదికగా వెల్లడించడం గమనార్హం. ఉగ్రవాద సంస్థ మహిళా విభాగంలో నియామకాల సంఖ్య పెరుగుతోందని జైష్ చీఫ్ మసూద్ అజార్ అందులో పేర్కొన్నారు. ఇప్పుడు జిల్లా యూనిట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. 'జైషే మహిళా విభాగంలో నియామకాల సంఖ్య పెరుగుతోంది. చాలా తక్కువ సమయంలోనే 5,000 మందికిపైగా మహిళలు చేరారు. ఇదంతా అల్లా దయ వల్లే జరిగింది. చాలా మంది సోదరీమణులు నియామకం పొందిన వెంటనే తమ మానసిక స్థితిమారిపోయినట్లు చెబుతున్నారు. జీవిత లక్ష్యాన్ని గ్రహించినట్లు చెప్పారు. ఇప్పుడు జిల్లా యూనిట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ప్రతి జిల్లాకు ఒక ముంటాజియా (మేనేజర్) ఉంటారు' అని ఆ పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. కాగా, పలు నివేదికల ప్రకారం.. జమాతుల్-ముమినాత్ కోసం నియామక డ్రైవ్ ఈ ఏడాది అక్టోబర్ 8న జైషే ప్రధాన కార్యాలయం మర్కజ్ ఉస్మాన్-ఓ-అలీలో ప్రారంభమైంది. ఈ డ్రైవ్‌లో భాగంగా పాక్‌లోని బహవల్‌పూర్, ముల్తాన్, సియాల్‌కోట్, కరాచీ, ముజఫరాబాద్, కోట్లి నుంచి మహిళలను ఉగ్రవాద సంస్థలోకి చేర్చుకున్నారు. ఈ సంస్థ రూ.500 ఫీజుతో 40 నిమిషాలు ఆన్‌లైన్ శిక్షణ ఇస్తూ.. మహిళల్ని ఉగ్రవాదం వైపు మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయని భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఐఎస్ఐఎస్, హమాస్, ఎల్‌టీటీఈ తరహాలో ఫిదాయిన్ (ఆత్మాహుతి) దాడులు నిర్వహించడానికి ఈ మహిళలతో ఉగ్రవాద బ్రిగేడ్‌లను ఏర్పాటు చేయడమే ఈ వ్యూహం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యంగా తెలుస్తోంది.

# ప్రొటీన్ల లోపం ఉంటే మన శరీరంలో కనిపించే లక్షణాలు, సంకేతాలు ఇవే..

## ఏయే ఆహారాలను తినాలంటే..?




మన శరీరానికి రోజూ అవసరం అయ్యే పోషకాల్లో ప్రొటీన్లు కూడా ఒకటి. ప్రొటీన్లు మనకు పెద్ద ఎత్తున అవసరం అవుతాయి. ప్రతి ఒక్కరు రోజూ కచ్చితంగా తమ శరీర బరువుకు అనుగుణంగా ప్రొటీన్లను తీసుకోవాల్సి ఉంటుంది. ప్రతి ఒక కిలో శరీర బరువుకు గాను 0.75 గ్రాముల ప్రొటీన్లను మనం తీసుకోవాలి. అప్పుడే శరీరానికి శక్తి లభిస్తుంది. కండరాలు మరమ్మత్తులకు గురై ఆరోగ్యంగా ఉంటాము. దేహం దృఢంగా మారుతుంది. రోజంతా శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. ఎలాంటి రోగాలు రాకుండా ఉంటాయి. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న గణాంకాల ప్రకారం ప్రస్తుతం చాలా మంది ప్రొటీన్లు ఉండే ఆహారాలను సరిగ్గా తీసుకోవడం లేదని తేలింది. అందరూ జంక్ ఫుడ్‌కు అలవాటు పడ్డారు. దీని కారణంగా చాలా మందికి ప్రొటీన్ల లోపం కూడా వస్తుందని హెచ్చరిస్తున్నారు.

**విపరీతమైన అలసట, నీరసం..**

ప్రొటీన్ల లోపం ఉంటే మన శరీరం మనకు పలు లక్షణాలను, సంకేతాలను తెలియజేస్తుంది. ప్రొటీన్ల లోపం ఉన్నవారు ఎల్లప్పుడూ నీరసంగా ఉంటారు. బలహీనంగా అనిపిస్తారు. అలసట ఎక్కువగా ఉంటుంది. చిన్న పనిచేసినా విపరీతమైన అలసట వస్తుంది. అలాగే కండరాల నొప్పులు కూడా ఉంటాయి. బద్దకంగా ఉంటారు. ఏ పని చేయాలనిపించదు. ఇక బరువు తగ్గడం కోసం ఎన్ని వ్యాయామాలు చేసినా డైట్‌ను పాటించినా బరువు తగ్గలేకపోతుంటారు. ప్రొటీన్ల లోపం వల్ల కూడా ఇలా జరుగుతుంది. ఈ లోపం ఉంటే మెదడుపై కూడా ప్రభావం పడుతుంది. దీని వల్ల మూడ్ మారుతుంది. ఎల్లప్పుడూ ఏదో కోల్పోయినట్లు ఉంటారు. ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉంటాయి.

**ఎముకలు, చర్మం, జుట్టు సమస్యలు..**

ప్రొటీన్ల లోపం ఉన్నవారికి లో షుగర్ సమస్య ఏర్పడుతుంది. శరీరంలో షుగర్ లెవల్స్ ఎల్లప్పుడూ పడిపోతుంటాయి. దీంతో నీరసం వచ్చి స్పృహ తప్పినట్లు అనిపిస్తుంది. ప్రొటీన్ల లోపం ఉంటే ఎముకలకు క్యాల్షియం, విటమిన్ డి సైతం సరిగ్గా లభించవు. దీంతో అవి నొప్పులుగా ఉంటాయి. ఎల్లప్పుడూ ఎముకల నొప్పి ఉంటుంది. ఎముకలు బలహీనంగా కూడా మారుతాయి. చిన్న దెబ్బ తగిలినా ఎముకలు విరిగిపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ప్రొటీన్ల లోపం ఉంటే చర్మం ఎల్లప్పుడూ కందిపోయి ఎర్రగా కనిపిస్తుంది. కొందరికి చర్మంపై పొట్టు రాలుతుంది. పొలుసులుగా ఏర్పడి చర్మం ఊడిపోతుంది. అలాగే జుట్టు బాగా రాలిపోతుంది. వెంట్రుకలు పలుచబడతాయి. అలాగే గోర్లు బలహీనంగా మారుతాయి. అందవిహీనంగా కనిపిస్తాయి. గోర్లు చిట్లిపోతాయి. ఇలా ప్రొటీన్ల లోపాన్ని మనం సులభంగా గుర్తించవచ్చు.


**ఈ ఆహారాలను తినాలి..**

ఇక ఈ లక్షణాలు ఉన్నవారు రోజూ ప్రొటీన్లు ఉండే ఆహారాలను తింటుంటే ఈ లోపం నుంచి బయట పడవచ్చు. దీంతో ఆయా అనారోగ్య సమస్యలు కూడా తగ్గిపోతాయి. ఆరోగ్యంగా ఉంటారు. ఇక ప్రొటీన్లు మనకు ఎక్కువగా పప్పు దినుసులు, బీన్స్, శనగలు, బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలు, చియా సీడ్స్, అవిసె గింజలు, పచ్చి బఠానీలు, కాలిఫ్లవర్, క్యాబేజీ, చికెన్, మటన్, మటన్ లివర్, చేపలు, గుడ్లు, పాల వంటి ఆహారాల్లో లభిస్తాయి. కనుక వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే కావల్సినన్ని ప్రొటీన్లు లభిస్తాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా చూస్తాయి.

# దేశంలో పెరుగుతున్న నాడీ సంబంధిత వ్యాధులు.. ప్రతి మూడు కుటుంబాల్లో ఒకరికి..!

గుండెజబ్బులు, మధుమేహం, క్యాన్సర్ తర్వాత భారత్‌లో నాడీ సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరిగింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ స్టేటస్ రిపోర్ట్ ఆన్ న్యూరాలజీ 2025 నివేదిక ప్రకారం.. గత మూడు దశాబ్దాల్లో భారత్‌లో నాడీ సంబంధిత వ్యాధులు దాదాపు రెట్టింపయ్యాయి. ప్రతి సంవత్సరం దాదాపు 2.5 మిలియన్ల మంది భారతీయులు స్ట్రోక్స్‌తో బాధపడుతున్నారు. అయితే చిత్తవైకల్యం, మైగ్రేన్స్, మూర్ఛ వంటి వ్యాధులు సైతం వేగంగా పెరుగుతున్నాయి. భారత్‌లోని మూడు కుటుంబాల్లో ఒకటి ఏదో రకమైన మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. తక్షణ విధాన పరమైన చర్యలు చేపట్టకపోతే రాబోయే దశాబ్దంలో ఈ సమస్య మరణాలకు, వైకల్యానికి ప్రధాన కారణం కావొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

తాజా డేటా ప్రకారం.. ప్రతి నాలుగు నిమిషాలకు ఒక భారతీయుడు స్ట్రోక్‌తో మరణిస్తున్నాడు. 80 లక్షల మంది సీనియర్ సిటిజన్స్ అల్జీమర్స్, చిత్తవైకల్యంతో బాధపడుతున్నారని అంచనా. ఈ సంఖ్య 2050 నాటికి 3కోట్లకు చేరుతుందని అంచనా. దాదాపు 15 కోట్ల మంది భారతీయులు ఎక్కువగా మహిళలు సాధారణ లేదంటే దీర్ఘకాలిక తలనొప్పి, మైగ్రేన్‌తో బాధపడుతున్నారు. దేశంలో దాదాపు 1.2 కోట్ల మంది మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నారు. కానీ, ఇందులో సగానికిపైగా చికిత్స తీసుకోవడం లేదు. పట్టణ వృద్ధ జనాభాలో పార్కిన్సన్స్, డయాబెటిక్ న్యూరోపతి కేసులు సైతం వేగంగా పెరుగుతున్నాయి. దేశంలో లక్ష మంది జనానికి 0.3 మంది మాత్రమే న్యూరాలజిస్టులు ఉన్నారు. 70శాతం జనాభా నివసించే గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. పెద్ద జిల్లాల్లో ఒక్క న్యూరాలిజస్ట్ కూడా అందుబాటులో లేరు. నేషనల్ మెడికల్ జర్నల్ ఆఫ్ ఇండియా ప్రకారం.. దేశంలో మొత్తం న్యూరాలజిస్ట్‌ల సంఖ్య సుమారు 35వేలు. కనీసం 50వేల మంది నిపుణులు అవసరమని భావిస్తున్నారు.



మిలియన్ల మంది రోగులు మధుమేహం, ఒత్తిడి, సాధారణ తలనొప్పి ప్రారంభ లక్షణాలు తప్పుగా భావిస్తారు. చికిత్స తీసుకోవడంలో ఆలస్యం చేస్తున్నారు. శాశ్వత వైకల్యం, మరణం ప్రమాదం పెరుగుతుంది. నివేదిక ప్రకారం.. దేశవ్యాప్తంగా ప్రధాన ఆసుపత్రుల్లో 20శాతం మాత్రమే స్ట్రోక్స్ యూనిట్స్ ఉన్నాయి. పునరావాస కేంద్రాలు, పిల్లల న్యూరాలజీ సేవలు, పాలియేటివ్ కేర్ ఎక్కువగా మెట్రోపాలిటన్ ప్రాంతాలకే పరిమితం. గ్రామీణ ఆరోగ్య గణాంకాలు 2024 ప్రకారం.. 600 కంటే ఎక్కువ జిల్లాల్లో మెదడు వ్యాధులకు ప్రత్యేక చికిత్సా సౌకర్యాలు అందుబాటులో లేవు. భారత్‌లో నాడీ సంబంధిత వ్యాధులు కేవలం ఆరోగ్య సమస్యగానే కాకుండా.. సామాజిక, ఆర్థిక విపత్తుగా మారుతున్నాయని నివేదిక హెచ్చరిస్తోంది. మెదడు ఆరోగ్యాన్ని ఇప్పుడు జాతీయ ఆరోగ్య విధానంలో కేంద్రంగా ఉంచకపోతే.. అది 2035 నాటికి మరణానికి, వైకల్యానికి ప్రధాన కారణం కావొచ్చు. మెదడు ఆరోగ్యాన్ని నిపుణుల ఆధారిత ఆందోళనగా కాకుండా.. ప్రజారోగ్య హక్కుగా గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది.

# పీకన్ నట్స్ గురించి మీరు ఎప్పుడైనా విన్నారా..?

**వీటిని రోజూ తింటే ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చు..!**



బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్ వంటి అనేక రకాల నట్స్ గురించి చాలా మందికి తెలుసు. కానీ మనకు తెలియని ఇంకా ఎన్నో రకాల నట్స్ మనకు అందుబాటులో ఉన్నాయి. అవన్నీ మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. ఇక అలాంటి నట్స్‌లో పీకన్ నట్స్ కూడా ఒకటి. అయితే వీటి గురించి చాలా మందికి తెలియదు. వీటి గురించి చాలా మంది ఎప్పుడూ విని కూడా ఉండరు. కానీ ఇవి కూడా మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పీకన్ నట్స్ ఎంతో రుచిగా ఉండడమే కాదు, అనేక పోషకాలను సైతం కలిగి ఉంటాయి. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ నట్స్‌ను రోజూ తింటే అనేక లాభాలను పొందవచ్చు. పలు వ్యాధులను నయం చేసుకునేందుకు, పోషకాహార లోపాన్ని తగ్గించుకునేందుకు ఈ నట్స్ ఎంతగానో దోహదం చేస్తాయి. కనుక వీటిని రోజూ తినాలని పోషకాహార నిపుణులు, వైద్యులు సూచిస్తున్నారు.

**గుండె జబ్బులు రాకుండా..**

పీకన్ నట్స్‌లో మోనో అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. కనుక ఈ నట్స్‌ను తింటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీని వల్ల గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా హార్ట్ స్ట్రోక్స్ రాకుండా ఉంటాయి. ఈ నట్స్‌లో మెగ్నిషియం, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండడం వల్ల వీటిని తింటుంటే శరీరంలోని వాపులు తగ్గుతాయి. ముఖ్యంగా రక్త నాళాల వాపులను తగ్గించుకోవచ్చు. దీని వల్ల రక్త నాళాలు వెడల్పుగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ నట్స్ ఎంతో దోహదం చేస్తాయి. ఈ నట్స్‌ను రోజూ తింటుంటే బీపీని కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు.

**బరువు తగ్గేందుకు..**

పీకన్ నట్స్‌లో విటమిన్ ఇ తోపాటు పాలిఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కనుక వీటిని తింటే ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. ఈ నట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా మలబద్దకం తగ్గుతుంది. అలాగే ఈ నట్స్‌లో ఉండే ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వుల కారణంగా వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇలా బరువు తగ్గడం చాలా తేలికవుతుంది. కనుక అధికంగా బరువు ఉన్నవారు రోజూ ఈ నట్స్‌ను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. వీటిని తినడం వల్ల మాంగనీస్ అధికంగా లభిస్తుంది. ఇది శరీర మెటబాలిజం పెరిగేలా చేస్తుంది. దీని వల్ల క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

**రక్తహీనతకు..**

పీకన్ నట్స్‌లో కాపర్ అధికంగా ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాల నిర్మాణానికి సహాయం చేస్తుంది. ఐరన్‌ను శరీరం శోషించుకునేలా చేస్తుంది. దీని వల్ల రక్తం వృద్ధి చెందుతుంది. రక్త హీనత తగ్గుతుంది. అలాగే నాడీ మండల వ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. పీకన్ నట్స్‌లో విటమిన్ బి1 అధికంగా ఉంటుంది. ఇది నాడీ మండల వ్యవస్థ సక్రమంగా పనిచేసేందుకు దోహదం చేస్తుంది. శరీర మెటబాలిజం పెరిగేలా చేస్తుంది. దీని వల్ల శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. ఉత్సాహంగా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. నీరసం, అలసట తగ్గుతాయి. బద్దకం పోతుంది. శారీరక శ్రమ లేదా వ్యాయామం చేస్తున్నవారు, జ్వరం వచ్చిన వారు ఈ నట్స్‌ను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. వీటిని తినడం వల్ల షుగర్ ఉన్నవారికి కూడా ఎంతో మేలు జరుగుతుంది. షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఇవి ఎంతో సహాయం చేస్తాయి. ఇలా పీకన్ నట్స్‌ను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే వీటిని రోజూ ఒక గుప్పెడు మోతాదులో తింటుంటే సరిపోతుంది.

# తాజాగా ట్రై చేయండి

చాలా మంది బిజీ లైఫ్‌లో పడిపోయి ఏ రోజుకారోజు తినాల్సిన తాజా కూరగాయలు, పండ్లను వారానికి సరిపడా తీసుకొచ్చి ఫ్రిజ్‌లో నిల్వచేసుకుంటున్నారు. ఎంత ఫ్రిజ్‌లో స్టోర్ చేసినా వారం తిరిగేసరికి అవి తాజాదనం కోల్పోతాయి. కొంతమంది కూరగాయలు తీసుకురాగానే అన్నింటినీ ఒకే ట్రేలో వేసి స్టోర్ చేస్తుంటారు. దీనివల్ల త్వరగా పాడైపోవడం ఖాయం. అలాకాకుండా ఎక్కువ రోజులపాటు కూరగాయలు పాడవకుండా తాజాగా ఉండాలంటే కొన్ని టిప్స్‌ను పాటిస్తే సరిపోతుంది.

ఐస్ క్యూబ్ ట్రేడ్: నెలల తరబడి కూరగాయలు తాజాగా ఉండాలంటే.. వాటిని కట్ చేసి ఐస్ ట్రేలో వేసి నూనె, నీరు వేసి ఫ్రీజ్ చేయండి. వీటిని మీరు కావాలనుకున్నప్పుడు డైరెక్ట్ గా వంటల్లో వేయండి. అయితే, నూనె వేసి ఫ్రీజ్ చేసినప్పుడు వంటల్లో వేసే నూనె ఎకువగా వేయకుండా జాగ్రత్తపడాలి. దీంతో ఆయిల్ ఎకువగా ఉండకుండా రుచికరంగా ఉంటుంది.

తడిపిపెట్టి: కొత్తిమీర, మెంతి, పుదీనా తదితర ఆకుకూరలు నిల్వ చేయడానికి వాటి చుట్టూ పేపర్ టవల్‌ని తడిపి చుట్టండి. లేదంటే ఓ అంగుళం నీరు ఉన్న గ్లాసులో నిలువుగా పెట్టి స్టోర్ చేయండి. దీనివల్ల అవి ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. కంటెయినర్స్‌లో: ఎక్కువ మొత్తంలో తీసుకునే ఆహారపదార్థాలు చాలా రోజులు నిల్వచేయాలంటే గాలి చొరబడని కంటెయినర్స్‌లో భద్రపరచాలి. ఎయిర్ కంటెయినర్స్‌లో బెర్రీస్, టమాటలు, పుట్టగొడుగులు, మసాలా దినుసులను స్టోర్ చేస్తే.. అవి చాలాకాలం మన్నుతాయి.



# ఎన్నికల కోడ్ పక్కాగా అమలయ్యేలా చూడాలి

● రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని

**నిజామాబాద్, డిసెంబర్ 04:** గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు కోడ్ అమలులో ఉంటుందని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని సూచించారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ జిల్లాల కలెక్టర్లు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, జనరల్ అబ్జర్వర్ శ్యాంప్రసాద్ లాల్ ఇతర అధికారులు వీ.సీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన స్టేజ్ 2 జోనల్ ఆఫీసర్ల శిక్షణ తరగతులు, సర్వీస్ ఓటర్లు, పోస్టల్ బ్యాలెట్ కు ఏర్పాట్లు, వెబ్ కాస్టింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ షెడ్యూల్ తదితర అంశాలపై కమిషనర్ సమీక్షించారు.

# ర్యాండమైజేషన్ విధానంలో ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి

**కరీంనగర్ డిసెంబర్4 :** గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి రెండవ విడత పోలింగ్ సిబ్బంది కేటాయింపు ర్యాండమైజేషన్ విధానంలో పూర్తి చేశారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సాధారణ పరిశీలకులు వెంకటేశ్వర్లుతో కలిసి రెండో విడత పోలింగ్ ఆఫీసర్లను, సిబ్బందిని ర్యాండమైజేషన్ విధానంలో కేటాయించారు. జిల్లాలో రెండో విడతలో చిగురుమామిడి, గన్నేరువరం, తిమ్మాపూర్, మానకొండూర్, శంకరపట్నం మండలాల్లో నిర్వహించనున్న ఎన్నికలకు గ్రామపంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న సిబ్బందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ల జారీపై సమగ్రమైన అవగహన కలిగి ఉండాలని

● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాల పల్లి డిసెంబర్4 :**. గురువారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని విభాగాల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి దశకు ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో విధులు నిర్వహించే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ల కు జారీ, పంపిణీ ప్రక్రియలో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు పాటించాలన్నారు. మొదటి దశలో గ గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరి, మొగుళ్ళపల్లి మండలాలలో ఎన్నికల నిర్వహణలో ఎలాంటి చిన్న పొరపాటుకు అవకాశం ఇవ్వకుండా ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ల పంపిణీని ఎలాంటి.పొరపాటుకు తావులేకుండా నిర్వహించాలని సూచించారు. మొదటి విడత జరుగనున్న పోలింగ్ లో వెబ్ కాస్టింగ్ 38, మైక్రో అబ్సర్వర్లు 36 విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పోస్టల్ బాలెట్ నోడల్ అధికారి ఇందిర, అన్ని విభాగాల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**జనగాం డిసెంబర్4 :** ఈ నెల 11 న జరిగే మొదటి విడత ఎన్నికల సందర్భంగా ఆయా మండలాల్లో చేస్తున్న ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ క్షేత్ర స్థాయిలో గురువారం పరిశీలించారురఘునాథ్ పల్లి మండల తహసీల్దార్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారుసర్వీస్ ఓటరు లకు పోస్ట్ ద్వారా చేస్తున్న పోస్టల్ బ్యాలట్ పత్రాల పంపిణి ప్రక్రియ ను కలెక్టర్ పరిశీలించి.తహసీల్దార్, ఎంపీడీఓ కి పలు సూచనలు జారీ చేసారుసర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా తగు ఏర్పాట్లు చేయాలన్నారుఎన్నికల సంఘం మార్గదర్శకాల పట్ల పూర్తొలిగి ఉండాలని, నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకె... వైజ్ఞానిక ప్రదర్శనలు

● పుస్తకాలతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అలవరుచుకోవాలి

● జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ డిసెంబర్04 :** జిల్లాస్థాయి ఇన్స్పైర్, సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని జిల్లా విద్యా శాఖ అధికారులుగురువారం స్థానిక వెస్లీ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు లిసైన్స్ ఫెయిర్ కన్వీనర్ కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా విద్యాధికారి విజయ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యారిని విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జ్యోతి ప్రజ్వలన గావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారుజిల్లా లికలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ... ఎంచుకున్నటువంటి థీమ్,సబ్ థీమ్లు అభిరుచులకు తగ్గట్టుగా ఈ కాలానికి, మన దేశానికి అవసరమై నటువంటివిగా ఉన్నాయన్నారు. విద్యార్థులు కేవలం సైన్స్ చదవడం కాకుండా ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని తమ జ్ఞానాన్ని ఇంకా పెంపొం దించుకోవాలని కలెక్టర్ సూచించారు స్మార్ట్ ఫోన్ ద్వారా అందుబాటులో ఉన్నటువంటి ఏ ఐ ఆప్స్(ద్వారా ఎటువంటి సమాచారాన్ని అయినా సరైన సూచనలు ఇచ్చి మనం పొందగలిగే అవకాశం ఉన్నందున విద్యార్థులు ఈ యొక్క అవకాశాన్ని మంచికి ఉపయోగించి తమ జ్ఞానాన్ని పెంపొందించుకొని మంచి భవిష్యత్తు పొందాలని ఆయన సూచించారు.పలు పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చే ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా లాంటి సంస్థలతో ఒప్పందం కుదుర్చుకొని మన పాఠశాల విద్యార్థులందరికీ కోర్స్ మెటీరియల్ పొందే అవకాశం కల్పించిందని తమ వద్ద ఉన్నటువంటి స్మార్ట్ ఫోన్ల ద్వారా ఉపాధ్యాయుల సహకారంతో ఖాన్ అకాడమీ ఫిజిక్స్ వాలా కి సంబంధించిన బోధన వీడియోలు వీక్షించాలని, కాలాన్ని వృధా చెయ్యరాదని, స్మార్ట్ ఫోన్ ను మంచి పనులకు ఉపయోగించాలని ఆయన అన్నారు. సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ అధికారులని కలెక్టర్ ప్రశంసించారు జిల్లా విద్యాశాఖ అధికారి విజయ మాట్లడుతూ...భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని, తమ తమ అభిరుచి, ఆసక్తి అనుగుణంగా తమ కోర్సు ఎంచుకొని జీవితంలో రాణించాలని విద్యార్థులకు సూచించారు.

# నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి

● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల డిసెంబర్ 4 :** రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో 3వ విడత నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమారం మండలంలో భీమారం, పోలంపల్లి, ఆరేపల్లి గ్రామాలకు భీమారం గ్రామపంచా యతీ, బూర్గుపల్లి, నర్సింగాపూర్ (బి) గ్రామాలకు బూర్గుపల్లి గ్రామపంచాయతీ, దాంపూర్, ధర్మారం, కాజిపల్లి గ్రామాలకు కాజిపల్లి గ్రామపంచాయతీ లలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, సి.ఐ. నవీన్ లతో కలిసి సందర్శించి నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలని, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి జిల్లాలో అందుబాటులో ఉందని, అవసరం మే- రకు వినియోగించుకోవాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించి ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించడంతో పాటు సిబ్బంది పరిశు భ్రత నిబంధనలను పాటించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం.

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
● మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని
● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.



**పెద్దపల్లి, డిసెంబర్ -04 :** గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన కొణిజెటి రోశయ్య వర్ధంతి కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజా తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొణిజెటి రోశయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మం త్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని, ఆర్థిక శాఖ తో పాటు రోడ్లు భవనాల రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా ,విద్యుత్ శాఖ మంత్రిగా హోమ్ మినిస్టర్, వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్య మంత్రి గా కొంత కాలం సేవలు అందించారని , అనం తరం తమిళనాడు గవర్నర్ గా పని చేసారని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమం లో , జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి సురేష్ , ఇతర జిల్లా అధికారులు, కలెక్టరెట్ సిబ్బంది, పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ లో27 పురపాలికల విలీనంతో మా బాధ్యత మరిత పెరిగింది.

● దేశంలోనే అతిపెద్ద మహా నగరం హైదరాబాద్ కు మేయర్, డిప్యూటీ మేయర్ లుగా ఉండడం మాకు గర్వ కారణం. సంతోషంగా ఉంది.
● సీఎం రేవంత్ రెడ్డి గారి చారిత్రక నిర్ణయాన్నిమనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాము
● దేశంలోనే అతిపెద్ద మెట్రోపాలిటన్ నగరంగా హైదరాబాద్ ను మార్చినందుకు సీఎం కు ధన్యవాదాలు
● మేయర్, డిప్యూటీ మేయర్- ఇక పై హైదరాబాద్ తో సమానంగా విలీన పురపాలికల అభివృద్ధి
● జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ సుందరీకరణ పనుల ప్రారంభోత్సవంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



**హైదరాబాద్, డిసెంబర్ 04 :** 20 మునిసిపాలిటీలను, 7 కార్పొరేషన్ లు ను కలిపి ఒకే మహా హైదరాబాద్గా మార్చాలనే గొప్ప కల ఇప్పుడు సాకారమైంది. సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ప్రభుత్వచారిత్రక నిర్ణయాన్నిమనస్ఫూర్తిగా స్వాగతిస్తునా్నము.ముఖ్యమంత్రి కి హైదరాబాద్ ప్రజల తరుపున మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నాము అంటూ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ విలీనంతో మాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. లిగురువారం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ, డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహాలను డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తో కలిసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆవిష్కరించారు.

అనంతరం మహనీయులకు మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్ ఆర్ వి కర్ణన్, అదనపు కమిషనర్ లు, విభాగ అధిపతులు, ఉద్యోగ సంఘాల నాయకులు నివాళులు అర్పించారు.అనంతరం మేయర్ గేట్ ప్రాంగాణంలో ఫౌంటేన్ సహా సుందరీకరణ పనులకు ప్రారంభోత్సవం చేశారు. సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ.....దాదాపు రెండు దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించుకోవడం , హెడ్ ఆఫీస్ కు కార్పొరేట్ లుక్ వచ్చేలా సుందరీకరణ పనులు ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రజా ప్రతినిధులు,అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకుల సహకారం వల్లే సాధ్యమైందన్నారు. అనంతరం మేయర్ జీహెచ్ఎంసీ లో పురపాలికల విలీనం పై స్పందించారు.27 పురపాలికల విలీన నిర్ణయంతో

650 చదరపు కిలో మీటర్ల నుంచి 2000 చదరపు కిలో మీటర్ల విస్తరించిందన్నారు.ఫలితంగా హైదరాబాద్ ఇప్పుడు దేశంలోనే అతిపెద్ద మెట్రోపాలిటన్ నగరంగా అవతరించిందన్నారు.వేగంగా అభివృద్ధి చెందుతున్న జీహెచ్ఎంసీ లో పురపాలికలు భాగం కావడం వల్ల ఇక పై హైదరాబాద్ తో సమానంగా విలీన పురపాలికల అభివృద్ధి చెందుతాయనీ చెప్పారు.ప్రజలకు వేగంగా, సులభంగా సేవలు పొందగలుగుతారని మేయర్ చెప్పారు.

దేశంలోనే అతిపెద్ద మహా నగరం హైదరాబాద్ కు మేయర్, డిప్యూటీ మేయర్ లుగా ఉండడం మాకు గర్వ కారణం. సంతోషంగా ఉందనీ మేయర్ తెలిపారు.డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ. ..జీహెచ్ఎంసీ లో ఏకకాలంలో 27 పురపాలికలు విలీనం కావడం సంతోషంగా ఉందన్నారు. శివారు పురపాలికల్లో అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి గారి చారిత్రక నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు మేయర్ , డిప్యూటీ మేయర్ లు ప్రకటించారు.


**మాజీ ముఖ్యమంత్రి , గవర్నర్ కొణిజేటి రోశయ్య కు మేయర్, డిప్యూటీ మేయర్ నివాళులు**

జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లోమాజీ ముఖ్యమంత్రి , గవర్నర్ కొణిజేటి రోశయ్య వర్ధంతిసందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, అధికారులు నివాళులు అర్పించారు.అజాత శత్రువు రోశయ్య అని, వారి సేవలు ఎనలేనివని కొనియాడారు.

# దక్షిణాఫ్రికాపై కోహ్లీ ఆధిపత్యం..

భారత క్రికెట్ 'రన్ మెషిన్' విరాట్ కోహ్లీ మరోసారి మైదానంలో తన ఆధిపత్యాన్ని చాటుతున్నాడు. దక్షిణాఫ్రికాతో రాయ్‌పూర్‌లో జరిగిన రెండో వన్డే మ్యాచ్‌లో కోహ్లీ అద్భుతమైన 102 పరుగులు చేసి తన అంతర్జాతీయ కెరీర్‌లో 84వ శతకం సాధించాడు. ఈ సిరీస్‌లో అతని ఫామ్ అద్భుతంగా ఉంది, ఎందుకంటే మొదటి మ్యాచ్ తర్వాత వరుసగా రెండో మ్యాచ్‌లోనూ అతని బ్యాట్ నుంచి సెంచరీ వచ్చింది. ఈ సెంచరీతో కోహ్లీ వన్డే క్రికెట్‌లో మొత్తం 53 సెంచరీలు పూర్తి చేశాడు. ఆస్ట్రేలియా పర్యటనలో ప్రారంభ వైఫల్యం తర్వాత విరాట్ కోహ్లీ అద్భుతంగా పుంజుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న సిరీస్‌లో అతని బ్యాట్ ఫైర్ మీద ఉంది. రాయ్‌పూర్‌లో చేసిన 102 పరుగుల సెంచరీతో ఇప్పుడు ఆఫ్రికన్ జట్టుపై అతని వన్డే సెంచరీల సంఖ్య 7కి చేరుకుంది. ఈ ప్రదర్శనతో కోహ్లీ 2027 వన్డే ప్రపంచ కప్‌లో భారత్ కోసం కీలక పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉన్నాడని స్పష్టంగా తెలుస్తోంది. వన్డే ఫార్మాట్‌లో సెంచరీల రికార్డులో విరాట్ కోహ్లీ ప్రస్తుతం అగ్రస్థానంలో ఉన్నాడు. గణాంకాలను పరిశీలిస్తే, కోహ్లీకి శ్రీలంక బౌలర్లు బాగా నచ్చారు. అతను శ్రీలంకతో ఆడిన 56 మ్యాచ్‌లలో 54 ఇన్నింగ్స్‌లలో అత్యధికంగా 10 సెంచరీలు సాధించాడు. ఆ తర్వాత వెస్టిండీస్ ఉంది, దీనిపై కోహ్లీ 43 మ్యాచ్‌ల్లో 9 సెంచరీలు నమోదు చేశాడు. వన్డే సెంచరీలలో సచిన్ టెండూల్కర్ (49) రెండో స్థానంలో, రోహిత్ శర్మ (33) మూడో స్థానంలో ఉన్నారు. రాయ్‌పూర్‌లో 102 పరుగులు చేసి అవుటైన కోహ్లీకి ఇప్పుడు విశాఖపట్నంలో జరిగే మూడో వన్డేలో చరిత్ర సృష్టించే సువర్ణావకాశం ఉంది. అంతర్జాతీయ క్రికెట్ మూడు ఫార్మాట్‌లలో (టెస్ట్, వన్డే, టీ20) కలిపి 28,000 పరుగులు పూర్తి చేయడానికి కోహ్లీకి ఇప్పుడు కేవలం 90 పరుగులు మాత్రమే అవసరం. మూడో మ్యాచ్‌లో ఈ పరుగులు చేస్తే సచిన్ టెండూల్కర్, కుమార సంగక్కర తర్వాత ఈ ఘనత సాధించిన ప్రపంచ మూడో బ్యాట్స్‌మెన్‌గా నిలుస్తాడు. దక్షిణాఫ్రికాపై 33 వన్డేల్లో, విరాట్ కోహ్లీ 31 ఇన్నింగ్స్‌లలో 1741 పరుగులు చేశాడు, 50+ పరుగుల 15 సార్లు సాధించాడు, ఇది ప్రోటీస్‌పై ఏ భారతీయ బ్యాట్స్‌మన్ చేసిన అత్యధిక స్కోరు. రాయ్‌పూర్‌లో తన సెంచరీతో, విరాట్ కోహ్లీ ఇప్పుడు 34 వేర్వేరు వేదికల్లో వన్డే సెంచరీలు సాధించాడు, వివిధ మైదానాల్లో అత్యధిక సెంచరీలు చేసిన టెండూల్కర్ రికార్డును సమం చేశాడు.





## అనుష్క మద్దతుకు నెటిజన్లు ఫిదా

దక్షిణాఫ్రికాతో రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో వన్డేలో టీమిండియా ఓటమి పాలైనప్పటికీ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తన అద్భుత శతకంతో అభిమానులను అలరించాడు. ఈ మ్యాచ్‌లో కోహ్లీ సెంచరీ సాధించిన వెంటనే ఆయన భార్య, బాలీవుడ్ నటి అనుష్క శర్మ సోషల్ మీడియా వేదికగా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. విరాట్ కోహ్లీ తన 53వ వన్డే శతకాన్ని (ఓవరాల్‌గా 86వ అంతర్జాతీయ సెంచరీ) పూర్తి చేసుకున్న కాసేపటికే, అనుష్క శర్మ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఒక ప్రత్యేక పోస్ట్ పెట్టారు. మైదానంలో విరాట్ కోహ్లీ బ్యాట్ పైకెత్తి ప్రేక్షకులకు అభివాదం చేస్తున్న ఫోటోను షేర్ చేసిన ఆమె, దానికి 'హార్ట్' , 'చప్పట్లు' ఎమోజీలను జత చేశారు. ఎలాంటి రాతపూర్వక క్యాప్షన్ లేకపోయినా, ఈ ఎమోజీలతోనే ఆమె తన భర్త ప్రదర్శన పట్ల ఎంత గర్వంగా ఉందో తెలియజేశారు. ప్రస్తుతం ఈ స్క్రీన్ షాట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ (102), రుతురాజ్ గైక్వాడ్ (105) సెంచరీలతో చెలరేగడంతో భారత్ 358 పరుగుల భారీ స్కోరు సాధించింది. అయితే, బౌలర్ల వైఫల్యం కారణంగా దక్షిణాఫ్రికా ఈ లక్ష్యాన్ని ఛేదించి 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. జట్టు ఓడిపోయినప్పటికీ, కోహ్లీ పోరాటపటిమకు, అనుష్క మద్దతుకు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. గత ఆదివారం రాంచీలో జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 17 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో, డిసెంబర్ 6, శనివారం విశాఖపట్నంలో జరగనున్న మూడవ, చివరి మ్యాచ్ సిరీస్ విజేతను నిర్ణయించనుంది. సిరీస్ ఆరంభ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ తన 52వ శతకాన్ని సాధించి, భారత్‌ను 349/8 స్కోరుకు చేర్చడంతో అతనికి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. ఆ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా తమ ఇన్నింగ్స్‌లోని 50వ ఓవర్లో 332 పరుగులకు ఆలౌట్ అయింది. ఇదిలా ఉండగా, డిసెంబర్ 11న తమ 8వ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకోనున్న అనుష్క, విరాట్ లండన్‌కు మకాం మార్చినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ జంట డిసెంబర్ 2017లో ఇటలీలో అంగరంగ వైభవంగా వివాహం చేసుకున్నారు. వీరికి 2021లో కుమార్తె 'వామిక', 2024 ఫిబ్రవరిలో రెండవ సంతానంగా కుమారుడు 'అకాయ్' జన్మించిన సంగతి తెలిసిందే.

## ఆసీస్ గడ్డపై రూట్ సెంచరీ




2025 యాషెస్ సిరీస్‌లో ఆస్ట్రేలియా- ఇంగ్లాండ్ మధ్య రెండో టెస్టులో తొలి రోజు ఆట ముగిసింది. తొలి ఇన్నింగ్స్‌లో తొలుత బ్యాటింగ్ చేస్తున్న ఇంగ్లాండ్ 325-9 స్కోర్‌తో ఉంది. క్రీజులో జో రూట్ (135 పరుగులు), జోఫ్రా ఆర్చర్ (32 పరుగులు) ఉన్నారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 6, మిచెల్ నజీర్, స్కాట్ బొలాండ్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. తొలి ఇన్నింగ్స్‌లో రూట్ బ్యాటింగే హైలైట్. తన టెస్టు కెరీర్‌లో తొలిసారి ఆస్ట్రేలియా గడ్డపై సెంచరీ సాధించాడు. ఆస్ట్రేలియాలో రూట్ శతకం నమోదు చేసేందుకు 30 ఇన్నింగ్స్‌లు తీసుకున్నాడు. అలాగే రూట్ కెరీర్‌లో ఇది 40వ టెస్టు సెంచరీ కావడం విశేషం. కెరీర్‌లో లోటుగా మారిన ఈ సెంచరీని సాధించేందుకు జోరూట్‌కు తాజా పర్యటనలో మూడు ఇన్నింగ్స్‌ల సమయం పట్టింది. తొలి టెస్ట్‌లో దారుణంగా విఫలమైన జోరూట్.. పింక్ బాల్ టెస్ట్‌లో తన ట్రేడ్ మార్క్ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. మిచెల్ స్టార్క్ ధాటికి ఆదిలోనే బెన్ డకెట్, ఓలీ పోప్ దకౌటవ్వగా.. జాక్ క్రాలీ(76)తో కలిసి జోరూట్ జట్టును ఆదుకున్నాడు. మూడో వికెట్‌కు 107 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. జాక్ క్రాలీ వెనుదిరిగినా.. హ్యారీ బ్రూక్(31), బెన్ స్టోక్స్(19), విల్ జాక్స్(19), జోఫ్రా ఆర్చర్(32 బ్యాటింగ్)ల సాయంతో విలువైన భాగస్వామ్యాలను నెలకొల్పాడు. ఈ క్రమంలో 83 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న జోరూట్.. 181 బంతుల్లో శతకాన్ని పూర్తి చేశాడు. ఈ భారీ ఇన్నింగ్స్‌తో ఆస్ట్రేలియా గడ్డపై 1000 పరుగుల మార్క్‌ను అందుకున్నాడు. ఇప్పటి వరకు ఆసీస్ గడ్డపై 30 ఇన్నింగ్స్‌లు ఆడిన జోరూట్ 1006 పరుగులు చేశాడు. ఇందులో తాజా సెంచరీతో పాటు 9 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో జోరూట్‌కు ఇది 22వ సెంచరీ. ఇప్పటికే ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్న జోరూట్.. తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు. మరే బ్యాటర్ కూడా అతనికి దరిదాపుల్లో లేడు. డబ్ల్యూటీసీ చరిత్రలో 129 ఇన్నింగ్స్‌లు ఆడిన జోరూట్ 22 శతకాలు చేయగా.. స్టీవ్ స్మిత్ 13, మార్నస్ లబుషేన్ 11, కేన్ విలియమ్సన్ 11, శుభ్‌మన్ గిల్ 10 సెంచరీలతో తర్వాతి స్థానంలో నిలిచారు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇంగ్లండ్ తరఫున అత్యధిక సెంచరీలు బాదిన బ్యాటర్ల జాబితాలో జోరూట్(59*) అగ్రస్థానంలో కొనసాగతుండగా.. అలిస్టర్ కుక్(38), కెవిన్ పీటర్సన్(32), గ్రహమ్ కోచ్(28), ఆండ్రూ స్ట్రాస్(27) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీలతో సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో ఉండగా.. విరాట్ కోహ్లీ(84), రికీ పాంటింగ్(71), కుమార సంగక్కర(63), జాక్వాస్ కల్లీస్(62), జోరూట్(59*) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. జోరూట్ సెంచరీతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ 74 ఓవర్లలో 9 వికెట్లకు 325 పరుగులు చేసింది. క్రీజులో జోరూట్(135 బ్యాటింగ్), జోఫ్రా ఆర్చర్(32 బ్యాటింగ్) ఉన్నాడు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(6/71) ఆరు వికెట్లు తీయగా.. మైఖేల్ నెజర్, స్కాట్ బోలాండ్ తలో వికెట్ తీసారు.

## సెలెక్టర్లపై రింకూ అభిమానుల ఆగ్రహం



దక్షిణాఫ్రికాతో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు బీసీసీఐ జట్టును ప్రకటించింది. సూర్యకుమార్ యాదవ్ 15 మంది ఆటగాళ్లకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు, శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా, హార్దిక్ పాండ్యా తిరిగి జట్టులోకి వచ్చారు. రింకు సింగ్‌ను జట్టు నుంచి తొలగించడంపై చాలా మంది అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, సోషల్ మీడియాలో సెలెక్టర్లను విమర్శిస్తున్నారు. రింకు సింగ్ ఫినిషర్ పాత్ర పోషిస్తున్నాడు, అయితే అతనికి ప్లేయింగ్ ఎలెవెన్‌లో స్థిరమైన అవకాశాలు రాలేదు. హార్దిక్ పాండ్యా గాయం కారణంగా అతను కేవలం ఆసియా కప్ ఫైనల్‌లో మాత్రమే ఆడే అవకాశం లభించింది. ఈ సంవత్సరం, రింకు ఆరు టీ20లలో ఆడాడు, వాటిలో మూడు మ్యాచ్‌లలో బ్యాటింగ్ చేశాడు. అతనికి పరిమిత అవకాశాలు లభించినప్పటికీ, అతను చాలా మ్యాచ్‌లలో తనదైన ముద్ర వేశాడు. ఇప్పుడు, దక్షిణాఫ్రికాతో జరిగే టీ20 సిరీస్ నుంచి తొలగించడంతో, అతని అభిమానులు సెలెక్టర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక వినియోగదారుడు రింకు సింగ్ టీ20 గణాంకాలను ప్రస్తావిస్తూ, అతను టీ20లలో భారతదేశపు అత్యుత్తమ ఫినిషర్ అని పేర్కొన్నాడు, అయినప్పటికీ అతన్ని తొలగించారు. మరొక వినియోగదారుడు చీఫ్ సెలెక్టర్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై తమకు నచ్చిన ఆటగాళ్లను ఎంచుకున్నారని ఆరోపించారు. మరొక వినియోగదారుడు వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ చివరి ఓవర్లలో వేగంగా పరుగులు చేయలేరని, సంజు శామ్‌సన్ కూడా ఫినిషర్ కాదని రాశారు. రింకు సింగ్ 35 మ్యాచ్‌లలో 25 ఇన్నింగ్స్‌లలో మొత్తం 550 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్‌లో అతని అత్యధిక స్కోరు 69*, అతని స్ట్రైక్ రేట్ 161.76, సగటు 42.30. అతను టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో మూడు అర్థ సెంచరీలు సాధించాడు.

## టీ20 క్రికెట్‌లో రోహిత్ రీఎంట్రీకి రెడీ



టీమిండియా టెస్టు, వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికిన ఈ స్టార్ బ్యాటర్, దేశవాళీ టీ20 టోర్నమెంట్ అయిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆడేందుకు సిద్ధంగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. రోహిత్ శర్మ తన సొంత జట్టు ముంబై తరఫున సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ నాకౌట్ మ్యాచ్‌లలో ఆడేందుకు ఆసక్తి చూపించినట్లు సమాచారం. ఈ విషయాన్ని ముంబై క్రికెట్ అసోసియేషన్ వర్గాలు ధృవీకరించినట్లు జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. ముంబై జట్టు లీగ్ దశలో అద్భుత ప్రదర్శనతో నాకౌట్‌కు చేరడం ఖాయంగా కనిపిస్తోంది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ నాకౌట్ మ్యాచ్‌లు డిసెంబర్ 12 నుంచి 18 మధ్య జరగనున్నాయి. ప్రస్తుతం రోహిత్ శర్మ దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ ఆడుతున్నారు. ఈ సిరీస్ డిసెంబర్ 6న ముగుస్తుంది. ఆ తర్వాత రోహిత్ ముంబై జట్టుకు అందుబాటులో ఉంటారు. 2024 టీ20 వరల్డ్ కప్ విజయానంతరం రోహిత్ శర్మ అంతర్జాతీయ టీ20లకు గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మళ్లీ టీ20 ఫార్మాట్‌లో బ్యాట్ పట్టుకునేందుకు సిద్ధమవ్వడం అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. రాబోయే ఐపీఎల్ సీజన్‌కు సన్నాహకంగా రోహిత్ ఈ నిర్ణయం తీసుకుని ఉండవచ్చని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా, హిట్ మ్యాన్ మరోసారి టీ20ల్లో మెరుపులు మెరిపించనుండటం ముంబై జట్టుకు అదనపు బలాన్ని చేకూర్చనుంది.


## డెవాల్డ్ బ్రెవిస్ బ్యాటింగ్ మైండ్ బ్లోయింగ్ | టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్





సౌతాఫ్రికా యువ బ్యాటర్, చెన్నై సూపర్ కింగ్స్ హిట్టర్ డెవాల్డ్ బ్రెవిస్‌పై టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసల జల్లు కురిపించాడు. భారత్‌తో రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో వన్డేలో అతని బ్యాటింగ్ అద్భుతంగా ఉందని కొనియాడాడు. ఈ మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన సౌతాఫ్రికా 4 వికెట్ల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లకు 358 పరుగుల భారీ స్కోర్ చేసింది. విరాట్ కోహ్లీ(93 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 102), రుతురాజ్ గైక్వాడ్(83 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్స్‌లతో 105) సెంచరీలతో చెలరేగగా.. కెప్టెన్ కేఎల్ రాహుల్(43 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 66 నాటౌట్) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో యాన్సెన్(2/63) రెండు వికెట్లు తీయగా.. నండ్రే బర్గర్(1/43), లుంగి ఎంగిడి(1/51) చెరో వికెట్ తీసారు. అనంతరం సౌతాఫ్రికా 49.2 ఓవర్లలో 6 వికెట్లకు 362 పరుగులు చేసి గెలుపొందింది. ఓపెనర్ ఎయిడెన్ మార్క్‌రమ్(98 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్‌లతో 110) సెంచరీతో చెలరేగగా.. మాథ్యూ బ్రిట్జ్‌కే(64 బంతుల్లో 5 ఫోర్లతో 68), డెవాల్డ్ బ్రెవిస్(34 బంతుల్లో ఫోర్, 5 సిక్స్‌లతో 54) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ రెండేసి వికెట్లు తీయగా.. హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్ చెరో వికెట్ పడగొట్టారు. కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్ శతకాలతో చెలరేగినా తనను డెవాల్డ్ బ్రెవిస్ బ్యాటింగ్ ఆకట్టుకుందని అశ్విన్ ట్వీట్ చేశాడు. అతని బ్యాటింగ్ బాక్సాఫీస్ హిట్ అని ఎక్స్‌వేదికగా పేర్కొన్నాడు. 'బ్రేవ్ బాల్ ఈజ్ బాక్సాఫీస్'అని ట్వీట్ చేశాడు. అతని ఫియర్‌లెస్ గేమ్ అమోఘమని, అద్భుతమైన సినిమాను చూసినట్లుందని పేర్కొన్నాడు. డెవాల్డ్ బ్రెవిస్ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను తమవైపు మలుపు తిప్పాడు. 5 భారీ సిక్స్‌లతో భారత బౌలర్లకు చుక్కలు చూపించాడు.

నేటి సాక్షి
కరీంనగర్ | శుక్రవారం 5 డిసెంబర్ 2025




# బాహుబలి కోసం జపాన్‌కు ప్రభాస్

## స్పిరిట్ షూట్‌కు తాత్కాలిక బ్రేక్

గ్లోబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడు. ముందుగా ప్రకటించిన ప్రకారం జపాన్‌లో బాహుబలి : ది ఎపిక్ స్పెషల్ ప్రీమియర్‌కు హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రభాస్ గురువారం జపాన్‌కు వెళ్లాడు. ఈవెంట్‌కు బాహుబలి ఫ్రాంచైజీ నిర్మాత శోభు యార్లగడ్డ కూడా హాజరు కానున్నారు. బాహుబలి : ది ఎపిక్ జపాన్‌లో డిసెంబర్ 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మేరకు మేకర్స్ డిసెంబర్ 5, 6వ తేదీల్లో స్పెషల్ ప్రీమియర్స్ ఏర్పాటు చేశారు. ప్రభాస్ కల్కి 2898 ఏడీ ప్రమోషన్స్ టైంలో జపాన్‌లో తాను కలవలేకపోయిన అభిమానులను కలుస్తానని హామీనిచ్చాడని తెలిసిందే. వారికిచ్చిన మాట ప్రకారం జపాన్‌లో అభిమానులతో చిట్‌చాట్ చేయనున్నాడు. ఇదిలా ఉంటే యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ఇప్పటికే షూటింగ్ మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ప్రభాస్, తృప్తి డిమ్రిపై వచ్చే కొన్ని సన్నివేశాలను కూడా ఇటీవలే షూట్ చేశారు. షూటింగ్ నుంచి చిన్న బ్రేక్ తీసుకున్న ప్రభాస్ జపాన్ టూర్ అయిపోగానే మళ్లీ స్పిరిట్ షూట్‌తో బిజీగా కానున్నాడు. టాలీవుడ్ డైరెక్టర్ మారుతి–ప్రభాస్ కాంబోలో రాజాసాబ్ వస్తుందని తెలిసిందే. హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న విడుదల చేయనున్నారు. ఇప్పటికే ప్రమోషన్స్‌లో భాగంగా లాంచ్ చేసిన పోస్టర్లు, టీజర్లు, ట్రైలర్స్‌కు మంచి స్పందన వస్తోంది.



# ఉదయ్‌పూర్‌లో రష్మిక-విజయ్‌ల డెస్టినేషన్ వెడ్డింగ్

## పెళ్లి ఎప్పుడో ఇప్పుడే చెప్పలేనన్న క్యూట్ రష్మిక

టాలీవుడ్ క్యూట్ కపుల్ విజయ్ దేవరకొండ –రష్మిక మందన్న వివాహంపై గత కొన్ని రోజులుగ వాడి వేడి చర్చ నడుస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రాజస్థాన్‌లోని ఉదయపూర్ ప్యాలెస్‌లో వీరి పెళ్లి జరగనుందని ప్రచారం జోరుగా సాగుతోంది. ఇటీవలే రష్మిక అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించిందన్న సమాచారం బయటకు రావడంతో ఈ రూమర్స్ మరింత వేగం పుంజుకున్నాయి. అయితే ఇప్పటి వరకు ఈ వార్తలపై ఇద్దరు నటుల తరపున ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ నేపథ్యంలో ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో రష్మిక తన వివాహ వార్తలపై మొదటిసారి స్పందించింది. రూమర్స్‌ను ఖండించలేనని, ప్రస్తుతం మాత్రం ఏ విషయాన్నీ ధ్రువీకరించలేనని చెప్పింది. తన పెళ్లి గురించి ఎప్పుడు మాట్లాడాలో, వివరాలు ఎప్పుడు షేర్ చేసుకోవాలో అనే విషయం తనకే తెలుసని, సరైన సమయానికి అందరితో పంచుకుంటానని రష్మిక స్పష్టం చేసింది. ఇప్పుడే ఏ వివరాలూ చెప్పలేనని రష్మిక చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విజయ్?రష్మికలు ఇప్పటి వరకు ఎంగేజ్మెంట్ ఫోటో కాని, అధికారిక అనౌన్స్‌మెంట్ చేయకపోవడంతో, ఇద్దరూ ప్రత్యేకంగా ఏదో ప్లాన్ చేస్తున్నారన్న చర్చ నడుస్తోంది. ఎప్పుడు అధికారిక సమాచారం వస్తుందోనని నెటిజన్స్ ఆసక్తిగా చూస్తున్నారు. గీత గోవిందంతో హిట్ కాంబినేషన్‌గా నిలిచిన విజయ్–రష్మిక, ఆ తర్వాత డియర్ కామ్రేడ్‌లో కూడా అదే కెమిస్ట్రీని కొనసాగించారు. ప్రస్తుతం రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో మరో సినిమాకు జోడీగా నటించనున్నట్టు వార్తలు వస్తున్నాయి., రీల్ లైఫ్ కపుల్‌గా ప్రారంభమైన వారి బంధం ఇప్పుడు రియల్ లైఫ్ వరకూ వెళ్తోందన్న ఊహాగానాలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. మరి దీనిపై ఎప్పుడు క్లారిటీ ఇస్తారనేది చూడాలి. ఇక రష్మిక కెరియర్ ఇప్పుడు ఫుల్ స్వింగ్‌లో ఉంది. తెలుగు, తమిళం, హిందీ భాషలలో సినిమాలు చేస్తూ సూపర్ హిట్స్ అందుకుంటుంది. నేషనల్ క్రష్ కాస్త ఇప్పుడు వరల్డ్ క్రష్‌గా మారుతుంది అంటూ ఆమె అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.



# చిత్రపరిశ్రమలో ఒడుదొడుకులు సహజం

## నటి రకుల్ ప్రీత్ సింగ్ వ్యాఖ్య

చిత్రపరిశ్రమలో ఒడుదొడుకులు సహజమని నటి రకుల్ ప్రీత్ సింగ్ అన్నారు. సినిమా అన్నాక విజయాలు, అపజయాలు..నష్టాలు, లాభాలు కూడా సహజమని అన్నారు. తన భర్త జాకీ భగ్నానీ దివాలా తీశారంటూ ఇటీవల వచ్చిన వార్తలపై ఆమె స్పందించారు. కంపెనీ మూసివేశారనే వార్తలను ఖండించారు. ఆ సమయంలో మీడియాలో వచ్చిన రూమర్స్ గురించి ప్రస్తావించారు. క్లిక్స్ కోసం ఏమైనా రాసే సంస్కృతికి అలవాటు పడ్డారు. వాస్తవానికి, ఆ వార్తలకు చాలా వ్యత్యాసం ఉంటుంది. నాకు నిజానిజాలు అన్నీ తెలుసు కాబట్టి నేను వాటిని పట్టించుకోలేదు. పరిశ్రమలో భాగమైనప్పుడు కొన్ని విషయాల గురించి మౌనంగా ఉండడమే మంచిది. సమయం వచ్చేవరకూ ప్రజలకు అసలు నిజమేమిటనేది తెలియదు. జాకీ భగ్నానీపై వార్తలు వచ్చినప్పుడు అతడు ఎన్ని సవాళ్లు ఎదుర్కొన్నాడో నేను దగ్గర నుంచి చూశాను. కంపెనీ మూసేశారని రాశారు. అతడు నిర్మాతగా వ్యవహరించిన మూడు సినిమాలు ఆదరణ సొంతం చేసుకోలేదన్నమాట వాస్తవమే. కానీ, కంపెనీ మూసివేయలేదు. ఆర్థికంగా చాలా నష్టపోయాం. ఇండస్ట్రీలోని ప్రతి నిర్మాతకు అలా జరుగుతుంది. ఒకనొక సమయంలో అమితాబ్‌బచ్చన్‌కు కూడా ఇలానే జరిగింది. ఎదుగుతున్న సమయంలో ఇదంతా ఒక దశ అని రకుల్ అన్నారు. బాలీవుడ్ నటులు అక్షయ్‌కుమార్ (ం÷ఖబరజా ఐబీపజీస), టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'బడే మియా.. ఛోటే మియా'. భారీ తారాగణంతో రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. దీంతో ఈ సినిమా నిర్మాత, రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీ దివాలా తీశారంటూ గతంలో వార్తలు వచ్చాయి.

# నేను సానుభూతి కోరుకోవడం లేదు

## రాజ్ నిడిమోరు మాజీ భార్య శ్యామాలి



తాను ఎవరి సానుభూతి కోసం పాకులాడటం లేదని దర్శకుడు రాజ్ నిడిమోరు మాజీ భార్య శ్యామాలి ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. తాను ఎవరికీ ఇంటర్వ్యూలు ఇవ్వనని పేర్కొన్నారు. తన నుంచి బ్రేకింగ్ న్యూస్‌లు, ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూలు ఆశించవద్దని అన్నారు. సమంత – రాజ్ నిడిమోరు వివాహం చేసుకున్న తర్వాత అందరూ తనపై జాలి చూపిస్తున్నారని.. కానీ, తాను ఏ విషయాన్ని పట్టించుకోవడం లేదన్నారు. నాపై ప్రేమాభిమానాలు చూపుతున్న అందరికీ కృతజ్ఞతలు. మీ అందరి ఆశీర్వాదాలు నాకు అందుతున్నాయి. కానీ, నేను ప్రస్తుతం ఎలాంటి విషయాల గురించి పట్టించుకునే పరిస్థితుల్లో లేను. ఎందుకంటే మా గురువు క్యాన్సర్ బారిన పడినట్లు ఇటీవల తెలిసింది. నేను ఆయన కోసం ప్రార్థిస్తున్నాను. నాకు ఎలాంటి పీఆర్ టీమ్ లేదు. నా సోషల్ మీడియా ఖాతాలను నేనే నిర్వహిస్తాను. నేను మా గురువు గురించి ఆలోచిస్తూ నిద్ర లేని రాత్రులు గడుపుతున్నా. ఆ కారణంగా మీ అందరికీ స్పందించలేను. నా బాధను అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. నా నుంచి ఎలాంటి బ్రేకింగ్ న్యూస్‌లు ఆశించకండి. మీడియా వారు నాపై సానుభూతి చూపాల్సిన అవసరం లేదు. అందరూ సంతోషంగా ఉండాలని నేనెప్పుడూ కోరుకుంటాను' అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

# ఇళయారాజాతో 50 లక్షలతో మైత్రీ



మైత్రీ మూవీ మేకర్స్ సినిమాలలో ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా పాటల వినియోగానికి సంబంధించి కొన్నిరోజులుగా వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వివాదం ఎట్టకేలకు పరిష్కారమైనట్లు తెలుస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ.. తమ సినిమాలైన 'డ్యూడ్' మరియు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రాలలో ఇళయరాజా పాటలను ఉపయోగించినందుకు గాను, ఆయనకు రూ.50 లక్షలు చెల్లించడానికి అంగీకరించినట్లు సమాచారం. ఈ చెల్లింపుతో ఆయా సినిమాల్లో ఇళయరాజా సంగీతాన్ని ఉపయోగించడానికి మైత్రీ మూవీస్ సంస్థకు అధికారిక హక్కులు లభించినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై మైత్రీ మూవీ మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

# బీసీ నాయకుడు పై దాడి హేయమైన చర్య



- బీసీ నాయకుడు సిబ్యాల విజయ భాస్కర్‌పై జరిగిన దాడి హేయమైన చర్య - వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి
- ప్రజల కోసం గళం విప్పే నాయకులపై దాడులు పిరికి పంద చర్య..మాజీ జడ్పీ వైస్ చైర్మన్ దేవానాథ్ రెడ్డి

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 04 :** అన్నమయ్య జిల్లా :-: : బీసీ నాయకుడు సిబ్యాల విజయ భాస్కర్‌పై దాడిహేయమైన చర్యనని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు విజయ భాస్కర్‌పై జరిగిన దాడిని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. రోజురోజుకు రాజకీయాల్లో అనాగరిక ధోరణులు పెరుగుతున్నాయని, ఇటువంటి నీచ సంస్కృతికి తెరలేపుతున్న వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందని ఆయన స్పష్టం చేశారు. ఏదైనా మాట్లాడితే టార్గెట్ చేయాలనే దురుద్దేశంతో బీసీ వర్గానికి చెందిన వారైనా మాజీ ఎంపీపీ అంపాబత్తిన రెడ్డయ్య ఇంటిపై దాడి, మల్లూరు రెడ్డి వరప్రసాద్‌పై దాడులు చేయడం అవివేకమని గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. తాజాగా విజయ భాస్కర్‌పై తీవ్రమైన దాడికి తెలుగుదేశం పార్టీ పూర్తి బాధ్యత వహించాలన్నారు. ప్రజల కోసం గళం విప్పే నాయకులపై దాడులు చేయడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. నిందితులను గుర్తించి 48 గంటల్లో అరెస్ట్ చేయకపోతే అది పోలీస్ వ్యవస్థకే మచ్చగా మిగిలిపోతుందని గడికోట శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ ఘటనపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సిన పరిస్థితి వస్తుందని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ ఘటనపై సిబ్యాల విజయ భాస్కర్ మాట్లాడుతూ మంత్రి రాంప్రసాద్ రెడ్డి అనుచరులే తనపై దాడి చేశారని వచ్చి రాగానే తన తల్లిని కొట్టబోయారని ఆమె రోధిస్తూ కాళ్లపై పడడంతో వదిలేసారని ఇంట్లో కూర్చొని ఉంటే తనపై సుమారు 20 మంది దాకా మూకుమ్మడి దాడి చేశారని కొట్టొద్దండని వాళ్ల కాళ్లు పట్టుకున్న వదల్లేదని సిబ్యాల విజయ భాస్కర్ పేర్కొన్నారు. మరో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దేవానాథ్ రెడ్డి ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడి హేయ- ంమైన చర్య అంటూ ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు తగవని దేవా నాథ్ రెడ్డి అన్నారు. సిబ్యాల విజయభాస్కర్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ప్రజా స్వామ్యంలో బావా స్వేచ్ఛ వాతావరణాన్ని హరింపచేసేలా టీడీపీ నేతలు వారి అనుచరులతో వైఎస్ఆర్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై వరుసగా దాడులు చేయడం హేయమైన చర్యగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దేవనాథరెడ్డి అభివర్ణించారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు సిబ్యాల విజయభాస్కర్ పై బుధవారం రాత్రి టీడీపీ నాయకులు మూకుమ్మడి దాడిని గురువారం ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య బద్ధంగా చేసే రాజకీయ వ్యాఖ్యలు, విమర్శలకు అదే రీతిలో సమాధానం చెప్పుకునే అవకాశముంటుందన్నారు. అధికారం ఉందన్న అహంకారంతో రాజకీయ ప్రత్యర్థులపై టీడీపీ నాయకులు దాడులు చేయించి భయానక వాతావరణం సృష్టించడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఆటవిక రాజ్యాన్ని తలపించేలా దాడులు చేయడం తగదని దేవానాథ్ రెడ్డి హితువు పలికారు..

# రైతులను నట్టేట ముంచేసిన కూటమి ప్రభుత్వం

- రైతులను నిలువునా దగా చేసిన ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది కూటమినే..
- వైసీపీ ని చూసి నేర్చుకోవాలని హితువు..
- పీలేరు నియోజకవర్గ సమాచార హక్కు చట్టం అధ్యక్షులు మద్దిరాళ్ళ మల్లికార్జున..

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 04 :** అన్నమయ్య జిల్లా :-: కూటమి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచేసి కాలయాపన చేస్తోందని కూటమి ప్రభుత్వంలో నిండున దగా పడిన వారిలో మొట్టమొదట రైతులేనని రైతులను నిలువునా దగా చేసిన ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది కూటమి ప్రభుత్వమేనని పీలేరు నియోజకవర్గ సమాచార హక్కు చట్టం అధ్యక్షులు మద్దిరాళ్ళ మల్లికార్జున ఆరోపించారు.



ఈ సందర్భంగా బుధవారం పీలేరులో ఆయన మాట్లాడుతూ వరి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని మండిపడ్డారు. దళారుల వ్యవస్థను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం అయిందన్నారు. వరి రైతులకు సకాలంలో యూరియా అందించటంలో చంద్రబాబు విఫలం అయ్యారని ఇప్పుడు పంట చేతికి వచ్చే సమయానికి కనీసం రైతులకు అందుబాటులో హార్వెస్ట్ మిషన్లు తీసుకురావటంలోను కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం అయిందని ఆయన ఆరోపించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో రైతులకు కనీసం టార్పల్ పట్టలు అందించలేని స్థితిలో చంద్రబాబు పాలన చేయటం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి రైతులకు ఉపయోగపడే ఆర్బీకే సెంటర్ లు ఏర్పాటు చేసి తడిచిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకు కొనుగోలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రైతుకు న్యాయం చేయలేక వ్యవసాయం దండగ అంటూ, బియ్యం తింటే క్యాన్సర్ వస్తుందంటూ, కల్లబొల్లి మాటలు చెబుతూ రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని మద్దిరాళ్ళ మల్లికార్జున మండిపడ్డారు..

# అయ్యప్ప మాల ధారణను స్వీకరించిన పెద్దిరెడ్డి సోదరులు



- అయ్యప్ప మాల ధారణను స్వీకరించిన పెద్దిరెడ్డి సోదరులు..రామచంద్రారెడ్డి, ద్వారకానాథ్ రెడ్డి

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 04 :** అన్నమయ్య జిల్లా :-: : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి, పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి గురువారం వేకువ జామున భారతదేశంలోనే శైవ క్షేత్రాల్లో ప్రసిద్ధి గాంచిన తిరుపతి శ్రీశ్రీశ్రీ కపిలేశ్వర స్వామి సన్నిధిలోని కపిలతీర్థం సన్నిధానంలో కపిలేశ్వర స్వామిని దర్శించుకుని ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య వేద పండితుల దివ్య హస్తాలతో అయ్యప్ప స్వామి వారి మాల ధారణ చేపట్టారు. మరో పక్క తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి సైతం శబరిమలై అయ్యప్ప స్వామి వారి ఆలయ నమూనా తో వెలసిన వారి సొంత అయ్యప్ప స్వామి వారి సన్నిధానమైన చిత్తూరు జిల్లా సదుంలోని కోటి మాలై ఆలయంలో వేకువ జామున స్వామివారి పుష్కరిణి లో స్నాన మాచరించి అయ్యప్ప స్వామివారిని దర్శించుకొని వేద మంత్రోచ్ఛారణ మధ్య ఆలయ వేద పండితుల దివ్య హస్తాలతో అయ్యప్ప స్వామి వారి మాల స్వీకరించారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా కఠోర ఉపవాస దీక్షతో, భక్తిశ్రద్ధలతో, నియమ నిష్ఠలతో 40 రోజుల పాటు అయ్యప్ప దీక్షలో కొనసాగనున్నారు. ఇక పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వగ్రామం లో వెలసిన కోటమలై అయ్యప్ప స్వామి వారిని దర్శించుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఏడాదికి రెండు పర్యాయాలు అయ్యప్పస్వామి వారి మాల ధారణ చేసే కోవ లోనే ఈ పారి కూడా అయ్యప్ప మాల ధారణ స్వీకరించామని పెద్దిరెడ్డి సోదరులు పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దిరెడ్డి సోదరులతో పాటు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కొండవీటి నాగభూషణం, సోమశేఖర్, మదనపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ జింక చలపతి, వైసీపీ ముఖ్య నాయకుడు సీపీ సుబ్బారెడ్డి, యువ నాయకుడు కొండవీటి నరేష్, అయ్యప్ప స్వామి వారి దీక్ష చేపట్టారు. నూక తోటి రాజేష్, కృష్ణమూర్తి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరిని మర్యాదపూర్వకంగా కలిశారు..

# తిరుమల లడ్డూ కల్తీ ఘటనపై వైయస్ జగన్ స్పందన

- దేవుడంటే భక్తి, భయం లేని చంద్రబాబు లడ్డూలో కల్తీ జరిగిందని మాట్లాడటం విడ్డూరం..

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 04 :** అన్నమయ్య జిల్లా :-: తిరుమల లడ్డూ కల్తీ ఘటనపై మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. అన్ని టెస్టులు పూర్తయ్యేకే నెయ్యి సరఫరా జరుగుతుందని ఆయన తెలిపారు. తమ హయాంలో 18 సార్లు, 2014-19లో చంద్రబాబు 15సార్లు నెయ్యి ట్యాంకర్లను వెనక్కి పంపామని గుర్తుచేశారు. తిరుమల లడ్డూ కల్తీ జరిగిందని చంద్రబాబు మాత్రమే దుష్ప్రచారం చేశారని ఆరోపించారు. దేవుడంటే భక్తి, భయం లేని చంద్రబాబు లడ్డూలో కల్తీ జరిగిందని మాట్లాడటం విడ్డూరమని విమర్శించారు. కల్తీ నెయ్యి ఆరోపణలు ఉ



న్న ట్యాంకర్లు ప్రసాదం పోటులోకి వెళ్లంటే వాటి ఆధారాలు చూపించాలని జగన్ డిమాండ్ చేశారు. టీటీడీ లోకి వెళ్లే ప్రతి ట్యాంకర్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే లోపలికి పంపిస్తారని, Nabl తర్వాత కూడా టీటీడీ ల్యాబ్‌లో టెస్టు కూడా పాస్ కావాలని వైయస్ జగన్ అన్నారు. Nabl ల్యాబ్, టీటీడీ ల్యాబ్ రిపోర్ట్ వచ్చిన తర్వాతే ట్యాంకర్ లోపలికి వెళ్తుందన్నారు. ఇది తిరుమలలో రొటీన్‌గా జరుతుందన్నారు. 2014-19 మధ్య కిలో నెయ్యిని రూ. 276 నుంచి రూ. 318 వరకు కొంటున్నారని, ఇంత తక్కువకు కొన్నారంటే అది కల్తీ నెయ్యేనానని వైయస్ జగన్ ప్రశ్నించారు. ఏ కంపెనీ అయినా సరే నిబంధనల ప్రకారం తనిఖీలు జరుగుతాయని తెలిపారు. టీడీపీ హయాంలో జరిగిన అవకతవకలకు బాధ్యులెవరని నిలదీశారు. ఒకరిని ఇరికించే ప్రయత్నంలో చాలా తప్పులు చేస్తున్నారని జగన్ మండిపడ్డారు.

# రైతు రత్న అవార్డు అందుకున్న గాజుల నారాయణస్వామి



**నేటి సాక్షి,నారాయణపేట డిసెంబర్ 4 :**నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రానికి చెందిన గాజుల నారాయణస్వామి అనే రైతుకు హైదరాబాదులో గురువారం ఏషియన్ పి జి పి ఆర్ ఆధ్వర్యంలో రైతు రత్న అవార్డును అందజేశారు. మట్టి సారా వృద్ధి సేంద్రియ సాంకేతికత నీటి వినియోగ సమర్వార్త రహిత ఆవిష్కరణలను విశేష ప్రతిభ కనబరిచిన నారాయణపేట జిల్లాలోని దన్వాడ మండల కేంద్రానికి చెందిన రైతు గాజుల నారాయణ స్వామికి అవార్డును దక్కించుకున్నారు. ధన్వాడ మండల కేంద్రానికి చెందిన రైతు గాజుల నారాయణస్వామి రైతు రత్న అవార్డును దక్కించుకోవడం పట్ల తన్వాడ మండలంలోని వివిధ గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీ పడమటి అంజన్నను దర్శించుకున్నమాజీ ఎమ్మెల్యే


**చిట్టెం రామన్న**



**నేటి సాక్షి, నారాయణపేట డిసెంబర్ 4 :** పడమటి అంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా గురువారం శ్రీ పడమటి ఆంజనేయస్వామి వారిని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి దర్శించడం జరిగినది. ఈ సందర్భంగా దేవాలయ ఈవో కవిత మరియు ఆలయ ధర్మకర్త ప్రాణేష్ ఆచారి పూజారులు రాఘవేంద్ర చారి అరవింద చారి మాజీ ఈవో రాఘవేందర్ వారిని ఘనంగా సన్మానించి ఆలయం లోపలికి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు అనంతరం వారిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిన్నా హనుమంతు బిఆర్ఎస్ పార్టీ నాయకులు జుట్ల శంకర్ నరసింహారెడ్డి శివారెడ్డి ఈశ్వర్ యాదవ్ సాగర్ వన్నెకారి రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీశ్రీశ్రీ కడప రాయుడు జాతర మహోత్సవాలు

**తరలి వచ్చిన భక్తులు...**



**నేటి సాక్షి,** :నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని గుడ్మకుల గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ కడప రాయుడు స్వామి వారి జాతర మహోత్సవాలు గురువారం కన్నుల వైభవంగా నిర్వహించారు. కడప రాయుడు ఉత్సవాల సందర్భంగా ధన్వాడ,, మరికల్ మక్తల్, ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్ద మద్దూర్ నర్వా వివిధ మండలాల్లోని వివిధ గ్రామాల భక్తులు భారీ సంఖ్యలో జాతర మహోత్సవాలకు హాజరయ్యారు. జాతర సందర్భంగా భక్తులు మొక్కుబడులను నేర్చుకున్నారు.

# ఏకగ్రీవంగా ధన్వాడ 1,వ వార్డు సభ్యురాలుగా ఎర్రగుంట్ల వనిత



**నేటి సాక్షి, నారాయణపేట, డిసెంబర్ 4 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ అప్పాజీ నగర్ 1.వ వార్డు సభ్యురాలిగా ఎర్రగుంట్ల వనిత విజయ్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్న మా వార్డు ప్రజలకు గురువారం హృదయపూర్వక ధన్యవాదాలు. తెలిపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
10
శుక్రవారం
5 డిసెంబర్ 2025

# రహదారి కనెక్టివిటీ పై పార్లమెంటులో ప్రశ్నించిన ఎంపీ

- రహదారి కనెక్టివిటీ సమస్యలపై పార్లమెంటులో ప్రశ్నించిన తిరుపతి ఎంపీ గురుమూర్తి

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చెన్నై, తిరుపతి యాక్సెస్ కంట్రోల్ హైవే ప్రాజెక్ట్ ప్యాకేజ్ 2కు సంబంధించిన ప్రజా ప్రయోజన అంశాలపై లోక్‌సభలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇచ్చింది. ఈ మార్గంలో గ్రామాలు, కాలనీలు, ప్రభుత్వ సంస్థలు, యాత్రికుల సౌకర్యం దృష్ట్యా అదనంగా ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, వెహికల్ అండర్‌పాస్‌లు, లైట్ వెహికల్ అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు వంటి కనెక్టివిటీ సౌకర్యాలు అవసరమని ఎంపీ గతంలోనే కేంద్ర రహదారుల శాఖ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో గురువారం పార్లమెంటులో ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర రహదారి రవాణా మంత్రి నితిన్ గడ్కరీ సమాధానం ఇస్తూ యాక్సెస్ కంట్రోల్డ్ హైవేలో ఇప్పటికే రెండు వైపులా సర్వీస్ రోడ్లు, కీలక ప్రాంతాల్లో అనేక వెహికల్ అండర్‌పాస్‌లు, లైట్ వెహికల్ అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు, వెహికల్ ఓవర్ పాస్‌లు, ఎంట్రీ, ఎగ్జిట్ ప్రణాళికలో భాగంగా అమలు జరుగుతున్నాయని తెలిపారు. అయితే జనసాంద్రత అధికంగా ఉన్న



ప్రాంతాల్లో ఇంకా మెరుగైన కనెక్టివిటీ కోసం ఎంపీ గురుమూర్తి సూచించిన కొన్ని అంశాలను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశీలించింది. ఇందులో భాగంగా తిరుపతి పరిధిలోని ఇందిరమ్మ కాలనీ సమీపంలోని టయోటా షోరూమ్, కొత్రమంగళం వద్ద అదనపు వాహన అండర్-పాస్ నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ కొత్త అండర్‌పాస్ సమీప గ్రామాల ప్రజల రాకపోకలకు ఎంతో తోడ్పడుతుంది. అయితే యాక్సెస్ కంట్రోల్ హైవేల భద్రతా ప్రమాణాల ప్రకారం ఎక్కువ ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు ఏర్పాటు చేయడం ప్రమాదకరమని, అది ట్రాఫిక్ వేగాన్ని నియంత్రిస్తుందని కేంద్రం స్పష్టం చేసింది. దీంతో తాజ్ హోటల్, కలెక్టర్ కార్యాలయం సమీపంలో కోరిన ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు సాంకేతికంగా సాధ్యం కాదని మంత్రి తెలిపారు. ఇప్పటికే సమీపంలో ఉన్న ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను వినియోగించుకోవచ్చని వివరించారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా తడుకు, వి.కె.ఆర్.పురం, నేతంకండ్రిగ, పుత్తూరు, అవిలాల, తూకివాకం, ఎలమండ్యం, మల్లవరం, తొండవాడ తదితర అనేక గ్రామాలకు కనెక్టివిటీ కల్పించే నిర్మాణాలు ఇప్పటికే ప్రణాళికలో ఉన్నాయని కేంద్రం తెలిపింది. తిరుపతి, రేణిగుంట, చెన్నై మార్గంలో ప్రయాణించే వాహనాలకు అవసరమైన అన్ని ప్రధాన ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలు కూడా ప్రస్తుతం ప్రతిపాదనల్లో ఉన్నయని ప్రభుత్వ సమాధానంలో పేర్కొన్నారు. స్థానిక ప్రజల అవసరాల మేరకు తిరుపతి ఎంపీ గురుమూర్తి ప్రస్తావించిన అంశాలను పరిశీలించి, సాధ్యమైన చోట్ల అదనపు సౌకర్యాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. భద్రతా నిబంధనలు అనుమతించని చోట్ల ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తూ ప్రాజెక్ట్‌ను వేగంగా పూర్తి చేస్తామని మంత్రి నితిన్ గడ్కరీ భరోసా ఇచ్చారు.

# మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా ..

### నివాళులర్పించిన పేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్....



**నేటి సాక్షి,నారాయణపేట డిసెంబర్ 4 :**మాజీ ముఖ్యమంత్రి, ప్రకాశవంతమైన ప్రజా జీవితానికి ప్రతీకగా నిలిచిన కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా నేడు జిల్లా పోలీసు కార్యాలయంలో, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. రోశయ్య రాజకీయాలలో దశాబ్దాల పాటు వివిధ కీలక బాధ్యతలు నిర్వహించి, ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకొని పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ కృషి చేసిన ప్రజా నాయకుడు అని అన్నారు. ఆయన నిర్వాహణా ప్రతిభ, సరళమైన జీవన విధానం ప్రజలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ హుల్ హక్, జిల్లా పోలీస్ శాఖాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జీసస్ వర్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** విశాఖపట్నం మురళి నగర్ లోని జీసస్ వర్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం కమిషనర్ ఆఫ్ పోలీస్ శంక భ్రాత భగ్ని ఐపిఎస్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు చిన్నప్పుడు నుండి మిషనరీ స్కూల్లో చదువుకున్నారని ,అలాగే వారి సతీమణి కూడా మిషనరీ స్కూల్లో చదువుకోవడం వలన క్రీస్తు గురించి కొంతవరకు తెలుసుకోవడం జరిగిందని అన్నారు. ఏసుక్రీస్తు మనందరికీ శాంతి సమాధానం ప్రేమ కలిగి ఉండాలని బోధించడమే కాకుండా చేసి చూపించారు. ఈ లోకంలో ప్రజలందరూ శాంతి సమాధానం ప్రేమతో ఉండినట్లయితే లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమే లేకుండా శాంతి సమాధానం తో ఈ సమాజం ఉంటుందని అన్నారు. అనంతరం డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ రూపొందించిన 2026 క్యాలెండర్ ని ఆవిష్కరించారు. బిషప్స్ దయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి రెవరెండ్ ఎం ఏ అనిల్ పాల్ బైబిల్ పటును చేశారు .అనంతరం ముఖ్య ప్రసంగీకులుగా విచ్చేసిన బిషప్స్ దయాసిస్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ క్రిస్మస్ వర్తమానాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ నీ పుట్టుక నా పుట్టుక యాదృచ్ఛిక మని అంటే అనుకోకుండా జరిగినదని అయితే క్రీస్తు యేసు పుట్టుక అటువంటిది కాదని ఆయన పుట్టక మునుపే కొన్ని వందల వేల సంవత్సరాల క్రితమే లేఖనాల్లో ఆయన ఎక్కడ పుడతాడు , ఎప్పుడు పుడతాడు ,ఆయనకి ఏమని పేరు పెడతారు, అనే టటువంటి విషయాలు చాలా స్పష్టంగా ముందే వ్రాయబడ్డాయని వాటన్నిటిని నెరవేర్చేందుకే దివి నుండి భూమి మీదికి దిగి వచ్చాడని అన్నారు ఈ కార్యక్రమం ఐజాక్ ఆధ్వర్యంలో పాస్టర్ బాబి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బిషప్ సుదర్శన్ రావు, రెవరెండ్ తేజ, రెవరెండ్ ఆశీర్వాదం, రెవరెండ్ రమణ, సోనీ ఐజాక్ తదితరులు పాల్గొన్నారు.

# మార్గశిర పౌర్ణమి విశేష పూజలు

### గాండ్లపల్లి అభయాంజనేయ స్వామి ఆలయంలో



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 4 :** చౌడేపల్లి మండలం దుర్గ సముద్రం పంచాయతీ గాండ్లపల్లిలో మార్గశిర పౌర్ణమి పురస్కరించుకొని అభయాంజనేయ స్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు ఉదయాన్నే స్వామివారికి విశేష అభిషేకము అలంకరణ గావించారు పౌర్ణమి సందర్భంగా చుట్టుపక్కల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు ఉభయ దారులు గిరినాథ్ ప్రకాష్ రమణల ఆధ్వర్యంలో భక్తులకు పవిత్ర తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

# ఎట్టకేలకు మదనపల్లి గ్లోబల్ ఆసుపత్రి సీజ్

### డీఎస్పీ మహేంద్ర

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 04 :**అన్నమయ్య జిల్లా :–: రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన మదనపల్లి కిడ్నీ రాకెట్ వ్యవహారం లో మరో అడుగు ముందుకేసింది. మదనపల్లి పట్టణ పరిధి పరిధిలోని ఎస్బిఐ కాలనీలో గల గ్లోబల్ ఆస్పత్రి కేంద్రంగా కిడ్నీ రాకెట్ వ్యవహారం గుట్టు రటైన విషయం తెలిసిందే. ఈ కిడ్నీ రాకెట్ కేసులో ఇప్పటికే మదనపల్లి పోలీసులు గత నెలలో ఎనిమిది మందిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. కాగా ఇప్పటి వరకు ఆసుపత్రిని సీజ్ చేయలేదన్న ఆరోపణల నేపథ్యంలో కోర్టు ఉత్తర్వుల మేరకు గురువారం ఉదయం మదనపల్లి ఎస్బిఐ కాలనీలోని గ్లోబల్ ఆస్పత్రిని మదనపల్లి డీఎస్పీ మహేంద్ర పర్యవేక్షణలో మెడికల్ సిబ్బంది ఆధ్వర్యంలో సీజ్ చేశారు. గత నెల 9న అన్నమయ్య జిల్లా మాజీ డీసీహెచ్ఎస్ డాక్టర్ ఆంజనేయులు, గ్లోబల్ ఆస్పత్రి కేంద్రంగా విశాఖపట్నం కు చెందిన ఓ బాధితురాలి కిడ్నీలను తొలగించి విక్రయించారన్నా అభియోగాలపై వైద్యులు ఆంజనేయులు అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఈ కేసులో విశాఖ కు చెందిన యమున అనే మహిళ కు చెందిన కిడ్నీలను తొలగించే క్రమంలో ఆమె మృత్యువాత పడింది. ఈ



ఘటనకు సంబంధించి వాళ్ల కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఎట్టకేలకు కిడ్నీ వ్యవహారాన్ని గుట్టురట్టు చేశారు. మదనపల్లె రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి, కేసులో కీలక పాత్ర పోషించిన ఏ వన్ ముద్దాయి డాక్టర్ ఆంజనేయులు తో పాటు కిడ్నీలు తొలగించడంలో సిద్ధహస్తుడైన బెంగళూరుకు చెందిన డాక్టర్ పార్థసారధి రెడ్డి, మదనపల్లి డయాలసిస్ కేంద్రం మేనేజర్ బాలరంగడు అలియాస్ బాలు, కదిరి డయాలసిస్ మేనేజర్ మెహరాజ్, అలాగే విశాఖకు చెందిన పెళ్లి పద్మ, కాకర్ల సత్య యమున ప్రియుడు సూరిబాబు, బెంగళూరు గోవాలకు చెందిన మరికొందరిపై కేసులు నమోదు చేసి, ఏడుగురిని అప్పట్లో అరెస్టు చేశారు. ఈ కేసులో కోర్టు ఉత్తర్వుల మేరకు సీన్ రీ కంస్ట్రక్షన్ చేశారు. సీన్ రీ కంస్ట్రక్షన్ చేసిన అనంతరం మెడికల్ అధికారుల ఆధ్వర్యంలో మదనపల్లి డీఎస్పీ పర్యవేక్షణలో గ్లోబల్ ఆస్పత్రిని రెవెన్యూ, కోర్టు సిబ్బంది సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మహేంద్ర వెంట రెండవ పట్టణ సీఐ రాజారెడ్డి, ఎస్ఐ రహీముల్లా, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# చిత్తూరు చారిత్రాత్మక నేపథ్యాన్ని వెలుగెత్తి చాటుతున్నా

- సీయం చంద్రబాబు సహకారంతో చిత్తూరు పార్లమెంటు సర్వతోముఖాభివృద్ధి కోసం పాటుపడుతున్నా
- ఏపీకి కేటాయించే పథకాల అమలుకు సంబంధించి వివరాలను రాబడుతున్నా..
- అమలయ్యే పథకాల సమాచారాన్ని అందించడంలో కేంద్రం మంత్రుల స్పందన అభినందనీయం
- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, చిత్తూరు ప్రగతి విషయంలో కేంద్రం అందిస్తున్న తోడ్పాటు హర్షణీయం
- చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు (ఢిల్లీ)-04-12-25 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో చిత్తూరు పార్లమెంటు సర్వతోముఖాభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నానని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు



తెలియజేశారు. ఎన్డీఏ సర్కార్ అందించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విషయంలో తాను ముందున్నట్లు చెప్పారాయన. చిత్తూరు చారిత్రాత్మక నేపథ్యాన్ని వెలుగెత్తి చాటి, సంస్కరణలను రాబట్టేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. శీతాకాల పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..,ఏపీకి కేటాయించే పథకాల అమలుకు సంబంధించిన వివరాలను రాబడుతున్నారు. అడిగిన సమాచారాన్ని తక్షణం అందించడంలో కేంద్రం మంత్రులు జవాబుదారీగా వ్యవహరించడం అభినందనీయమన్నారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి విషయంలో ఎన్డీఏ సర్కార్ అందిస్తున్న తోడ్పాటు , కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన వివరాలను లిఖిత పూర్వకంగా తమకు అందించడం హర్షించదగ్గ విషయమని ఆయన కొనియాడారు. 2024-2029 సంవత్సరాలకు "ఇనోవేషన్ అండ్ స్టార్టప్ పాలసీ (4.0)"ని ఎన్డీఏ సర్కార్ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ,. ఈ పాలసీ లక్ష్యం 20,000 కొత్త స్టార్టప్‌లను 1,00,000 ఉద్యోగాలను సృష్టించడమని తెలియజేశారు. భారత రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ రైల్వే రైషన్‌ల్లో అనేక కొత్త చర్యలు తీసుకుంటామని ప్రకటించిన విషయాన్ని ఆయన వెల్లడించారు. భారత రైల్వే నవంబర్ 2025లో 135.7 మిలియన్ టన్నుల ఫ్రైట్ లోడింగ్ నమోదు చేసిందని, ఇది గత సంవత్సరం ఇదే నెలతో పోలిస్తే 4.2% పెరుగుద అని వివరించారు. రెండు నుండి మూడు సంవత్సరాలలో 200 వందే భారత్ రైళ్లు, 100 అమృత్ భారత్ రైళ్లు, 50 నమో భారత్ రాపిడ్ రైల్ సర్వీసులను ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తోందన్నారు. ట్రాక్ పునరుద్ధరణ, సిగ్నలింగ్ అప్‌గ్రేడ్‌లు , టెలికాం మెరుగుదలలతో సహా భద్రత అంశాలకు సంబంధించి ₹1,16,514 కోట్ల బడ్జెట్ కేంద్ర ప్రభుత్వం కేటాయించినట్లు తానడిగిన లిఖిత పూర్వక ప్రశ్నలకు సమాధానాలిచ్చినట్లు తెలిపారాయన. డిజిటల్ ఇండియా పథకం,భారత్ నెట్ ప్రాజెక్ట్, ప్రధాన మంత్రి వీ గ్రామ్ యోజన పథకాల కింద పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ విస్తరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు.

# బాలికల రక్షణ, భద్రత పై అవగాహన కల్పించిన షీ టీమ్




**నేటి సాక్షి, నారాయణపేట, డిసెంబర్ 4 :** నారాయణపేట: జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలోలి గురువారం షీ టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా భద్రత, బాలికల రక్షణ, వేధింపుల నివారణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు, మహిళలు, బాలికలపై జరిగే వేధింపులు, ఈవ్‌టీజింగ్, సోషల్ మీడియాలో వేదింపులు, అసభ్య ప్రవర్తనలు వంటి ఘటనలను అరికట్టేందుకు షీ టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు చేనప్ప, జ్యోతి లు మాట్లాడుతూ... మహిళలు అపద సమయంలో 100/112, 181 మహిళా హెల్ప్‌లైన్ నెంబర్‌లను విద్యార్థులు గుర్తుంచుకోవాలని సూచించారు. పాఠశాల నుండి ఇంటికి వెళ్లే మార్గంలో ఏదైనా అనుమానాస్పద వ్యక్తులు, వేధింపులు ఎదురైతే వెంటనే షీ టీమ్‌కు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు తెలిపారు. సైబర్ వేధింపులపై బాధపడుతున్న బాలికలు తమ ఫిర్యాదులను పోలీసులకు తెలియజేయాలని, అన్ని రకాల ఫిర్యాదులను గోప్యంగా స్వీకరిస్తామని భరోసా కల్పించారు. సోషల్ మీడియాలో తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్టులు అంగీకరించకూడదని, వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు. బాలికల భద్రత కోసం నారాయణపేట పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది. మీలో ధైర్యం, అవగాహన పెంపు మా ప్రధాన లక్ష్యం. ఏ సమస్య అయినా వెంటనే సెల్ 8712670398 కి షి టీమ్ పోలీసులకు తెలియజేయండి అని చెప్పారు. కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు, కవిత, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
5 డిసెంబర్ 2025


# భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి

- డిసెంబర్ 20 ,21 తేదీల్లో విజయవాడలో జరిగే భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి
- బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** భారతీయ అంబేద్కర్ సేన బాస్ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా ఈనెల 20,21 వ తేదీన విజయవాడ కేంద్రంగా జరిగే బాస్ రాష్ట్ర మహాసభలకు బాస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం పీలేరులో స్థానిక బాస్ కార్యాలయం నందు బాస్ నాయకులు గుండ్లూరు రవీంద్ర అధ్యక్షతన జరిగిన బాస్ ముఖ్య నాయకుల సమావేశానికి బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈనెల 20, 21 తేదీల్లో విజయవాడలో జరుగు రాష్ట్ర మహాసభల విషయంపై బాస్ నాయకులతో చర్చించారు. అనంతరం పాలకుంట శ్రీనివాసులు పాత్రికేయులతో మాట్లాడుతూలి అంబేద్కర్ మహానీయుడు స్వప్నించిన కుల నిర్మూలన- స్టేట్ సోషలిజం సాధించడానికి , బౌద్ధ సాంస్కృతిక జీవనం- రాజ్యాధికారం లక్ష్యంగా 2012 డిసెంబర్ 20 తేదీన భారతీయ అంబేద్కర్ సేన ఆవిర్భవించిందని, దేశానికి జాతీయ గీతాన్ని అందించిన మదనపల్లిలో పురుడు పోసుకున్న భారతీయ అంబేద్కర్ సేన ఆనాటి నుంచి నేటి వరకు అంచెలంచలుగా ఎదిగి పలు రాష్ట్రాల్లో విస్తరించి తన పదమూడేళ్ల ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసి 14 వసంతంలోకి అడిగిడుతున్న సందర్భంగా బాస్ ఉద్యమ శ్రేణులకు,శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేసి , బాస్ భవిష్యత్ పోరాటాలకు ఇంతకు మునుపు అందించిన సహకారం అందించాలని వీరు కోరారు. బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ఆదేశాల మేరకు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు, జాతీయ అంబేద్కర్ బ్యాంకు, భూమిలేని నిరుపేదలకు సాగుభూమి పంపిణీ చేయాలని, మూడు సెంట్లు ఇంటి స్థలం- పది లక్షల నిర్మాణ సాయం, సబ్ ప్లాన్ నిధులను సక్రమంగా వినియోగించాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ వేగవంతం చెయ్యాలని, బ్యాక్ లాక్ పోస్టులను భర్తీ చేయాలని, వివిధ కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని, బౌద్ధ విహారాలు అను అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి డిసెంబర్ 20వ తేదీ వరకు బాస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించి అవగాహన కల్పించాలని బాస్ శ్రేణులకు వీరు పిలుపునిచ్చారు. డిసెంబర్ 20, 21వ తేదీల్లో విజయవాడలో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర మహాసభలు నిర్వహించడం జరుగుతుందని కావున బాస్ ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పాలకుంట శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు ఎర్రబల్లి మల్లికార్జున, గుండ్లూరు రవీంద్ర, దప్పేపల్లి ఆనంద్ కుమార్,పల్లె పోగు హరినాథ్, జనార్ధన్, రాజేంద్ర నాయక్, సురేష్ నాయక్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# కలియుగ వైకుంఠ నాథుడి దర్శనానికి ఆంక్షలేందుకు !



- 22 యేళ్లుగా ఆంక్షలు లేనిది కూటమి ప్రభుత్వంలోనే ఎందుకలా..
- కూటమి ప్రభుత్వ నేతల వైఖరేంటి..
- ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 04 :** అన్నమయ్య జిల్లా :-: తిరుమల మహా పాదయాత్రకు ఆంక్షలు పెట్టడం పై ఆకేపాటి అమరనాథ్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ నేతలు ఇలా వ్యవహరించడం చాలా బాధాకరమన్నారు. గత 22 యేళ్లుగా ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న వందలాది మంది భక్తులతో అన్నమయ్య నడిచిన మార్గం ద్వారా తిరుమల శ్రీ కలియుగ వైకుంఠ నాథుడు శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం ఆనాటి నుండి ఈనాటి వరకు ఆనవాయితీగా వస్తోందని కానీ కూటమి ప్రభుత్వం వెంకటేశ్వర స్వామి వారి భక్తుల మీద ఎందుకు కక్ష కట్టిందో అర్థం కావడం లేదని రాజంపేట శాసన సభ్యులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి ఆరోపించారు.

**22 యేళ్లుగా ఆంక్షలు లేనిది ఇప్పుడు**

**ఎందుకో మరి..**

గడిచిన 22 యేళ్లుగా అన్నమయ్య నడియాడిన ప్రాంతంలో పాదయాత్ర చేస్తూనే ఉన్నాం. అప్పటి నుండి ఆంక్షలు లేనిది ఏ ప్రభుత్వము పెట్టనిది ఈసారి ఎందుకో కూటమి ప్రభుత్వం అడ్డుపడుతోందని ఆకేపాటి అమరనాథ్ రెడ్డి విమర్శించారు. ఒకసారి పాదయాత్ర చేసే సమయంలో నడవలేక అడవిలోనే రాత్రంతా ఉండిపోయామని ఆయన గుర్తు చేశారు. అప్పుడు ఏమీ చేయలేని మృగాలు ఇప్పుడేమి చేస్తాయని ఆకేపాటి ప్రశ్నించారు. అటవీ శాఖ అధికారులు చెబుతున్న మాటలు విడ్డూరంగా ఉన్నాయని ఆకేపాటి మండిపడ్డారు..

**ఒకసారి తుఫానులో పాదయాత్ర చేసాం.**

**అప్పుడు కుంటల్లో నీళ్లు లేవా..**

అప్పటి జనసేన రాష్ట్ర అధ్యక్షుడు ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి, ప్రస్తుత అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తిరుమల పాదయాత్ర గురించి కూడా చెప్పడం జరిగిందన్నారు. అన్నమయ్య నడియాడిన కాలిబాటలో అటవీ, పోలీసు శాఖ ఉన్నతాధికారుల ఆంక్షలతో భక్తుల నమ్మకాన్ని ఓమ్ము చేసి మనోభావాలు దెబ్బ తింటాయని అకేపాటి ఆవేదన వ్యక్తం చేశారు.

**ఆ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి దర్శన భాగ్యం కల్పించినప్పుడే..**

అన్నమయ్య కలియాడిన మార్గంలో కాలిబాటలో పాదయాత్ర నిర్వహించిఆ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటానని అమర్ నాథ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గురువారం రాజంపేట మండల పరిధిలోని ఆకేపాడు గ్రామంలోని అకేపాటి ఎస్టేట్ లో గురువారం వైసీపీ జిల్లా అధ్యక్షులు, స్థానిక శాసనసభ్యులు అకేపాటి అమర్ నాథ్ రెడ్డి ఆయన సోదరుడు ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి తో కలసి 23వ తిరుమల మహా పాదయాత్ర పై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకేపాటి మాట్లాడుతూ అన్నమయ్య నడియాడిన కాలిబాటలో వన్య మృగాలు ఉన్నాయని ఎవ్వరు అన్నమయ్య కాలిబాటలో పాదయాత్ర చేయరాదని ఈ కూటమి ప్రభుత్వం ఆంక్షలు విధించడం చాలా బాధాకరమన్నారు. 22 సంవత్సరాల నుంచి వేల మంది భక్తులతో అన్నమయ్య నడియాడిన మార్గం ద్వారా కాలిబాటన పాదయాత్రగా వెళ్లి ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం భక్తుల అపార నమ్మకమన్నారు. అటవీశాఖ, పోలీసు ఉన్నతాధికారులు అన్నమయ్య కాలిబాటలో ఆంక్షలు విధించి భక్తుల నమ్మకాలను ఓమ్ము చేసి భక్తుల మనోభావాలు దెబ్బతీశాయన్నారు. ప్రభుత్వ ఆంక్షలను గౌరవిస్తూ 23వ తిరుమల మహా పాదయాత్రలో భాగంగా శుక్రవారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించి తిరుమల మహాపాదయాత్రకు వెళ్లే భక్తులతో ఎకశిల నగరం ఒంటిమిట్టకు పాదయాత్రగా వెళ్లి సీతమ్మ సమేత శ్రీ కోదండరామ స్వామి దర్శించుకుంటామన్నారు. ఆ వెంకటేశ్వర స్వామి దర్శన భాగ్యం కల్పించినప్పుడు మాత్రమే అన్నమయ్య నడియాడిన కాలిబాటలో పాదయాత్రగా వెళ్లి ఆ కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ మహావిష్ణువు స్వరూపమైన వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటానన్నారు..

# ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం వెర్రి తలలు వేస్తోంది..

- ఒకరి జీవితాన్ని నాశనం చేస్తున్నామన్న గిల్టీ కూడా కూటమి ప్రభుత్వ నేతలకు లేదా..!
- మంత్రి సంధ్యారాణి పిఏ సతీష్ తప్పు చేసిన శిక్షేది..
- తప్పు చేసిన వాడిని బొక్కలో వేయాలా వద్దా.. వైయస్ జగన్



**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 04 :** అన్నమయ్య జిల్లా :-: చంద్రబాబు బెయిల్ కండీషన్స్‌ను ఉల్లంఘిస్తున్నారని ఆయన అవినీతిపై ఫిర్యాదు చేసిన అధికారులను బెదిరిస్తున్నారంటూ వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు. వైయస్ జగన్ గురువారం తాడేపల్లి లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇప్పటి వరకు ఉద్యోగులకు ఐదు డీఏలు ఇవ్వాల్సి ఉండగా ఒక్కటి మాత్రమే ఇస్తున్నారని డీఏ అరియర్స్ రిటైర్మెంట్ తర్వాత ఇస్తామనటం చంద్రబాబు ప్రభుత్వానికి మాత్రమే చెల్లిందన్నారు. చరిత్రలో ఎన్నడు లేని విధంగా జీవోలు ఇవ్వటంతో ఉద్యోగ సంఘాల అభ్యంత రాలతో ఉపసంహరించుకు న్నారని జగన్ పేర్కొన్నారు. ఎన్నికల్లో మెరుగైన పీఆర్ సీ అన్నారు. ఇంత వరకు పీఆర్ సీ చైర్మన్ ను కూడా నామినేట్ చేయలేదు. మెరుగైన పీఆర్ సీ ఒక బూటకమని జగన్ తేల్చి పడేశారు. ఐఆర్ లేదు. పీఆర్సీ లేదు. ఓపీఎస్ కూడా లేదు. పీఆర్ సీ బకాయిలు, పెండింగ్ డీఏలు, ఇతర రూపాల్లో ఉద్యోగులకు 35 వేల కోట్లు బకాయిలు పడ్డారని గత ప్రభుత్వ హయాంలో ఆప్కాస్ ద్వారా ఒకటవ తేదీనే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకున్నామని ఆలయాలల్లో లేబర్ కాంట్రాక్టులు కూడా చంద్రబాబు బందువులు ఇచ్చుకున్నారని వైయస్ జగన్ ధ్వజమెత్తారు. గెస్ట్ లెక్చరర్స్ కు 8 నెలలుగా జీతాలు లేవని విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ముందుకు వెళ్తున్నామని విశాఖ ఉక్కు. ఆంధ్రుల హక్కు అని గత ప్రభుత్వ హయాంలో ప్లాంట్ ప్రైవేటీకరణ చేయవద్దని తీర్మానం చేసి పంపామని ప్లాంట్ మైన్స్ ఇవ్వమని కేంద్రాన్ని కోరామని ఎన్నికల ముందు విశాఖ ఉక్కుపై ఒకలా అధికారాన్ని చేపట్టాక ఇప్పుడు మరోలా చంద్రబాబు మాట్లాడుతున్నారని వైయస్ జగన్ విమర్శించారు. చంద్రబాబు మాటలు చూస్తే సినిమాల్లో చూసే విలన్ పాత్రకు నిదర్శనమని ఎన్నికల ముందు వీర డైలాగులు చెప్పాడని ఇవాళ ప్రశ్నిస్తే పనిచేయకుండా జీతాలు ఇవ్వాలా అంటున్నాడని మరి గట్టిగా వారిని భయపెడుతూ తమాషాలు చేయొద్దు. పీడీ యాక్ట్ పెట్టి లోపల వేస్తామని బెదిరిస్తున్నారు. వాళ్ళ బెల్ట్ షాపుల్లో నకిలీ మధ్యాన్ని ఉంచి అమ్ముతున్నారు. తంబళ్లపల్లి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన జయచంద్రారెడ్డి ఆద్వర్యంలోనే ఆయన కనుసన్నలోనే నకిలీ మద్యం తయారీ వ్యవహారమంతా నడిచిందని జగన్ ఆరోపించారు. కుటీర పరిశ్రమల తరహాలో కల్తీ మద్యం ఫ్యాక్టరీలు మొదలుపెట్టారు. వీళ్ల రెడ్ బుక్ పాలనలో వీళ్ళు కాక ఎవరికైనా నడిపే ధైర్యం ఉందా అంటూ జగన్ ప్రశ్నించారు. ఇంత నడిపి పాత్రధారి సూత్రధారి తంబళ్లపల్లి టీడీపీ నేత దాసరపల్లి జయచంద్రారెడ్డిని వదిలిపెట్టి మా పార్టీ నేత జోగి రమేష్ కు ఎటువంటి సంబంధం లేకున్నా ఆయనపై నేరాన్ని మోపి అరెస్ట్ చేశారు. ఇంత చేసిన దీనికంత కారణమైన దాసరపల్లి జయచంద్రారెడ్డి అండ్ కో ఇంత వరకు అరెస్ట్ కాలేదు. ఈయనను ఎక్కడ దాచి పెట్టారన్నది ఇంతవరకు తెలియటం లేదు. ఈ కల్తీ నకిలీ మద్యం తయారీ అంత మొత్తం వీళ్ల కనుసన్నల్లోనే జరిగింది. అన్నీ వీళ్లే చేస్తూ తప్పుడు సాక్ష్యాలు, వాంగ్మూలాలతో మా మాజీ మంత్రి జోగి రమేష్ ను అరెస్ట్ చేశారు. ఘటనకు కారణం టీడీపీ గ్రూపు తగాదాలే కారణమని సాక్షాత్తు ఎస్పీ కూడా చెప్పారు. చనిపోయిన వాళ్ళు టీడీపీ వాళ్ళు. చేసింది కూడా టీడీపీ వాళ్ళే. మా పార్టీ నేతలకు ఏం సంబంధం. ఆ ఎస్పీ ఇష్యూపై ఒక ట్వీట్ కూడా చేశారు. ఆధి పత్య పోరులో ఇద్దరు టీడీపీ నేతలు మృతి అని వాళ్ళ పేపర్స్ లో కూడా వచ్చింది. అసలు న్యాయం ఎక్కడుంది. ఇలాంటివి చేస్తేనే నక్సలిజం పుడుతుంది. ఎన్నికల సమయంలో రిగ్గింగ్ ను అడ్డుకున్నందుకు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని జైల్లో పెట్టారు. విశాఖలో మా పార్టీ విద్యార్థి నేత కొండారెడ్డి ఇలాంటి దొంగ కేసులు పెట్టి అరెస్ట్ చేశారు. విద్యార్థి అని కూడా చూడకుండా గంజాయి కేసు పెట్టారు. టిఫిన్ చేసేందుకు వెళ్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న సీసీ ఫుటేజ్ ఉంది. ఈ కేసులో డబ్బులు పట్టుకున్నామని చూపించారు. ఆ డబ్బులు ఎప్పటివో చెప్పాలని పిటిషన్ వేయటంతో మిగతా డబ్బులో కలిపేశారు. ఆ డబ్బులు పరిశీలిస్తే అవి ఒక ప్రైవేట్ కాలేజీ డబ్బులని తెలిసిపోతాయని భయపడ్డారు. అనేక మంది మా పార్టీ నేతలను అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేశారు. పోసాని కృష్ణ మురళి, కొమ్మినేని శ్రీనివాసరావు వంటి వారిని కూడా అరెస్ట్ చేశారు. సాలూరులో మంత్రి సంధ్యారాణి పీఏ సతీష్ వేధించాడని మండల ఆఫీస్ లో పనిచేసే ఒక మహిళ ఉద్యోగి కేసు పెట్టేందుకు వెళ్తే తీసుకోలేదు. అసభ్య పదజాలంతో వేధించినా కనీసం కేసు కూడా నమోదు చేయలేదు. అలాంటి వారిని ఏం చేయాలి. బొక్కలో వేయాలి కదా' అని మాజీ సీఎం జగన్ ప్రశ్నించారు.

# గంగమ్మ ఆలయంలో చండీ హెూమం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 4 :**శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో గురువారం చండీ హెూమాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ఆధ్వర్యంలో వేద పండితులచే ఆలయంలోని అమ్మవారి సన్నిధానంలో గల ఉత్సవ విగ్రహం ముందు చండీ హెూమాన్ని ఘనంగా నిర్వహించారు ఆలయ అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు

# బండి లక్ష్మయ్య కర్మ క్రియలకు హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని

**బండి లక్ష్మయ్య చిత్రపటానికి పుష్పాంజలు కట్టించి నివాళులర్పించారు.**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) పాకాల :** పాకాల మండలం మద్దినాయనపల్లి పంచాయతీ, కొత్తవడ్డేపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు బండి భాస్కర్ తండ్రి బండి లక్ష్మయ్య కర్మ క్రియలకు హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానిక కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలతో కలిసి బండి లక్ష్మయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా దత్తాత్రేయ స్వామి జయంతి ఉత్సవాలు



**నేటి సాక్షి (జిన్నారం) :** బొల్లారం మున్సిపల్ పరిధిలో దత్తాత్రేయ జయంతి వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.స్థానిక దత్తాత్రేయ ఆలయంలో జరిగిన జయంతి వేడుకల్లో మున్సిపల్ యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దత్తాత్రేయ స్వామి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో కలిసి ప్రవీణ్ రెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నదాన వితరణ చేశారు.ఈ వేడుకల్లో పాల్గొన్న నాయకులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెంటారెడ్డి, శ్రీను, సత్తయ్య, ఉత్సవ నిర్వాహకులు, అర్చకులు, భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# కొత్త బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు..

## ప్రతిపాదన సమర్పించిన కమిటీ సభ్యులు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతిలోని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి. రాయలు, గురువారం న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్లోని తన చాంబర్లో కేంద్ర రైల్వే మంత్ శ్రీ అశ్విని వైష్ణవ్ను కలిసి, తిరుపతిలో ప్రధాన కార్యాలయంతో కొత్త బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు ప్రతిపాదనను సమర్పించి ప్రారంభించారు. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయాన మంత్రి కె. రామ్ మోహన్ నాయుడు, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు ఆయా కమిటీ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. ఈ బృందం నేతృత్వం వహించిన నరసరావుపేట ఎంపీ, టిడిపి పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్ శ్రీ లావు కృష్ణ దేవరాయులు నేతృత్వంలో చర్చలు జరిగాయి.

# గ్రామాల్లో మొబైల్ నెట్ వర్క్ సమస్య పరిష్కరించాలి.

## కేంద్ర మంత్రికి వినతి పత్రం ఇచ్చిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నేటి సాక్షి నంద్యాల 04:** నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం పరిధిలోని ప్యాపిలి, బేతంచెర్ల, డోన్ మండలాల్లో వేలాది కుటుంబాలు తీవ్రమైన మొబైల్ నెట్వర్క్ సమస్యలు ఎదుర్కొంటున్నాయని, ఈ సమస్య కు పరిష్కారం చూపాలని కోరుతూ గురువారం న్యూ ఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కు ఆయన కార్యాలయలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. ప్యాపిలి, భేతంచెర్ల, డోన్ మండలాల్లోని వేలాది కుటుంబాలు తీవ్రమైన మొబైల్ నెట్ వర్క్ సమస్యను ఎదుర్కొంటున్నారని, మా ప్రజల సమస్యలు పరిష్కరించాలని కేంద్ర మంత్రి దృష్టికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తీసుకెళ్లారు. ఎంపీ శబరి విన్నపాన్ని కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆమె చెప్పారు.

# భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం ..

## నేల ఆరోగ్యానికి అవసరం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** పుత్తూరు డివిజన్ పరిధిలోని రామచంద్రాపురం మండలంలోజిల్లా వనరుల కేంద్రం తిరుపతి వారి ఆధ్వర్యంలో భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా వరలకేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ భూసార పరీక్ష ,భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం ద్వారా రైతులకు సాగు ఖర్చు తగ్గడమే కాక నేను ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని తద్వారా ఆహార భద్రత మరియు ఆరోగ్య భద్రత పొందపచ్చని తెలియచేశారు రామచంద్రాపురం మండల వ్యవసాయ అధికారి మమత మాట్లాడుతూ రైతులకు తప్పక భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగానే పంటలకు ఎరువులను వాడుకోవాలని అది పర్యావరణానికి మేలు చేయడమే కాక నేల ఆరోగ్యమును కూడా కాపాడుతుంది తెలియజేశారు ఖరీఫ్ 2025 లో రైతులు తమ పొలాల్లోని మట్టిని రైతు సేవా కేంద్రాల ద్వారా భూసార పరీక్షకు పంపిన వారందరూ తమకు సంబంధించిన రైతు సేవా కేంద్రాల నుండి తమ యొక్క భూసార పరీక్ష ఫలితాల కార్డులను తప్పక తీసుకొని వాటి ఆధారంగానే ఎరువులను ఎరువుల వాడకం మరియు యాజమాన్య పద్ధతులను చేపట్టాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వరలకేంద్రం తిరుపతికి చెందిన వ్యవసాయ అధికారులు, సిబ్బంది , రామచంద్రపురం మండల రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీలో అరటి రైతులను తక్షణమే ఆదుకోవాలి

- **పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి కేంద్ర పెద్దలకు విజ్ఞప్తి..**
- **ఏపీలో అరటి కిలో ధర 50 పైసలు..!**
- **50 పైసలకు బిస్కెట్, అగ్గి పెట్టి కూడా రాని పరిస్థితి..**

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 04 :** అన్నమయ్య జిల్లా :-: పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వైయస్ఆర్సీపీ ఎంపీ మిథున్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రంలో రైతన్నల పరిస్థితి పై ప్రస్తావించారు. ఏపీలో రైతన్నలు పండించిన ఏ ఒక్క పంటకు సరైన గిట్టుబాటు ధరలు లేక ఆత్మహత్యే శరణ్యమంటూ దిక్కు తోచని స్థితిలో సాయం కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది. గత వైసీపీ పాలనలో రైతులలో పండించిన పంటలకు వైయస్ జగన్ గిట్టుబాటు ధరలు కల్పించారు. ధరలు లేకపోయినా ప్రభుత్వమే కొని వాళ్లను ఆదుకున్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అందరి పరిస్థితి దిక్కుతో స్థితిలో పడింది. గురువారం పార్లమెంటు సమావేశాల్లో మిథున్ రెడ్డి ప్రస్తావిస్తూ ఏపీలో అరటి పంట రైతన్నలు సంక్షోభంలో పడ్డారు. ఆ అరటి రైతులను తక్షణమే ఆదుకోవాలని మిథున్రెడ్డి కేంద్రాన్ని కోరారు. లోక్సభ జీరో అవర్లో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ గత ప్రభుత్వ పాలనలో 'టన్ను 25 వేల రూపాయల ఉండే అరటి ఇప్పుడు కిలో 50 పైసలకు ధర పడిపోయింది. 50 పైసలకు ఒక బిస్కెట్ ఒక అగ్గిపెట్ట కూడా రాని పరిస్థితి. అలాంటిది అరటి కోత ధర కూడా కనీసం రైతుకు దక్కడం లేదు. గత వైయస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో ఉచిత పంటల భీమా, ఇన్పుట్ సబ్సిడీ అందిస్తూ అరటిని ఇతర రాష్ట్రాలకు తరలించేందుకు ప్రత్యేక రైళ్లలో రైతులలో పండించిన అరటిని ఇతర రాష్ట్రాలకు తరలించేందుకు ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అరటి పంటలో పూర్తిగా నీచ్చస్థితికి చేరుకున్న రైతన్నల పట్ల ప్రత్యేక చొరవ తీసుకొని తక్షణమే రైతులకు ఉచితంగా పంటల బీమా ఇవ్వాలి. ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలి. అరటి పండ్ల సరఫరాకు ఎక్కువ రైళ్లను ఏర్పాటు చేయాలి. అరటి రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించాలి. నా నియోజకవర్గంలోని కోడూరు అరటి పంటకు కేంద్రంగా ఉంది. కేంద్ర బృందాలు ఈ ప్రాంతాన్ని సందర్శించి



రైతుల కష్టాలను స్వయంగా చూడాలి. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి పేర్కొన్నారు..

# నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్, 2025 కు మద్దతు

- **నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్, 2025 కు మద్దతు తెలుపుతూ లోక్ సభలో మాట్లాడిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) ఢిల్లీ -డిసెంబర్04 :** మాన్య స్పీకర్ సర్, నేను నేడు, మన గౌరవనీయ ప్రధాని, నరేంద్ర మోదీ జీ, మరియు మన గౌరవనీయ ఆర్థిక మంత్రి, నిర్మలా సీతారామన్ జీ ప్రవేశపెట్టిన హెల్త్ సెక్యూరిటీ సే నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్, 2025 గురించి మాట్లాడటానికి సంతోషిస్తున్నాను.మొదటగా, మోదీ ప్రభుత్వం మరోసారి జాతీయ విధాన నిర్ణయంలో ప్రజారోగ్యం, ఆర్థిక సంయమనం, మరియు జాతీయ భద్రతను కేంద్రంగా ఉంచినందుకు నేను అభినం దిస్తున్నాను. ఈ బిల్ కేవలం ఆర్థిక సంస్కరణ మాత్రమే కాదు - ఇది మన పౌరుల ఆరోగ్యాన్ని కాపాడటానికి మరియు మన దేశం యొక్క భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడానికి ఒక నైతిక నిబద్ధత.తంబాకు, పాన్ మసాలా, గుట్కా మరియు ఇలాంటి హానికరమైన ఉత్పత్తుల యొక్క విధ్వంసక సామాజిక మరియు ఆరోగ్య ప్రభావంతో భారతదేశం సంవత్సరాలుగా పోరాడుతోంది. మన ఆరోగ్య వ్యవస్థపై ఆర్థిక భారం అనూహ్యంగా ఉంది. ఎండీఏ ప్రభుత్వం ఈ సవాలును ముందుగానే గుర్తించి, అనేక నిరోధక చర్యలను అమలు చేసింది. ఇప్పుడు, జీఎస్టీ పరిహార సెస్ను ఉపసంహరించుకోవడంతో, ప్రభుత్వం హెల్త్ సెక్యూరిటీ సే నేషనల్ సెక్యూరిటీ సెస్ను విధించాలని ముందుచూపుతో నిర్ణయం తీసుకుంది, ఇది నిర్ధారిస్తుంది:

### పాప పరిశ్రమల నుండి ఆదాయం కొనసాగింపు,

ప్రజారోగ్య పరిరక్షణ, జాతీయ భద్రతా మౌలిక సదు-పాయాలకు ఆర్థిక స్థిరత్వం, మరియు హానికరమైన వినియోగానికి వ్యతిరేకంగా బలమైన నిరోధకం.ఈ చర్య బలమైన పాలన, దీర్ఘకాలిక ఆలోచన మరియు దేశాన్ని రాజకీయాల కంటే ఎక్కువగా ఉంచే నిర్ణయాలు తీసుకునే ధైర్యాన్ని ప్రతిబింబిస్తుంది.

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ప్రశంసలు

మాన్య స్పీకర్ సర్, కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యొక్క నిర్మాణాత్మక మరియు అభివృద్ధి-ఆధారిత విధానాన్ని నేను అభినందించాలి.

గౌరవనీయ ముఖ్యమంత్రి నాయకత్వంలో, ఆంధ్రప్రదేశ్ అనేక రంగాలలో సంస్కరణలు చేపట్టింది: ప్రజారోగ్యం,
- రాబడి సమీకరణ, అక్రేజ్ తంబాకు వ్యాపారానికి వ్యతిరేకంగా చట్టాన్ని అమలు చేయడం, చిత్తూరుతో సహా జిల్లా వైద్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం. కేంద్రంలో మోదీ ప్రభుత్వం మరియు రాష్ట్రంలో ఆంధ్ర ప్రభుత్వం మధ్య సమన్వయం ఈ బిల్కు ఆచరణాత్మక బలాన్ని ఇస్తుంది.



### బిల్ యొక్క ప్రయోజనాలు

బలమైన ప్రజారోగ్య ప్రభావం పాన్ మసాలా మరియు తంబాకుపై అధిక పన్నులు వినియోగాన్ని నిరుత్సాహపరుస్తాయి.ఈ ఉత్పత్తుల వల్ల కలిగే వ్యాధుల చికిత్సకు భారతదేశం వేలాది కోట్లు ఖర్చు చేస్తుందిబీ ఈ సెస్ ఆ ఖర్చును భరిస్తుంది.

### నిర్దేశిత వనరుల సమీకరణ

నిధులు ఆరోగ్య భద్రతా కార్యక్రమాలు, ఆస్పత్రులు, వ్యాధి నిఘా, మరియు అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలకు మద్దతు ఇస్తాయి. సాధారణ పన్ను చెల్లింపుదారులకు భారం కలిగించకుండా జాతీయ భద్రతా బడ్జెట్లను బలోపేతం చేస్తుంది.జీఎస్టీ పరిహార సెస్ ముగింపు తర్వాత కొనసాగింపు పరిహార సెస్ ముగిసిన తర్వాత కేంద్రానికి ఆదాయ లోపం లేకుండా చూస్తుంది.

### తయారీ ప్రక్రియలపై దృష్టి

యంత్రాలు మరియు ప్రక్రియల ఆధారంగా సెస్ విధించడం అండర్-రెపోర్టింగ్, ఉత్పత్తి ఎగింపు మరియు పన్ను లెకేజీని నిరోధిస్తుంది.బలమైన నిరోధక ప్రభావం
- పాప పరిశ్రమలు ఖరీదైనవి, ముఖ్యంగా యువత, మహిళలు మరియు తక్కువ-ఆదాయ సమూహాలలో వినియోగాన్ని తగ్గిస్తాయి.

### ప్రతికూలతలు & ఆందోళనలు

అనుసరణ భారం చిన్న తయారీదారులు యంత్ర-ఆధారిత పన్నులను నివేదించడంలో ఇబ్బంది పడవచ్చు. వారికి మద్దతు, శిక్షణ మరియు డిజిటల్ అనుసరణ సాధనాలు అవసరం కావచ్చు. అక్రేజ్ వ్యాపారం పెరగడం
అధిక పన్నులు కొన్నిసార్లు డిమాండ్ను అక్రేజ్ లేదా అనియంత్రిత మార్కెట్ల వైపుకు నెట్టవచ్చు. కఠినమైన అమలు అవసరం.

### చిన్న యూనిట్లపై ప్రభావం

ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో, చిన్న పాన్ మసాలా యూనిట్లు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొనవచ్చు. ప్రభుత్వం పునరావాసం లేదా ప్రోత్సాహక పథకాలను అందించవలసి ఉంటుంది.

### ముందున్న సమస్యలు & సవాళ్లు

1. రాష్ట్ర స్థాయిలో అమలు
రాష్ట్రాలు తయారీ యూనిట్లు, ప్యాకేజింగ్ యూనిట్లు మరియు రిటైల్ ఛానెల్ల పర్యవేక్షణను బలోపేతం చేయాలి. 2. స్పష్టమైన వినియోగ విధానం అవసరం
పౌరులు ఆరోగ్యం కోసం ఎంత సెస్ ఉపయోగించబడుతుందో మరియు జాతీయ భద్రత కోసం ఎంత ఉపయోగించబడుతుందో తెలుసుకోవాలి. ఎక్కువ పారదర్శకత నమ్మకాన్ని పెంచుతుంది. 3. సాంకేతిక పరిజ్ఞానం ఏకీకరణ బ్లాక్చెయిన్-ఆధారిత ట్రాకింగ్ మరియు మెషిన్-మ్యాపింగ్ పన్ను ఎగింపును నిరోధించడానికి చేర్చాలి. 4. ప్రజా అవగాహన తంబాకు మరియు పాన్ మసాలా ప్రమాదాలపై సామాజిక ప్రచారాలతో పన్ను విధింపు ఉత్తమంగా పనిచేస్తుంది. నా వైపు నుండి కొన్ని సూచనలు "నేషనల్ హెల్త్ సెక్యూరిటీ ఫండ్" సృష్టించండి ఈ సెస్ నుండి వచ్చే ఆదాయాన్ని ఆరోగ్య భద్రత కోసం ఖచ్చితంగా ఉపయోగించే పారదర్శక నిధి. అధిక భారం ఉన్న జిల్లాల్లో ఆరోగ్య కార్యక్రమాలకు సబ్సిడీ చిత్తూరు వంటి పెద్ద యువ జనాభా ఉన్న జిల్లాలకు వ్యసన వ్యతిరేక కార్యక్రమాలలో ప్రాధాన్యత ఇవ్వాలి.

### చిన్న తయారీదారులకు మద్దతు

పరిచయం చేయండి: అనుసరణ సహాయ విండో,
- స్థానిక భాషలలో డిజిటల్ రిపోర్టింగ్ వ్యవస్థలు, ప్రత్యామ్నాయ పరిశ్రమలకు మారడానికి నైపుణ్య-అభివృద్ధి మద్దతు.అక్రేజ్ వ్యాపారాన్ని ఎదుర్కొనండి బలోపేతం చేయండి: కస్టమ్స్ నిఘా, తయారీ తనిఖీలు, హోం మంత్రిత్వ శాఖ క్రంద రాష్ట్ర-స్థాయి అమలు యూనిట్లు.నేషనల్ యూత్ యాంటీ-అడిక్షన్ మిషన్ను ప్రారంభించండి

### మాన్య స్పీకర్ సర్,

ఈ బిల్ ఆరోగ్యకరమైన, సురక్షితమైన, బలమైన భారతదేశాన్ని సృష్టించడానికి మోదీ ప్రభుత్వం యొక్క బలమైన సంకల్పాన్ని సూచిస్తుంది. ఆదాయ విధానం కేవలం ఆర్థిక ప్రయోజనాల ద్వారా కాకుండా, పెద్ద జాతీయ ప్రయోజనం ద్వారా నిర్దేశించబడుతుందని ఇది సందేశాన్ని పంపుతుంది.కేంద్ర-రాష్ట్ర భాగస్వామ్యంతో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ వంటి చురుకైన రాష్ట్రాలతో, ఈ బిల్ ప్రజారోగ్యం మరియు జాతీయ భద్రతపై పరివర్తనాత్మక ప్రభావాన్ని చూపుతుందని నేను గట్టిగా నమ్ముతున్నాను.హెల్త్ సెక్యూరిటీ సే నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్, 2025ని పూర్తి ఏకాభిప్రాయం మరియు సామూహిక బాధ్యతతో ఆమోదించాలని నేను ఈ సభను కోర్కొంటున్నాను.జై హింద్! జై ఆంధ్రప్రదేశ్! జై చిత్తూర్! నినాదాలు చేశారు ఎంపి

# సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలి

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. రమేష్ బాబు..

**నేటి సాక్షి జూపాడుబంగ్లా 04 :** జూపాడుబంగ్లా మండల పరిధిలోని అన్ని శాఖలలో పనిచేసే అధికారులు ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదని ఉదయం 10 గంటలకు రావలసిన అధికారులు 12 గంటలైన ఆఫీసులో కుర్చీలు ఖాళీలుగా ఉన్నాయని పీజిఆర్ఎస్ లో కూడా అధికారులు డుమ్మా కొడుతున్నారని ఈ విషయంపై విచారణ చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్ బాబు డిమాండ్ చేశారు. గురువారం తాసిల్దార్ చంద్రశేఖర్ నాయకులు అధికారుల సమయపాలన పాటించడం లేదని కోరుతూ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని కోరుతున్న కార్యాలయాలకు సమయ పాలనతో పాటించాలని చెబుతున్న కూడా అధికారులు మాత్రం స్పందించడంలో విఫలం చెందరన్నారు.. చాలా శాఖల్లో అధికారులు 12 గంటలైనా హాజరు కావడంలేదని కార్యాలయాలు ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తున్నాయని,,ఈ విధానం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా సచివాలయ ఉద్యోగులు,టీచర్లు సమయపాలన పాటించడం లేదన్నారు.. నేషనల్ సీడ్



ఫారం, కేసి కెనాల్ అధికారులతో పాటు చాలా డిపార్ట్మెంట్లో హాజరు కావడంలేదని కావున ఈ విషయంపై విచారణ చేయాలని ఎవరైనా సమయపాలన పాటించకపోతే చర్యలు తీసుకోవాలని వారు కోరారు.. నిర్లక్ష్యం చేస్తే అధికారి కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మక్బూల్ బాషా,మండల నాయకులు రాజు,పుల్లయ్య, దేవరాజు,సలీమ్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు..

# హోమ్ గార్డుల సేవలు ప్రజా భద్రతకు పునాది

- జగిత్యాల జిల్లా కేంద్రంలో హోమ్ గార్డ్ రైజింగ్ డే వేడుకలు
- విపత్తుల నుంచి శాంతిభద్రతల వరకు అంకితభావంతో సేవలు
- హోమ్ గార్డుల నిబద్ధత ప్రశంసనీయం: ఎస్పీ అశోక్ కుమార్

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :**జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం ప్రాంగణంలో గురువారం హోమ్ గార్డ్ రైజింగ్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు మొక్కలు నాటిన ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడారు. ప్రజాభద్రత, ట్రాఫిక్ నియంత్రణ, విపత్తు ప్రతిస్పందన, కమ్యూనిటీ పోలీసింగ్, శాంతిభద్రతల నిర్వహణ వంటి కీలక రంగాల్లో హోమ్ గార్డులు చూపుతున్న నిబద్ధత అపూర్వమని ఆయన పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ముందు వం-ుసలో నిలిచి పనిచేయడం, ప్రతి డ్యూటీని బాధ్యతగా నిర్వహించడం హోమ్ గార్డుల గుర్తింపని ఆయన అభిప్రాయపడ్డారు.




### జిల్లాకు గర్వకారణమైన సేవాస్ఫూర్తి

హోమ్ గార్డ్ సిబ్బంది క్రమశిక్షణ, సమయపాలన, సేవాస్ఫూర్తి పోలీస్ శాఖను మరింత బలోపేతం చేస్తున్నాయని ఎస్పీ అన్నారు. విపత్తుల సమయంలో సహాయక చర్యలు, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, క్రైమ్ ప్రివెన్షన్ వంటి రంగాల్లో హోమ్ గార్డులు చేస్తున్న సేవలు ప్రజా భద్రతకు పునాది వంటివని పేర్కొన్నారు. సమాజ భద్రతకు అవిభాజ్య భాగాలుగా ఉన్న హోమ్ గార్డులను ప్రభుత్వం మరింత ప్రోత్సహిస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శేషాద్రి రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, సైదులు, వేణు, రిజర్వ్ ఎస్.ఐలు, హోమ్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# వెటర్నరీ యూనివర్సిటీలో క్రిస్మస్ వేడుకలపై ఉద్రిక్తత



- మత ప్రచారం చేయవద్దని భజరంగ్ దళ్-బీజేపీ వినతి
- యూనివర్సిటీ డీన్ శ్రీనివాస్‌ను కలిసి లేఖ ఇచ్చిన నాయకులు
- కార్యక్రమం కేక్ కటింగ్‌కు మాత్రమే పరిమితి

**నేటి సాక్షి - కోరుట్ల( రాధారపు నర్సయ్య ) :** కోరుట్లలోని వెటర్నరీయూనివర్సిటీలో జరుగుతున్న క్రిస్మస్ వేడుకలను.. మత ప్రచారం చేయకూడదన్న అభ్యంతరాలతో భజరంగ్ దళ్, బీజేపీ నాయకులు కళాశాల డీన్ శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భజరంగ్ దళ్‌కు చెందిన కల్లెడ రోహిత్ మాట్లాడుతూ..ఎలాంటి మత బోధన, మత ప్రచారం, మత కార్యక్రమం విద్యాసంస్థల్లో అనుమతించబడదు. విద్యార్థులపై మత ప్రభావం చూపే కార్యక్రమాలు జరగకూడదని స్పష్టం చేశారు.

### 'క్రిస్మస్' కార్యక్రమంపై పరిమితులు

బీజేపీ మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్ మాట్లాడుతూ.. యూనివర్సిటీలో ఏదైనా మత ప్రచారం జరిగితే మేము ముట్టడి చేయడానికైనా సిద్ధమేనని హెచ్చరించారు. ఈ విషయంపై స్పందించిన డీన్ శ్రీనివాస్, యూనివర్సిటీలో ఎలాంటి మత ప్రచారం జరగబోదని హామీ ఇచ్చారు. అయితే పెద్దఎత్తున క్రిస్మస్ వేడుకలకు సిద్ధమైన నేపథ్యంలో, భజరంగ్ దళ్–బీజేపీ నాయకుల సూచనలతో కార్యక్ర మాన్ని కేవలం కేక్ కటింగ్‌కు మాత్రమే పరిమితం చేసినట్లు తెలిపారు. నాయకులు దీనికి స్పందించి శ్రీనివాస్‌రావు గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కల్లెడ రోహిత్, వనతడుపుల కళ్యాణ్, రాగి రాజు, గాజుల విఘ్నేష్, మాడవేణి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలపై మూడవ రాండమైజేషన్ పూర్తి

- పారదర్శక, నిష్పక్షపాత ఎన్నికల కోసం కీలక చర్య : కలెక్టర్ సత్యప్రసాద్
- అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తున్నామని స్పష్టం

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడవ రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ గురువారం జిల్లా జనరల్ అబ్జర్వర్ రమేష్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ..ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎటువంటి అనుమానాలకు తావులేకుండా సాగాలనే ఉద్దేశంతో ఈ రాండమైజేషన్ జరుగుతుందని వివరించారు.



### ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

జగిత్యాల జిల్లాలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలను ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తున్నామని కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. పోలింగ్ సిబ్బంది నియామకం నుంచి లాజిస్టిక్స్ వరకూ ప్రతి అంశాన్ని ప్రత్యేక పర్యవేక్షణలో పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులు రఘువరన్, మదన్మోహన్, రేవంత్ తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎలాంటి అనుమతులు లేకున్నా అక్రమంగా క్వారీ




- తంబళ్లపల్లి టీడీపీ బహిష్కృత నేత దాసరపల్లి జయచంద్రారెడ్డి బావమర్ది మంత్రి గిరిధర్ రెడ్డి పై కేసు నమోదు..
- ఎలాంటి అనుమతులు లేకున్నా అక్రమంగా క్వారీ నడుపుతున్నారనే ఆరోపణలు..
- ఇప్పటికే వీరిపై నకిలీ మద్యం తయారీ కేసు..

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 04 :** అన్నమయ్య జిల్లా :-: స్థానిక నియోజకవర్గ పరిధిలోని ములకలచెరువు మండల కేంద్రమైన పాత ములకలచెరువు కు చెందిన మంత్రి గిరిధర్ రెడ్డి పై మదనపల్లి కోర్టు ఆదేశాల మేరకు బి. కొత్తకోట పోలీసులు కేసు నమోదు చేశారు. ఈయన తంబళ్లపల్లి టీడీపీ బహిష్కృత నేత దాసరపల్లి జయచంద్రారెడ్డికి స్వయాన భావవుతారు. ఈయన చెల్లి కల్పనా రెడ్డి ని దాసరపల్లి జయ చంద్రారెడ్డి వివాహం చేసుకున్నారు. ఇద్దరూ కూడాను నకిలీ మద్యం తయారీ కేసులో నిందితులుగా ఉన్నారు. నకిలీ మద్యం కేసు వెలుగులోకి రాగానే బావా, బామర్ది ఇద్దరు దేశం విడిచి పారిపోయారు. ఇక విషయానికొస్తే దాసరపల్లి జయచంద్రారెడ్డి బామర్ది అయిన మంత్రి గిరిధర్ రెడ్డి బి. కొత్తకోట మండల కేంద్రమైన తుమ్మణం గుట్ట వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా క్వారీ నడుపుతున్నారనే ఆరోపణలపై మదనపల్లి కోర్టులో మైన్స్ %ఏ% జియాలజీ అసిస్టెంట్ డైరెక్టర్ డి.వి.రంగాకుమార్ పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు విచారణ చేపట్టి అనుమతులు లేకున్నా క్వారీ నడుపుతున్నారని విచారణలో వెల్లడి కాడంతో ఎట్టకేలకు మదనపల్లి కోర్టు తీర్పునిస్తూ ఆయనపై తక్షణమే కేసు నమోదు చేపట్టాలని బి. కొత్తకోట పోలీసులకు ఆదేశించారు. కోర్టు కు వెల్లడించిన ఆరోపణల మేరకు ఎన్ హెచ్ 42 జాతీయ రహదారి కి అతి సమీపంలో తుమ్మణం గుట్ట వద్ద ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 111 లో అక్రమంగా క్వారీ నడుపుతున్నారు. ఈ క్వారీ నడపడానికి ఎలాంటి అనుమతులు లేకున్నా రాజకీయ పలుకుబడితో వ్యాపారం మొదలెట్టారు. అయితే ఇంతలోనే అక్రమ నకిలీ మద్యం తయారీ కేసు ఇరు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. ములకలచెరువులో నకిలీ మద్యం తయారీ ప్లాంట్ గుట్టు రట్టయింది. ఈ కేసులో అక్రమ క్వారీ యజమాని మంత్రి గిరిధర్ రెడ్డి పై అభియోగాలు నిజం కావడంతో %ూ%18 నిందితుడిగా చేర్చారు. ఈ నకిలీ మద్యం తయారీ ఇంకా కొలికిరాకనే మదనపల్లి కోర్టు ఆదేశాల మేరకు మంత్రి గిరిధర్ రెడ్డి పై మరో కేసు నమోదైంది. ఇప్పటికే మైన్స్ అధికారులు క్వారీని సీజ్ చేశారు. మంత్రి గిరిధర్ రెడ్డి పై కేసు నమోదు చేసిన ఆయన దేశంలో లేరు. దేశం విడిచి పారిపోయారు. నకిలీ మద్యం తయారీ కేసులో ఈయన బావ దాసరపల్లి జయ చంద్రారెడ్డి, మంత్రి గిరిధర్ రెడ్డి లపై కేసు ఇదివరకే నమోదైంది. అంతలోనే క్వారీ వ్యవహారంలో కేసు నమోదవ్వడంతో తంబళ్లపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది..

# ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషి...

### దేవాలయాల పునర్నిర్మాణానికి నిధులు

### ఏడు దేవాలయాలకు రూ.8.40 కోట్లు మంజూరు



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా (పర్చూరు) :** పర్చూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషి సిఫార్సుతో రాష్ట్ర ప్రభుత్వం ఏడు దేవాలయాల పునర్మాణానికి రూ. 8.40 కోట్ల సిజిఎఫ్ నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ సి జి ఎఫ్ నిధులు (కామన్ గుడ్ ఫండ్)మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవ,కృషితో ఆలయాల పునర్నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. దీంతో పర్చూరు నియోజకవర్గంలో పలు ఆలయాలు పూర్వవైభవం సంతరించుకొనున్నాయి. పర్చూరులోని వేణుగోపాలస్వామి ఆలయానికి రూ. 1.75 కోట్లు ,భీమేశ్వరాలయానికి రూ. 1.50 కోట్లు, దేవరపల్లి లోని వేణుగోపాలస్వామి ఆలయానికి రూ. 1.00 కోట్లు, గర్నెపూడి లోని విగ్నేశ్వర,విశ్వేశ్వర ఆలయాలకు రూ. 1.00 కోట్లు, అనంతవరంలోని వేణుగోపాలస్వామి ఆలయం రూ. 1.05 కోట్లు , సురవరపుపల్లి లోని చెన్నకేశవ దేవాలయానికి రూ. 1.05 కోట్లు, సంతరావూరు లోని శ్రీరామలింగేశ్వర ఆలయానికి రూ. 1.05 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులకు 33% మ్యాచింగ్ గ్రాండ్స్ తో ఆలయాల పునర్నిర్మాణం చేపట్టనున్నారు. పర్చూరులో ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికి ఎమ్మెల్యే ఏలూరి కృషి అభినందనీయమని ప్రజలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన పలు పురాతన దేవాలయాలు ఇప్పుడు పునరుద్ధరణ వైపు అడుగులు వేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణ రెడ్డిలకు నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే ఏలూరి కృతజ్ఞతలు తెలిపారు.

# నోడల్ అధికారులు సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వర్తించాలి

### జగిత్యాల అదనపు కలెక్టర్ రాజగౌడ్



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు నోడల్ అధికారులు పూర్తి అవగాహనతో, సమన్వయంతో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్ ఆదేశించారు. గురువారం ఐడీసీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకుడు జి. రమేష్తో కలిసి జిల్లా నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో ఏ చిన్న లోపాలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రతి విభాగం పరస్పరం సమన్వయం చేసుకుంటూ బాధ్యతాయ-ుతంగా వ్యవహరించాలని సూచించారు.మొదటి విడత ఎన్నికలు జరగనున్న ఏడు మండలాల ఎంపిడివోలను ప్రత్యేకంగా ఆదేశించిన అదనపు కలెక్టర్.. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు, భద్రతతో సహా అన్ని ఏర్పాట్లు పక్కా చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో వేగవంతమైన నిర్ణయాలు, పారదర్శకత, జవాబుదారితనం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిపివో రఘువరన్, జిల్లా నోడల్ అధికారులు, ఎంపిడివోలు మరియు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# యువ అభ్యర్థుల నామినేషన్ కు ముందున్న యువనాయకుడు



**నేటి సాక్షి చెన్నూరు టౌన్:** జైపూర్ మండలం యువత రాజకీయాల్లోకి రావాలనే లక్ష్యంతో ప్రకటించిన పథకానికి మంచి స్పందన లభిస్తోందాని చెన్నూర్ అసెంబ్లీ ఇండియన్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియాజు-ద్దీన్ ఇచ్చిన మాటను నిలబెట్టు కుంటూ ఇప్పటికే కొంతమంది యువ అభ్యర్థుల నామినేషన్ డిపాజిట్ రుసుములను స్వయంగా చెల్లించారు మండలం వ్యాప్తంగా సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్‌గా పోటీ చేయాలనుకున్న 18–35 సంవత్సరాల మధ్య ఉన్న SC/ST/BC జనరల్ యువ అభ్యర్థులు ముందుకు రావడంతో వారి ఆర్థిక భారాన్ని తగ్గించి రాజకీయాల్లోకి రావడానికి ప్రోత్సాహకంగా అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఆయన ఈ చర్య చేపట్టారు ఇలియాజుద్దీన్ ఇప్పటికే కొన్ని గ్రామాల యువ అభ్యర్థులకు సర్పంచ్ పోస్టుకు ₹1,000 / ₹2,000, వార్డ్ మెంబర్ పోస్టుకు ₹250 / ₹500 నామినేషన్ ఫీజులను వ్యక్తిగతంగా చెల్లించారు యువతకు సర్పంచ్‌గా గెలవడం ద్వారా ప్రజలకు ప్రత్యక్ష సేవ చేసే పెద్ద అవకాశం మాత్రమే కాదు ప్రభుత్వం అందించే నెల జీతం ₹7,500 కూడా లభిస్తుంది అని ఆయన ప్రత్యేకంగా తెలియజేశారు దీంతో గ్రామ స్థాయిలో నాయకత్వం వహించాలని అనుకునే యువతలో మరింత ఆసక్తి పెరుగుతోంది జైపూర్ మండలం అభివృద్ధికి యువ శక్తి అత్యవసరం నేను ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాను. నామినేషన్ రుసుము కారణంగా యువత వెనుకకు తగ్గకూడదు. ఇప్పటివరకూ కొందరి ఫీజులు చెల్లించాను ఇంకా వచ్చే యువతను కూడా నేను పూర్తిగా ప్రోత్సహిస్తాను" అని మొహమ్మద్ ఇలియాజుద్దీన్ తెలిపారు యువ అభ్యర్థుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లు నామినేషన్ ఫీజులు వివరాల కోసం అభ్యర్థులు కింద పేర్కొన్న నంబర్లను సంప్రదించవచ్చు: 99126 92863, 98484 61734, 89789 90517 అని పేర్కొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ప్రజా నిర్ణయంతోనే పట్టణ మాస్టర్ ప్లాన్ చేపట్టాలి

**భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు,మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్**



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి :** ప్రజా వ్యతిరేకతతో కాకుండా, ప్రజా నిర్ణయంతోనే పక్కన నూతన మాస్టర్ ప్లాన్ చేపట్టాలని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు,మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. నూతన మాస్టర్ ప్లాన్ విధానంపై మరో నెలరోజుల పాటు గడువు పెంచడంతోపాటు ప్రజలకు అవగాహన సదస్సులు కల్పించాలని పురపాలక సంఘ కమిషనర్ రఘునాథ్ రెడ్డికి వినతి పత్రంను తన వ్యక్తుల ద్వారా గురువారం అందజేయించారు. పట్టణభివృద్ధి ప్రణాళిక విభాగం ద్వారా డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్, నూతన రోడ్ల ఏర్పాటు, రహదారుల విస్తరణ జోన్ల విధానంపై ఆశాస్త్రీయంగా, లోపా భూయి- ఽష్టంగా ప్రణాళిక సిద్ధం చేయడం సరైన విధానం కాదని, భవిష్యత్తులో బాపట్ల ప్రాంత ప్రజలకు నిర్మాణ అనుమతులు పై అసౌకర్యం కలగకుండా ప్రణాళిక బద్ధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నం సతీష్ అధికారులకు వివరించారు. బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారి నూతన డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ పరిశీలించిన తర్వాత బాపట్ల ప్రాంతంలో చిన్న,మధ్య తరగతికి చెందిన 2,3,లేదా నాలుగు సెంట్లు ఎన్నో తరాలుగా నివాసం ఉంటూ జీవనం సాగించు వారికి, నూతనంగా నిర్మాణాలు చేపట్టుటకు అనుమతులు లభించే విధంగా లేదన్నారు. ప్రస్తుతం ఉన్న రహదారులకు వినియోగం కాకుండా పక్కనే నూతన రహదారులు ప్రతిపదన చేయడం అనాలోచిత చర్య అని, అవసరానికి మించి ప్రస్తుత రహదారుల విస్తరణ ప్రతిపాదనలు చేయడం సహేతుకంగా లేదన్నారు. పట్టణ అభివృద్ధి ప్రణాళిక జోన్ల ఏర్పాటు తాకరారుగా ఉన్నదని సరైన ప్రతిపదిక కనిపించలేదని వివరించారు. ప్రస్తుతం ప్రకటించిన డ్రాఫ్ట్ ఆమోదం పొందితే ఈ ప్రాంత ప్రజలు తీవ్రంగా నష్టపోతారని, ప్రజలకు మరింత అవగాహన కల్పించి ప్రజల నిర్ణయం మేరకే నూతన డ్రాఫ్ట్ తయారు చేయాలన్నారు. ప్రధానంగా మాస్టర్ ప్లాన్ అభ్యంతర సేకరణ గడువు మరో 30 రోజులు పొడిగించి అన్ని వార్డులలో గ్రామ,వార్డు సచివాలయాలలో అవగాహన కల్పించే విధంగా మున్సిపల్ కమిషనర్,పట్టణ ప్రణాళిక అధికారి వారి నేతృత్వంలో గ్రామసభలు నిర్వహించాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ రఘునాథరెడ్డి ఉన్నతాధికారులతో చర్చించి గడువు పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో పౌర్ణమి గరుడ సేవ

**భక్తులతో కళకళలాడిన దేవాలయ ప్రాంగణం**



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** పౌర్ణమి ప్రత్యేక ఉత్సవాలు కోరుట్ల పట్టణంలోని పురాతన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన గరుడ సేవ అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య శోభాయమానంగా జరిగింది. ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయానికి తరలివచ్చి స్వామివారి ప్రత్యేక దర్శనం, అభిషేకం, అర్చనలు, గరుడ ఆలంకరణ దార్శనిక సేవలను స్వీకరించారు. ప్రాంతీయ అర్చకులు, దేవాలయ కమిటీ సభ్యులు కలిసి పౌర్ణమి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ భక్తులకు అన్ని సౌకర్యాలను అందించారు. భక్తుల రద్దీ – ప్రత్యేక ఏర్పాట్లు సాయంత్రం శోభాయాత్రలో స్వామివారి గరుడ వాహన సేవ పట్టణవాసులను అలరించింది. వీధులంతా దీపాలంకరణతో రమ్యంగా మెరిసిపోయాయి. భక్తుల రద్దీ దృష్ట్యా క్యూలైన్‌లు, తాగునీటి ఏర్పాట్లు, పార్కింగ్ సౌకర్యాలను దేవాలయ సంఘం, పట్టణ పంచాయతీ సంయుక్తంగా సమన్వయం చేసాయి. ప్రతి పౌర్ణమి నాడు ఇక్కడ నిర్వహించే గరుడ సేవ కోరుట్ల ప్రాంతం మొత్తానికి ప్రత్యేక ఆధ్యాత్మిక వాతావరణాన్ని తీసుకువస్తుందని భక్తులు వ్యాఖ్యానించారు.

# మదనపల్లి డివిజన్లోని 11 మండలాల్లో భూ రీ సర్వే..

**సబ్ కలెక్టర్ - చల్లా కళ్యాణి**



**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 04 :** అన్నమయ్య జిల్లా :-: మదనపల్లి డివిజన్ లోని 11 మండలాల్లో మూడు విడతలుగా భూ రీ సర్వే కొనసాగుతుందని సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి తెలిపారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ సర్వే మదనపల్లి డివిజన్ లోని 11 మండలాల్లోని 156 గ్రామాలలో చేపట్టడం జరిగిందన్నారు. మొదటి విడతలో మొత్తం 64 గ్రామాలలో మండలానికి ఒక గ్రామం చొప్పున భూ రీ సర్వే పూర్తి చేసి, వెబ్ ల్యాండ్ కు సిపార్స్ చేశామని సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి చెప్పారు. ఉన్నతాధికారులు ఆన్లైన్ కు అనుమతిస్తే రైతులకు సంబంధించిన భూమి వివరాలు ఆన్లైన్ లోనే వన్ బి, అడంగల్ కనిపిస్తుందని చల్లా కళ్యాణి తెలిపారు..

# ఫిర్యాదులకు వెంటనే స్పందించాలి- అదనపు కలెక్టర్



- **ఎంసీసీ, కంట్రోల్ రూమ్ కార్యకలాపాలు పరిశీలించిన అదనపు కలెక్టర్ రాజగౌడ్**

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాటు పనులను పర్యవేక్షిస్తూ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్ గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎంసిఎంసి కేంద్రం, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ రూమ్, ఎంసిసి కంట్రోల్ రూమ్ మరియు ఫిర్యాదు సెల్లను పరిశీలించారు.

**ఫిర్యాదులకు వెంటనే స్పందించాలి**

ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, శాంతియుతంగా సాగాలన్న ఉద్దేశంతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి)ను కఠినంగా అమలు చేయాలని రాజగౌడ్ ఆదేశించారు. కంట్రోల్ రూమ్‌కి వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణ స్పందనతో చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు.

**మానిటరింగ్ సిస్టమ్ పనితీరు సమీక్ష**

ఫిర్యాదు రిజిస్టర్లు, డిజిటల్ డాక్యుమెంటేషన్, రియల్ టైమ్ మానిటరింగ్ వ్యవస్థలను అధికారులతో కలిసి సమీక్షించిన అదనపు కలెక్టర్..రికార్డింగ్, రిపోర్టింగ్, స్పందన వ్యవస్థలు సమర్థవంతంగా సాగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు.

**24×7 మానిటరింగ్ కొనసాగుతుంది**

ఎంసిఎంసి, ఎసిసి సిబ్బంది 24ఐ7 పనిచేస్తూ ఎన్నికల సమయంలో వచ్చే ఎలాంటి వివాదాలను, ఫిర్యాదులను తక్షణమే సంబంధిత విభాగాలకు పంపి చర్యలు నిర్ధారిస్తున్నట్లు అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రఘువరన్, ఎంసిఎంసి నోడల్ అధికారి పి.నరేష్, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# మాస్టర్ ప్లాన్‌తో మోసపోయిన సైనికుల కుటుంబాలకు బాసటగా ఉంటా

**రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు**



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి :** మాస్టర్ ప్లాన్ పేరుతో మోసపోయిన సైనికుల కుటుంబాలకు బాసటగా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఉంటానని అన్నారు. బాపట్ల పట్టణం లో రోడ్ల విస్తరణ పేరుతో రూపొందించిన మాస్టర్ ప్లాన్ వలన సైనికుల మరియు మాజీ సైనికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్తితి గురించి బాధితుల ద్వారా తెలుసుకున్న లిఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు వెంటనే ఉమ్మడి గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుణ షీలా దృష్టికీ తీసుకెళ్ళటమే కాకుండా స్వయంగా జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ తో కలిసి నరాలశెట్టి పాలెం కోర్టు ప్రాంతం నుండి పెయింటర్స్ కాలని మద్యలో మాస్టర్ ప్లాన్ వలన బాధితులైన సైనికుల గృహాలను పరిశీలించి బాధిత కుటుంబ సభ్యులతో చర్చించారు. త్వరలో ఈ విషయాన్ని బాపట్ల కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లి న్యాయం జరిగేలా ప్రయత్నం చేద్దాం అని జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుణ షీలాతెలిపినట్లు రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు బాధిత మాజీ సైనికులతో కలిసి బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి తో సమావేశవ ఽయ్యారు. దేశ సేవలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్న సైనికులు రిటైర్మెంట్ తర్వాత మున్సిపాలిటీ వారు అధికారికంగా ఇచ్చిన ప్లాన్ ల ప్రకారమే ఇళ్లు నిర్మించుకున్నప్పటికీ ఇప్పుడు మాస్టర్ ప్లాన్ పేరుతో కూలగోడతాము అనటం సమంజసం కాదు అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర తెలియ జేసారు. మాస్టర్ ప్లాన్ ముందు నుండే ఉంటే మరి ప్రజలకు మున్సిపల్ అధికారులు అధికారికంగా మోసపూరిత ప్లాన్ లు ఏవిదంగా ఇచ్చారో తెలపాలి అని డిమాండ్ చేశారు. మాస్టర్ ప్లాన్ లో రహదారిగా ఉన్న స్థలాలను వ్యాపారస్తులు ప్లాట్ లు వేసి అక్రమంగా అమ్ముకుంటుంటే చోద్యం చూస్తూ ఉన్న అధికారులు వ్యాపారస్తులకు కొమ్ము కాస్తూ మోసపూరితంగా రోడ్డు స్థలాలకు అధికారికంగా మున్సిపల్ ప్లాన్ లు సైతం ఇవ్వటం ఘోరమైన విషయం అని తెలియ జేసి, సైనికుల కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలి అని బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి నీ కోరిన రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. అన్ని రికార్డులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి కొన్ని తప్పులు జరిగిన మాట వాస్తవమే అని నిర్ధారించుకొని, పై అధికారులకు విషయాన్ని తెలియ జేసి, న్యాయం చెయ్యడానికి నా శాయశక్తులా ప్రయత్నిస్తాను అని హామీ ఇచ్చినట్లు రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, జనరల్ సెక్రెటరీ షేక్ మొయిను ద్దీన్, రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు రుక్మదరరావు, బాదిత మాజీ సైనికులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి స్విమ్మింగ్‌లో కానిస్టేబుల్ కు మెడల్ కైవసం

**అభినందించిన జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్**



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి :** పోలీస్ సిబ్బంది క్రీడల్లో కూడా సత్తా చాటాలని, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారిని ప్రోత్సహిస్తామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. స్విమ్మింగ్‌లో జాతీయ స్థాయిలో సత్తా చాటి బ్రాంజ్ మెడల్ సాధించిన కానిస్టేబుల్ పి. నాగ బ్రహ్మారెడ్డిని గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అభినందించి, మెడల్ తో సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. బాపట్ల జిల్లా పిజిఆర్ఎస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న 2013 వ బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్ పి.నాగ బ్రహ్మారెడ్డి, స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం హైదరా బాద్ నగరంలోని గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో 2025 నవంబర్ 21 నుండి 23 వరకు నిర్వహించిన 21వ నేషనల్ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ -2025లో పాల్గొన్నారు. 400 మీటర్ల ఫ్రీ స్టైల్ స్విమ్మింగ్ ను 6.44 నిమిషాలలో పూర్తి చేసి బ్రాంజ్ మెడల్‌ను సాధించాడు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పి.నాగ బ్రహ్మారెడ్డి స్విమ్మింగ్ పోటీల్లో జాతీయ స్థాయిలో సత్తా చాటి బ్రాంజ్ మెడల్ గెలుచుకోవడం అభిన ందనీయమన్నారు. గతంలో జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో జరిగిన స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొని 15 మెడల్స్ సాధించి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింపజేశారని పేర్కొన్నారు. ఎంతో పట్టుదల, కృషి, సాధన ఉంటేనే ఇది సాధ్యమవుతుందని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగే స్విమ్మింగ్ పోటీల్లో కూడా పాల్గొని సత్తా చాటాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పోలీస్ శాఖ విధులు ఎంతో ఒత్తిడితో కూడుకున్నవని, పోలీస్ విధుల్లో విశ్రాంతి సమయం ప్రత్యేకంగా ఉండదని, శాంతి భద్రతల సమస్యలు తలెత్తినప్పుడు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండవలసి ఉంటుందన్నారు. క్రీడల ద్వారా మానసిక ఒత్తిడిని సులభంగా జయించవచ్చని, క్రీడల వల్ల శరీరం దృఢంగా మారడం తోపాటు ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న వారు బ్రహ్మారెడ్డిని ఆదర్శంగా తీసుకొని క్రీడా పోటీల్లో పాల్గొని సత్తా చాటాలని పిలుపునిచ్చారు. క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచే పోలీస్ అధికారులు, సిబ్బందిని ప్రోత్సహిస్తామని ఎస్పీ తెలిపారు.

# ప్రజల నమ్మకం కోసం-పోలీస్ ఫ్లాగ్ మార్చ్

- **పంచాయతీ ఎన్నికల్లో ప్రజల నమ్మకం కోసం-పోలీస్ ఫ్లాగ్ మార్చ్**
- **శాంతియుత వాతావరణంలో సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు పోలీసుల సిద్ధత**



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** ఈ నెల 11వ తేదీ సర్పంచ్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలనే లక్ష్యంతో కోరుట్ల మండలంలో పోలీసులు భారీగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు, మెట్ పల్లి డీఎస్పీ ఏ. రాములు పర్యవేక్షణలో, కోరుట్ల సీఐ బి. సురేష్‌బాబు ఆధ్వర్యంలో మాదాపూర్, పైడిమడుగు, కల్లూరు, ఐలాపూర్, యూసుఫ్‌నగర్, నాగులపేట్ గ్రామాల్లో శాంతిభద్రతలపై నమ్మకం కల్పించేలా ఫ్లాగ్ మార్చ్ జరిగింది. గ్రామాల్లో ఎన్నికల నేపథ్యంలో ఏలాంటి భయాందోళనలు అవసరం లేదని, ప్రజలు నిర్భయంగా తమ ఓటును వినియోగించుకోవాలని పోలీసులు స్పష్టం చేశారు.

**ఎన్నికలలో స్వేచ్ఛా ఓటు - భద్రతా ఏర్పాట్లు పటిష్టం**

ఫ్లాగ్ మార్చ్ సమయంలో గ్రామాల్లో పోలీసులు ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని ఎన్నికల సమయంలో శాంతి భద్రతలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. కోరుట్ల ఎస్సై ఎం. చిరంజీవి, ఎస్సై రామచంద్ర, కథలాపూర్ ఎస్సై నవీన్‌కుమార్, మేడిపల్లి ఎస్సై శ్రీధర్‌రెడ్డి తదితర సర్కిల్ పోలీస్ సిబ్బంది పాల్గొని రాబోయే పోలింగ్‌కు ముందు భద్రతా బందోబస్తును పరిశీలించారు. సర్పంచ్ ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగా జరగాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
5 డిసెంబర్ 2025


# ఇళ్ల పట్టాల పేరుతో ప్రజలను మోసం చేసిన వైసీపీ

- పేదల కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం
- గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**నేటి సాక్షి,గుంటూరు జిల్లా ప్రతినిధి :** ఇళ్ల పట్టాల పేరుతో ప్రజలను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం అని,పేదల కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 20వ డివిజన్, మేనకా గాంధీ నగర్ 7వ లైన్‌లో రూ.49.90 లక్షల ఖర్చుతో సీసీ డ్రైన్ మరియు ఆర్‌సిసి కల్వర్టుల నిర్మాణ పనులకు గురువారం ఎమ్మెల్యే గళ్లా మాధవి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్లా మాధవి మీడియాతో మాట్లాడుతూ డివిజన్ మేనకాగాంధీ నగర్ 7వ లైన్‌లో రూ.50 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ డ్రైన్ మరియు ఆర్‌సిసి కల్వర్టుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయటం జరిగింది. మేనకా గాంధీ నగర్ 17వ డివిజన్‌లోనిదేనని కొంత గందరగోళం ఉన్నప్పటికీ, ఈస్ట్-వెస్ట్ షేరింగ్ కారణంగా ఈ డివిజన్ కూడా తమ పరిధిలోనే వస్తుందని పేర్కొన్నారు. దీనివల్ల శానిటేషన్ సహా పలు అభివృద్ధి కార్యక్రమాలు ఇక్కడ నిర్లక్ష్యానికి గురైందని స్థానికులు తమకు తెలియజేశారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.ప్రస్తుతం కాంట్రాక్టర్ వేగంగా పనులు పూర్తి చేసి అందజేస్తానని హామీ ఇచ్చారని, ఇంకా స్థానిక ప్రజలు వెల్లడించిన ఇతర అభివృద్ధి సమస్యలను కూడా త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి-సంక్షేమం పారదర్శకంగా, వేగవంతంగా కొనసాగు తాయని, అందుకు ప్రజలు అందిస్తున్న మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం స్థానిక ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ అనంతవరపాడు ప్రాంతంలోని ఇళ్ల పట్టాల మోసం విషయంలో తీవ్రమైన అన్యాయం జరిగినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. మేనకా గాంధీ నగర్, 21వ డివిజన్‌తో పాటు దాదాపు 6000 మంది ప్రజలకు ఎన్నికల సమయంలో ఓట్లు కోసం గత ప్రభుత్వం తెలియని ప్రదేశాల్లో ఇళ్ల స్థలాలు ఇచ్చినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి విమర్శించారు.చాలామంది చేతుల్లోకి కూడా రాని రిజిస్ట్రేషన్ పట్టాలు సచివాలయాల్లో పేర్లపై పడేలా ఉంచబడడంతో ప్రజలు తమకే ఇళ్ల స్థలాలు వచ్చాయని తెలియని పరిస్థితిని గత ప్రభుత్వం సృష్టించిందని విమర్శించారు. అనంతవరపాడు ప్రాంతం ముళ్లపొదలతో నిండిన అడవి ప్రాంతంలా ఉండగా, ఆ ప్రదేశాన్నే ప్రజలకు ఇళ్ల స్థలాలుగా ఇచ్చిన అన్యాయాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ఈస్ట్-వెస్ట్ నియోజకవర్గాల్లో కలిపి 20 వేల మందికి పైగా ఇదే పరిస్థితి ఎదురైందని పేర్కొన్నారు.ప్రస్తుతం హౌసింగ్ శాఖ మంత్రి, అధికారులు రెండుసార్లు ప్రాంతాన్ని సందర్శించి సమీక్ష నిర్వహించారని, ఎవరికెవరికీ నిజంగా రావాలో, ఎవరికీ తెలియకుండానే ఇచ్చారో అన్నది పునఃపరిశీలిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. తెలియకుండానే పట్టాలు పొందినవారి రిజిస్ట్రేషన్లను రద్దు చేసి, అర్హులైన వారికి మళ్లీ 100 గజాల స్థలాలు కేటాయించే విధానంపై ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు.ప్రజలు తమ వివరాలను స్థానిక డివిజన్ అధ్యక్షుల వద్ద నమోదు చేయిస్తే, వారి సమస్యలను ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో షేక్ మహ్మద్ రఫీ, షేక్ రఫీ, సీహెచ్ సాంబశివరావు, షేక్ హామది,రబ్బానీ, ఆదంసా, టెంట్ హౌస్ బాబు, ఈ వీరయ్య, సిహెచ్ నాగరాజు, సయ్యద్ గౌస్, సయ్యద్ కరీమూన్,షేక్ నాగూరా, డి. వెంకట్రావు, ఎన్ కోటేశ్వరరావు, షేక్ అజీజ్, కుమారి, మల్లికార్జున రావు, బాజీ, షేక్ జికిరియా, షేక్ ఖాజా, తాజుద్దీన్, ఖాజా మొహిద్దీన్, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి దర్శనం పేరుతో మోసాలు

- ప్రజా ప్రతినిధుల నకిలీ సిఫార్సు పత్రాలతో మోసాలకు పాల్పడ్డ ఇద్దరు అరెస్ట్.
- తిరుమలలో భక్తుల భక్తి భావాన్ని ఓ లాభాల దారి చేసుకుని నకిలీ పత్రాలతో మోసం చేస్తున్న ఇద్దరిని తిరుమల 2టౌన్ పోలీసులు జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపీఎస్., ఆదేశాల మేరకు అదుపులోకి తీసుకున్నారు.



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి జిల్లా 04:** పవిత్ర ప్రాంతం అయినటువంటి తిరుమలలో, స్వామి వారి దర్శనం కల్పిస్తామని భక్తులను మోసగించి ప్రజా ప్రతినిధుల పేరుతో నకిలీ ఎమ్మెల్యే/ఎమ్మెల్సీ రికమెండేషన్ లెటర్లు తయారు చేసి అమాయక భక్తుల నుంచి డబ్బులు దోచుకుంటున్నట్టు సమాచారం రావడంతో, పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు.ఈ నేపథ్యంలో నాయుడుపేటకు చెందిన బల్లి ప్రవీణ్ కుమార్ మరియు దేవత చెంచు బాలాజీ అనే ఇద్దరు వ్యక్తులు గత కొంతకాలంగా ఎమ్మెల్యే/ఎమ్మెల్సీ ల పేర్లతో నకిలీ లెటర్ ప్యాడ్లు తయారు చేస్తూ, బ్రేక్ దర్శనం ఏర్పాటు చేస్తామంటూ భక్తుల నుండి రూ.10,000/- నుంచి రూ.20,000/- వరకు వసూలు చేస్తున్నట్టు తేలింది. సూళ్ళూరుపేట ఎమ్మెల్యే ఎన్. విజయశ్రీ, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, అలాగే ఎం ఎల్ సి బల్లి కళ్యాణ్ చక్రవర్తిల పేర్లను దుర్వినియోగం చేస్తూ నకిలీ లెటర్లు తయారు చేసి హైదరాబాదుకు చెందిన భక్తులను మోసం చేస్తున్న సమయంలో పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలో వారి వద్ద నుంచి నకిలీ పత్రాల్లో ఉపయోగించిన డేటా, బ్యాంక్ పాస్ బుక్స్, రూ.1,000 నగదు వంటి ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే గూడూరు 1టౌన్ , తిరుమల 2టౌన్ లో కేసులు నమోదు కాగా, నిందితులు మరికొన్ని మోసాలకు కూడా పాల్పడ్డట్టు విచారణలో తేలింది. ఇద్దరి నకిలీ చర్యలకు సహకరించిన పరికరాలు ల్యాప్టాప్, ప్రింటర్, మొబైల్ ఫోన్లు పోలీసుల ఇదివరకే స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై స్పందించిన తిరుమల పోలీసులు, శ్రీవారి దర్శనం కోసం ఎటువంటి మధ్యవర్తులను నమ్మవద్దని, దర్శనం మరియు సేవా టిక్కెట్లు కేవలం టీటీడీ అధికారిక వెబ్‌సైట్ లేదా కౌంటర్లలో మాత్రమే అందుబాటులో ఉంటాయని స్పష్టంగా హెచ్చరించారు. ఎవరైనా దర్శనం పేరుతో డబ్బులు అడిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తప్పుడు రికమెండేషన్ లెటర్లపై మోసాలు ఆపేందుకు ఎస్పీ ఆదేశాల మేరకు కఠిన చర్యలు, నిఘా కొనసాగుతాయని తెలిపారు.ఈ కేసు అరెస్టులకు తిరుమల పోలీసులతో పాటు టీటీడీ విజిలెన్స్ కూడా కీలక సహకారం అందించింది. మరెవరైనా ఇలాంటి మోసాలకు బలై ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించాల్సిందిగా కోరారు. సంప్రదించవలసిన నంబర్లు:ఎస్ ఎచ్ ఓ 1 టవున్ పిఎస్ తిరుమల: 94407 96769 ఎస్ ఎచ్ ఓ2 టవున్ పిఎస్ Tirumala: 94407 96772

# ములకలచెరువు కేజీబీవీ విద్యార్థినీల ప్రతిభ

- జాతీయ జెంబోరీలో అన్నమయ్య జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ లో విద్యార్థినీల అద్భుత ప్రదర్శన..



**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 04 :** అన్నమయ్య జిల్లా :-: స్థానిక నియోజకవర్గ పరిధిలోని ములకలచెరువు మండల కేంద్రమైన స్థానిక కేజీబీవీ విద్యార్థినీలు ములకలచెరువు మండలానికి వన్నెతెచ్చారు. జాతీయ జెంబోరీలో అన్నమయ్య జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల అద్భుత ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ మేరకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి, డీఈవో సుబ్రహ్మణ్యం అభినందనలతో ముంచెత్తారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో గత నెల 22 నుండి 29 వరకు నిర్వహించిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 19వ జాతీయ జెంబోరీలో పాల్గొనిఅద్భుత ప్రతిభ చూపిన అన్నమయ్య జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ లీడర్లు, విద్యార్థులను గురువారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డీఈవో సుబ్రహ్మణ్యంలు అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ జాతీయ జెంబోరీలో నేపాల్, శ్రీలంక, సౌదీ అరేబియా దేశాలతో పాటు దేశ వ్యాప్తంగా దాదాపు 35 వేల మంది పాల్గొనగా అన్నమయ్య జిల్లా నుంచి 62 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. జిల్లా కంటిన్జెంట్ లీడర్‌గా గుర్రంకొండ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు గురునాథరెడ్డి వ్యవహరించారన్నారు. జెంబోరీలో నిర్వహించిన మార్చ్ ఫాస్ట్, బ్యాండ్, క్యాంప్ ఫైర్, క్యాంప్ క్రాఫ్ట్, స్టేట్ గేట్, టెంట్ ఏర్పాటు, పైనీరింగ్, రంగోలి తదితర విభాగాల్లో జిల్లా విద్యార్థులు పాల్గొని విశేష ప్రతిభ కనబర్చారు. అద్భుత ప్రదర్శనకు గుర్తింపుగా సర్టిఫికెట్లు పొందారు. జెంబోరీ ముగింపు కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. జెంబోరీ కార్యక్రమం ముగిసిన అనంతరం గురువారం జిల్లాకు చేరుకున్న విద్యార్థులను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డీఈఓ సుబ్రహ్మణ్యంలు ప్రత్యేకంగా అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ములకలచెరువు కేజీబీవీ విద్యార్థినీలు మాట్లాడుతూ జాతీయ స్థాయి శిబిరంలో పాల్గొనడం ద్వారా క్రమశిక్షణ, సేవాభావం, స్వయంకృషి, బృందస్ఫూర్తి వంటి విలువలను ప్రత్యక్షంగా నేర్చుకున్నామని తెలిపారు. అలాగే దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన స్కౌట్స్ అండ్ గైడ్స్‌తో కలసి మెలసి, వారి సంస్కృతి, సంప్రదాయాలు, భాషలు, జీవన విధానాలను తెలుసుకుంటూ సాంస్కృతిక మార్పిడిని ఆస్వాదించా మన్నామని విద్యార్థినిలు మమత, సానియా, తస్మియా, మాన్విత, అమృత, భార్గవి, సుహాసిని, ఉదయశ్రీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, స్కౌట్ మాస్టర్స్ నితిన్ రెడ్డి, ప్రేమ సాగర్, చినబాబు, ఖాదర్ భాషా, గైడ్ కెప్టెన్లు నిర్మల, లక్ష్మి, తిరుమల దేవి, రేష్మ, వివిధ పాఠశాలల స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు..

# ఈ నెల 9 న అద్దంకి లో జాబ్ మేళా

**పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్,జిల్లా అధికారులు**



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి :** ఈ నెల 9 న అద్దంకి లో జాబ్ మేళా ను యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ అన్నారు. జిల్లా అధికారులు జిల్లా కార్యాలయంలో గురువారం జాబ్ మేళా వాల్ పోస్టర్‌ను లాంచ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 09-12-2025 మంగళవారం, అద్దంకి నియోజకవర్గంలో 12 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించబడనున్నట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలనికోరారు. జాబ్ మేళాలో విభిన్న రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొని ప్రయోజనం పొందాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారిణి మాధవి గారు, జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి శ్రీనివాస్ బేగాల, ఏడీఎస్డీ రవికిరణ్, డీఎంహెచ్ఓ విజయ లక్ష్మి పాల్గొన్నారు.

# దత్త జయంతి వేడుకల్లో పాల్గొన్న జువ్వాడి నర్సింగ్‌రావు

**కోరుట్ల సాయిరామ దేవాలయంలో ప్రత్యేక పూజలు**

**నూతన ఆలయ నిర్మాణం కోసం రూ.1,00,116 విరాళం**



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల పట్టణ సాయిరామ దేవాలయంలో గురువారం జరిగిన దత్త జయంతి వేడుకల్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవాలయ ఆవరణలో భక్తులకు ఏర్పాట్లు, జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించారు. నూతనంగా నిర్మాణంలో ఉన్న శ్రీ దత్తాత్రేయ స్వామి, శ్రీ లలితాంబికా దేవి, శ్రీ రమా సత్యనారాయణ స్వామి దేవాలయ నిర్మాణానికి అధిక ఆదరణ లభించాలని ఆకాంక్షించారు.

**అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నేత**

నూతన దేవాలయ నిర్మాణానికి తన వంతు సహకారంగా జువ్వాడి నర్సింగ్ రావు రూ.1,00,116 లో విరాళాన్ని భక్తిశ్రద్ధలతో సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాల్లో రాజకీయ గొడవలకు తావివ్వొద్దు..

**ఎస్ఐ నాగరాజు..**



**నేటి సాక్షి పాలేరు ,డిసెంబర్ 04:** ప్రశాంతమైన గ్రామాల్లో రాజకీయ గొడవలకు తావివ్వొద్దు అని కూసుమంచి ఎస్ఐ నాగరాజు అన్నారు.. గురువారం సాయంత్రం కూసుమంచి మండలం తురకగూడెం గ్రామంలో గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల వచ్చాయి.. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ఎన్నికలను సజావుగా జరిగేలా గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.. గొడవలు సృష్టించిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయటంతో పాటు కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.. తురకగూడెం గ్రామానికి మండలంలో మంచి పేరుంది ఆ పేరును కొనసాగించాలన్నారు.. చదువుకున్న యువకులు రాజకీయ గొడవల్లో తలదూర్చుతే భవిష్యత్ లో ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులు అవుతారని హెచ్చరించారు.. ఎటువంటి అలజడులు లేకుండా గ్రామంలో ప్రశాతంగా ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు..

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# పంచాయతీ ఎన్నికలు నిబంధనలకు అనుగుణంగా జరగాలి





- రాష్ట్ర ఎన్నికల కమీషనర్ రాణి కుముదిని
- వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** రాష్ట్రంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ప్రచారం, ఫలితాల ప్రకటన వరకు మొత్తం ప్రక్రియ పర్యవేక్షణపై గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విపులమైన సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జనరల్ అబ్జర్వర్ జి. రమేష్ పాల్గొన్నారు.

**ఏకగ్రీవ గ్రామాల్లో ఉపసర్పంచ్ ఎంపిక-ఫారం 10 ప్రకారం ఫలితాల ప్రకటన**

కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ, వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాల్లో ఉపసర్పంచ్ నియామకం కూడా పూర్తిగా నిబంధనల ప్రకారమే జరగాలి అని స్పష్టంచేశారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ పోస్టులకు ఫారం-10 ప్రకారం ఫలితాల ప్రకటన చేయాలని ఆదేశించారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన వెంటనే ఆయా గ్రామాలకు స్టేజ్- 2 రిటర్నింగ్ అధికారుల నియామకం పూర్తి చేయాలని సూచించారు. నామినేషన్‌లకు సంబంధించిన సమస్త డేటాను టి-పోల్ పోర్టల్ లో పెండింగ్ లేకుండా అప్‌డేట్ చేయాలని విపులంగా వివరించారు.

**పోస్టల్ బ్యాలెట్ సదుపాయం తప్పనిసరి- ( ప్రతి మండలంలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు )**

ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్‌కు అర్హత ఉన్నవారి దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి తప్పనిసరిగా సౌకర్యం కల్పించాలని సూచించారు. ఇందుకోసం ప్రతి మండలంలో ప్రత్యేకంగా పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, బ్యాలెట్ పేపర్లు పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా ముద్రించాలని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ వ్యవస్థలో ఏ విధమైన ఆలస్యం జరగకుండా అధికారులను అప్రమత్తం చేశారు.

**ఎన్నికల ప్రచారంపై కఠిన నిఘా- ( ఎంసీసీ ఉల్లంఘనలకు తక్షణ చర్యలు )**

ఎన్నికల సమయంలో ఎటువంటి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) ఉల్లంఘనలు జరుగకుండా పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక్క ఓటు కూడా ఎన్నికల ఫలితంపై ప్రభావం చూపుతుందని, గ్రామ పంచాయతీ ఎన్నికలు అత్యంత కీలక మైనవని, అందువల్ల అధికారులు పూర్తిగా అప్రమత్తంగా పని చేయాలని అన్నారు. సోషల్ మీడియా, బహిరంగ ప్రచారం, ముద్రిత మాధ్యమాలపై కూడా ఎంసిఎంసి కమిటీలు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.

**అక్రమ నగదు, మద్యం, బంగారం తరలింపుపై కట్టుదిట్టమైన తనిఖీలు- అదనపు డీజీపీ మహేష్ భగవత్**

లా అండ్ ఆర్డర్ అదనపు డీజీపీ మహేష్ భగవత్ మాట్లాడుతూ, ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అక్రమంగా తరలించే నగదు, మద్యం, ఆభరణాలు, బహుమతులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పట్టుబడిన వాటిని నిబంధనల ప్రకారం సీజ్ చేయాలని సూచించారు. పోలింగ్ రోజున ప్రతి జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో ఇంటర్‌స్టేట్ చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు సీజన్ దృష్ట్యా, రైతుల వద్ద ప్రేక్షకిస్తున్న నగదు పంటకు సంబంధించిన ఆధారాలు ఉంటే వాటిని సీజ్ చేయరాదని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, నోడల్ అధికారులు బి. నరేష్, మనోజ్ కుమార్, మదన్మోహన్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో స్థానిక సంస్థల ఎన్నికలు

**గొల్లపల్లి మరియు చిలువకోడూరు నామినేషన్ సెంటర్ ని పరిశీలించిన జగిత్యాల డీఎస్పీ శ్రీ రఘు చందర్**



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** ధర్మపురి నియోజకవర్గంలో మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ లు జరుగుతున్న సందర్భంగా గురువారం రోజున జగిత్యాల డిఎస్పి రఘుచందర్ గొల్లపల్లి మండలంలోని గొల్లపల్లి మరియు చిలువకోడూరు నామినేషన్ కేంద్రాలను సందర్శించి భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించి, సిబ్బందికి తగు సూచనలను సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినామని తెలిపినారు. డీఎస్పీ వెంట ధర్మపురి సీఐ రాం నరసింహారెడ్డి మరియు గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కొణిజెటి రోశయ్య వర్ధంతి వేడుకలు



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా గవర్నర్‌గా ఆర్థిక మంత్రి గా ప్రజాసేవకుడిగా దీర్ఘకాలం సేవలందించిన కొణిజెటి రోశయ్య వర్ధంతి సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం సందర్భంగా రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పోలీసు అధికారులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా సీపీ మాట్లాడుతూ... రోశయ్య రాజకీయ ప్రస్థానం నిస్వార్థ ప్రజాసేవ సాదాసీదా జీవన పద్ధతి పరిపాలనా నైపుణ్యం వంటి అంశాలను స్మరించుకున్నారు. ప్రజలకు అందించిన సేవలు నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపారు. సమాజ సేవలో ప్రజా సంక్షేమంలో రాజకీయ నాయకులు చూపాల్సిన నైతిక విలువలు, పారదర్శకత, వినయశీలత వ్యక్తిత్వంలో అభివృద్ధి చెందిన కీలక లక్షణాలు అని సీపీ గుర్తు చేశారు. కొణిజేటి రోశయ్య నిరంతనం ప్రజాసేవలో నిమగ్నమయ్యారని, మహనీయులు ఆశలను సాధించేందుకు ప్రతి ఒక్కరి తమవంతు బాధ్యత నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఎ ఓ శ్రీనివాస్, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఆర్ ఐ లు, సీపీఓ సిబ్బంది, వివిధ విభాగాల పోలీసు సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.

## ఎంసిసి-ఎంసిఎంసి సేవలను వినియోగించుకోవాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**




**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి), మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి), అలాగే సహాయ కేంద్రం (కంట్రోల్ రూమ్)లను జిల్లా కలెక్టరేట్‌లో ఇప్పటికే ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. ఎన్నికల సమయంలో ఫిర్యాదులు, వివాదాలు, ప్రచారం సంబం ధించిన అంశాలు వంటి ప్రతీ సమాచారాన్ని ఈ కేంద్రాల ద్వారా వెంటనే నమోదు చేసి, అవసరమైన చర్యలు తీసుకునే విధంగా ప్రత్యేక బృందాలను నియమించినట్లు పేర్కొన్నారు. ఎన్నికలకు సంబ ంధించిన ఏ సమస్యలైనా ఉన్నా లేదా సమాచారం అవసరమైతే టోల్ ఫ్రీ నంబర్ 9666234383 కి కాల్ చేసి సహాయాన్ని పొందవచ్చని కలెక్టర్ సూచించారు. 24x7 విధానంలో సిబ్బంది విధుల్లో ఉన్నారని, ప్రజలు మరియు అభ్యర్థులు ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఒక స్కాం..

- తీసుకున్న వాళ్లకు ఒక బొనాంజా.. వైయస్ జగన్
- లాభాలు ప్రైవేట్ వాళ్లకు భారాలు ప్రభుత్వానికా..!



**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 04 :** అన్నమయ్య జిల్లా :-: కూటమి ప్రభుత్వంపై మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మండిపడ్డారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు విడుదల చేయడం లేదని, విద్యార్థులు చదువులు మానేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతి దీవెన కూడా ఇవ్వట్లేదని, రూ. 2200 కోట్లు బకాయి పెట్టారన్నారు. ప్రభుత్వ స్కూల్స్ కూడా నిర్వీర్యం చేస్తున్నారని, ప్రతీ పిల్లాడు సొంతగా కారియర్స్ తీసుకువెళ్తున్నారని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వానికి మాయరోగం వచ్చిందని, అందుకే ఆరోగ్యశ్రీని ఎత్తేశారని ఫైర్ అయ్యారు. ఈ ప్రభుత్వంలో అన్నీ స్కాములేనని బాధ్యతల నుంచి తప్పించుకోవటం, స్కాములు చేయటం అని విమర్శించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఒక స్కాం అయితే తీసుకున్న వాళ్లకు ఒక బొనాంజా ఇచ్చారని జగన్ చెప్పుకొచ్చారు. గురువారం వైఎస్ జగన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ 'విద్యార్థులు చదువులు మానేస్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు విడుదల చేయడం లేదు. ఇప్పటివరకు 8 క్వార్టర్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆగిపోయాయి. మొత్తం దాదాపు రూ. 5600 కోట్ల వరకు ఆగిపోయాయి. ఇప్పటివరకు ఇచ్చింది రూ. 700 కోట్లు దాదాపు రూ. 4800 కోట్లు బకాయిలు ఉన్నాయి. వసతి దీవెన కూడా ఇవ్వట్లేదు. రూ. 2200 కోట్లు బకాయి పెట్టారు. విద్యా దీవెన, వసతి దీవెన కలపి రూ. 7 వేల కోట్ల వరకు బకాయి ఉన్నాయి. పిల్లల జీవితాలను సీఎం చంద్రబాబు చిన్నాభిన్నం చేస్తున్నారు. ప్రభుత్వ స్కూల్స్ కూడా నిర్వీర్యం చేస్తున్నారు. ప్రతీ పిల్లాడు సొంతగా కారియర్స్ తీసుకువెళ్తున్నారు. తినే ఆహారం అసలు రుచిగా ఉండటం లేదు. ఈ 18 నెలల్లో ప్రభుత్వ హాస్టల్స్ లో కలుషిత ఆహారం, తాగునీటి వల్ల 29 మంది విద్యార్థులు చనిపోయారు. 29 మంది విద్యార్థులు చంద్రబాబు అధికారంలోకి వచ్చాక చనిపోయారు. వందల మంది విద్యార్థులు అనారోగ్యం పాలయ్యారు. రాష్ట్రంలో చదువులు, విద్యార్థుల పరిస్థితి ఎలా ఉంది అనేదానికి అనేక ఉదాహరణలు. ఈ ప్రభుత్వానికి మాయరోగం వచ్చింది. ఆరోగ్యశ్రీని ఎత్తేశారు. ఈ ప్రభుత్వంలో అన్నీ స్కాములే. బాధ్యతల నుంచి తప్పించుకోవటం స్కాములు చేయటం అలవాటుగా మారింది. బకాయిలు చెల్లించకపోవటంతో నెట్వర్క్ ఆస్పత్రుల్లో సేవలు నిలిచిపోయాయి. ఇప్పటివరకు అనేకసార్లు ప్రశ్నించటంతో రూ. 1800 కోట్లు ఇచ్చారు. రూ. 3600 కోట్లు బకాయిలు పెట్టడంతో ఆస్పత్రుల వాళ్ళు సమ్మెకు దిగారు. పేదలకు ఆరోగ్య భద్రత లేని పరిస్థితి గోచరించింది. టీడీపీ డాక్టర్స్ సెల్ అధ్యక్షుడికి 108, 104 అప్పగించారు. కనీసం రూ. 500 కోట్లు నెట్వర్త్ కూడా లేని సంస్థకు ఇచ్చారని జగన్ మండిపడ్డారు. 'మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఒక స్కాం అయితే, తీసుకున్న వాళ్లకు ఒక బొనాంజా ఇచ్చారు. కళాశాలలు ప్రైవేట్ పరం అయ్యాక అందులో పనిచేసే సిబ్బందికి జీతాలు మాత్రం ప్రభుత్వం ఇస్తుందట. ప్రభుత్వ భూమి, బిల్డింగులు, స్టాఫ్ కానీ ఓనర్లు మాత్రం ప్రైవేట్ వాళ్ళు. లాభాలు ప్రైవేట్ వాళ్లకు భారాలు ప్రభుత్వానికి. ఒక వైపు ప్రజా ఉద్యమం జరుగుతున్నా ఖాతరు చేయకుండా జీవో ఇస్తున్నారు. స్కాముల్లో కూడా ఇక అడుగు ముందుకు వేసి చేస్తున్నాడు. ఈ నిర్ణయం వెనక్కు తీసుకోకపోవటంతో ప్రజలు ఆందోళన బాట పడుతున్నారు. మా పార్టీ ఆద్వర్యంలో కోటి సంతకాల సేకరణ జరుగుతుంది. అన్నీ నియోజకవర్గ కేంద్రాల్లో ఈ నెల 10న అందరికి చూపించి జిల్లా కేంద్రాలకు పంపుతాం. 13న అన్నీ జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు చేసి పార్టీ సెంట్రల్ ఆఫీస్ కు చేరతాయి. ఈనెల 16న గవర్నర్ కు చెప్పటం చూపించటం అయిన తర్వాత హైకోర్టులు పిటిషన్ కూడా వేస్తామని వైఎస్ జగన్ తెలిపారు..

# హమాలి కార్మికులకు కూలి రేట్లు పెంచే విధానంగా చర్యలు




**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంచే విషయంలో డిసెంబర్ 11 న కరీంనగర్ లో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సమక్షంలో జరిగే సమావేశంలో వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొని హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు నగర ఎఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్ పేర్కొన్నారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన కూరగాయల మార్కెట్ లో పని చేస్తున్న హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ... గత ఏడు సంవత్సరాలుగా కూరగాయల మార్కెట్ లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్ నాయకులు కూలీ రేట్లు పెంచలేదని, పాత కూలీ రేట్లు మాత్రమే చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. గత రెండు సంవత్స రాలుగా హమాలీ కార్మికులకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని వినతి పత్రాలు ఇచ్చి కోరినప్పటికీని ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇట్టి విషయంలో కరీంనగర్ లోని జిల్లా లేబర్ అధికారికి ఫిర్యాదు చేయడం వల్ల రెండు సార్లు జరిగిన సమావేశంలో చర్చలు జరిపినా ఎలాంటి నిర్ణయం తీసుకోనందున తిరిగి డిసెంబర్ 11 న కరీంనగర్ లో లేబర్ అధికారి వద్ద హమాలీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులతో మరియు వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్ నాయకుల మధ్య చర్చలు జరుగనున్నాయని, ఇట్టి చర్చలకు వెజిటబుల్ వెండర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొని హమాలీ కార్మికుల కు కూలీ రేట్లు పెంచి న్యాయం చేయాలని కోరారు, లేకుంటే ఆందోళన చేపడతామని పేర్కొన్నారు. అదే విధంగా హమాలీ కార్మికులకు ప్రభుత్వం నుంచి ఎటువంటి చట్ట బద్ధమైన సౌకర్యాలు లేవని ముఖ్యంగా ఈ.ఎస్.ఐ, పి.ఎఫ్ సౌకర్యం కల్పించాలని, స్వంత ఇండ్లు లేక కిరాయి అధికంగా చెల్లిస్తూ అద్దె ఇండ్ల లో హమాలీ కుటుంబాలు జీవనం కొనసాగిస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు, కనుక వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా సమావేశంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, రాంచందర్, జానీమియ, బండారి రవి, గాలిపెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.